ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

7-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 128 పేజీలు: 10+4 వెల: 6.50

ప్రధాని మోడీని కలిసిన పవన్ కల్యాణ్ కుటుంబం 2లో

గాజాలో స్కూలుపై దాడి.. 35 మంది మృతి 5లో

# నియంతలకు చోటు లేదు..

## గెలిచామని గాలిలో విహరించకండి..

## ప్రజలు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోండి

## కొత్తగా ఎన్నికైన టిడిపి ఎంపీలతో పార్టీ అధినేత చంద్రబాబు



గురువారం చంద్రబాబు ఉండవల్లిలో ఎంపి సభ్యులతో సమావేశం నిర్వహించిన దృశ్యం

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల మనోభావాలను దెబ్బ తీసే రీతిలో వ్యవహరించే నేత చరిత్రగతిలో అత్యంత దయనీయ స్థితికి చేరుకుంటారని రాష్ట్ర ఎన్నికల ఫలితాలు స్పష్టం చేసాయని తెలుగుదేశం పార్టీ జాతీయ చీఫ్ చంద్రబాబు వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో నియంతలకు అవకాశముండదని మన రాష్ట్ర ప్రజలు స్పష్టమైన తీర్పును ఇచ్చారు. ప్రజలు మనపై ఉంచిన అత్యంత నమ్మకాన్ని కాపాడుకుందామన్నారు.జాతీయ రాజకీయాల్లో టిడిపికి కీలక భూమికను ఇచ్చారు.దీని ద్వారా పోలవరం ప్రాజెక్టుతో సహా రాష్ట్ర విభజన హామీలన్నింటిని దక్కించుకుందామన్నారు.ముఖ్యంగా ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎవరు ఆకాశంలో విహరించవద్దని గెలిచిన ఎంపీలకు చంద్రబాబు ఉద్బోధించారు.ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పక్షాన గెలిచిన 16 మంది ఎంపీలతో చంద్రబాబు ఉండ వల్లిలోని తన నివాసగృహంలో కీలక సమావేశాన్ని గురువారం నిర్వహించారు.వీరిలో కొందరితో జూమ్‌లో మాట్లాడారు.ఎన్నికల్లో గెలిచినందుకు వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో మంత్రి వర్గ కూర్పు తెలుగుదేశంకు ఉన్న ప్రాధాన్యం తదితరంశాలపై చర్చించారు.అయిదేళ్ల మన ప్రత్యర్థుల పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు.తప్పుడు కేసులతో మనల్ని జైళ్లకు పంపించారు. నన్ను జ్యూడిషియల్ కస్టడీలో పెట్టి ఇబ్బంది పెట్టారు. ప్రశ్నిస్తే తప్పు అన్నట్లుగా వ్యవహరించారు.

ఇవన్ని మనం సహించాం, జనం మధ్యకు తీసుకుని వెళ్లామన్నారు. ప్రజలు అన్ని మౌనంగా గ్రహించారు.ఇవ్వాల్సిన తీరులో గట్టి బుద్ధి చెప్పారు.నాపై బాంబులు విసిరారు.సభల్లో అల్లర్లు సృష్టించారు. అసెంబ్లీలో ఎంతో అవమాన పరిచారు. ముఖ్యమంత్రిగానే సభలోకి వస్తానన్నాను. నా బాధను ప్రజలు గ్రహించారు.వారి సహకారంతోనే ముఖ్యమంత్రిగా అసెంబ్లీకి వెళ్తున్నాను, ఇప్పుడు మనం రాష్ట్రంలోను, జాతీయ స్థాయిలోను కీలక పాత్ర వహిస్తున్నాం,ఈ బాధ్యతను మనం జయప్రదంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల్లో జనసేన, బిజెపిలతో >>2



గురువారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు గెలిచిన అభ్యర్థుల జాబితాను అందజేస్తున్న సిఇఒ ఎంకె మీనా

# గవర్నర్‌కు కొత్త ఎమ్మెల్యేల జాబితా

## అందజేసిన సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి ముఖేష్ కుమార్ మీనా గురువారం విజయవాడ రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ముఖేష్‌కుమార్ మీనా ఎపిలో ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్ తదితర అంశాలపై సవివరంగా తెలియజేసారు. కొన్ని చెదురు మదురు ఘటనలు తప్పించి ఎన్నికలు,కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి అంశం లోను పారదర్శకతతో వ్యవహరించినట్లు తెలిపారు. 25 పార్లమెంటు స్థానాలకు, >>2

# ట్రాఫిక్ ఆపొద్దు

## భద్రతా సిబ్బందికి చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి, జూన్6, ప్రభాతవార్త ప్రతినిధి:** కరకట్ట ప్రాంతం, కాన్వాయ్ వెళ్తున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆపొద్దని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తన భద్రతా సిబ్బందికి సూచించారు. వివరాలిలా ఉన్నాయి. గురువారం సాయంత్రం చంద్రబాబు ఢిల్లీటూర్ కోసం బయలుదేరారు. ఈ క్రమంలో కాన్వాయ్ వెళ్తుండగా, సాధారణ ప్రజల వాహనాలను పోలీసులు నిలిపివేశారు. దీంతో కరకట్ట ప్రాంతంతోపాటు, కాన్వాయ్ ప్రయాణం సమయంలో ట్రాఫిక్‌ను ఆపొద్దని సిబ్బందికి సూచించారు. విఐపి సెక్యూరిటీ పేరుతో కాన్వాయ్ వెళ్లే దారిలో గంటలతరబడి వాహనాలు నిలిపిన విధానాలకు స్వస్తి పలకాలని సూచించారు. తక్షణమే సంబంధిత అధికారులకు ఈ మేరకు సమాచారం ఇవ్వాలని చంద్రబాబు తన సిఎస్‌ఓను ఆదేశించారు. ఉండవల్లి నివాసం నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లేలోపులోనే గుంటూరు ఎస్పీ, విజయవాడ సిపిలకు చంద్రబాబు భద్రతా సిబ్బంది సమాచారం అందించారు. >>2

# 'పిన్నెల్లి' చుట్టూ పోలీసు వలయం

**నరసరావుపేట, జూన్ 6 ప్రభాతవార్త :** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చుట్టూ పోలీసులు వలయంగా మారారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు పాల్వాయి గేటు వద్ద ఆయన పోలింగ్ బూత్‌లో ఇవిఎంను ధ్వంసం చేసారని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసారు. దీనిపై ఆయన హైకోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకున్నారు. కోర్టు సూచనల మేరకు ప్రతి రోజు పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరు కావటంతో పాటు సంతకం చేసి వస్తున్నారు. ఆయన బెయిల్ సమయం కౌంటింగ్ తర్వాత ముగిసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ కేసు వ్యవహారం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా ఆయన గురువారం సాయంత్రం యధావిధిగా పట్టణంలోని ఆయన ఉన్న నివాసం నుండి ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. సంతకం చేసిన అనంతరం తిరిగి ఇంటికి వెళ్లారు. మీడియాలో ఆయనను ఆరెస్ట్ చేస్తా >>2

# ముగిసిన ఎన్నికల కోడ్

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ఎన్నికల కోడ్‌ను ఎత్తివేసారు.ఆ మేరకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. గురువారం సాయంత్రం 6గంటలతో ఎన్నికల కోడ్ ముగిసినట్లు ప్రకటించింది. మార్చి 16వ తేది మధ్యాహ్నం 3గంటలకు సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తన నియామవళి(కోడ్) అమలులోకి వచ్చింది.ఈ క్రమంలో ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల జాబితాను సిఇఒ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించారు.175 విజయం సాధించిన ఎంఎల్‌ఏ అభ్యర్థుల జాబితాను ఇసి మీడియాకు విడుదల చేసింది.

# సునామీ సరే.. హామీలు ఎలా?



## ఇటుచూస్తే ఖజానా ఖాళీ.. అటు అప్పుల బెడద

## మేనిఫెస్టో అమలుపై టిడిపి మల్లగుల్లాలు

## అసలుకు కొసరుగా 'సూపర్ సిక్స్' మరొకటి!

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

ఎన్నికల ప్రచారంలో ఓటర్లను ఆకర్షించేందుకు తెలుగుదేశం పార్టీ కూటమి ఆకర్షణీయమైన మ్యానిఫెస్టోను రూపకల్పన చేసింది. అసలు మ్యానిఫెస్టోకు కొసరుగా సూపర్ సిక్స్ అంటూ యువత, మహిళలను ఆకట్టుకునే అంశాలతో అనుబంధ మ్యానిఫెస్టోను ప్రజల ముందుంచింది. ఇప్పుడు ఈ సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో కూటమికి మింగుడుపడని జడపదార్థంగా మారింది. ఉద్యోగులకు నెలవారీ జీతాలు ఇవ్వడానికే ఖజానా నిండుకుందని ఆర్థిక శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. పైగా అప్పుల తీర్చాల్సిన బాధ్యత కూడా నెత్తిన పడింది. అభివృద్ధి కార్యక్రమాల అమలు సైతం ఇబ్బందికరంగా మారింది. అభివృద్ధి లేకపోవడంతో వచ్చే ఆదాయం కనుచూపు మేరలో కనిపించడంలేదు. ప్రమాణస్వీకారాలు, అధికారుల బదిలీలు. మంత్రివర్గం కూర్పు వంటి అంశాలతో ఈ నెల గడిచిపోతుంది. ఆ తరువాత నుంచి ప్రజల నుంచి మ్యానిఫెస్టో అమలు డిమాండ్ ప్రారంభం అవుతుంది. ఈ మ్యానిఫెస్టోను అమలుచేయాలంటే సుమారు లక్షన్నర కోట్లు అవసరం అవుతాయని అధికారులు పేర్కొంటున్నారు.

జూలై నెల ఒకటవ తేదీన సిబ్బంది జీతాలు ఇవ్వవలసి ఉంటుంది. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు కోట్లలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మ్యానిఫెస్టోను అమలుచేయడం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం తలకు మించిన భారంగా మారింది. ఇప్పటికే గత ప్రభుత్వం అన్ని వైపుల నుంచి అప్పులు తీసుకురావడంతో కొత్తవి వచ్చే మార్గాలు మూసుకుపోయాయి. కేంద్రంతో సఖ్యత ఉంది కాబట్టి కొత్తగా రుణాలు కొంతవరకు పుట్టించుకోవచ్చు. అయితే గత ప్రభుత్వం అప్పుల పాలైందని విమర్శించిన తెలుగుదేశం పార్టీ తాను కూడా అదే పంథాలో పయనించడం విమర్శలకు గురిచేస్తుంది. గెలిచిన ఆనందం కంటే పాలన ఎలా అన్న ఆందోళన అధిష్ఠానానికి చుట్టుకుందని పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఆర్థిక వనరులను పెంచుకునేందుకు కనీసం ఏడాదైనా పడుతుందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. యువతకు నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. రైతులందరికీ ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి రైతును రాజు చేస్తామని అన్నారు. ఇక ప్రతి మహిళకు నెలకు 15 వందల రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వరకు ఈ ఆర్థిక సహాయం నెలనెలా అందించాల్సి ఉంటుంది. ఇక 60 సంవత్సరాలు దాటితే వృద్ధాప్య పింఛన్ లభిస్తుంది. ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితం మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పారు. ప్రస్తుతం గ్యాస్ >>2



# సెలవుపై వెళ్లిన సిఎస్ జవహర్ రెడ్డి

## ఆర్థిక కార్యదర్శి రావత్ కూడా..

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అనుహ్య పరిణామం చోటు చేసుకుంది. సాధారణ పరిపాలన శాఖ ఆదేశాలను అనుసరించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి గురువారం సెలవు పెట్టి వెళ్లిపోయారు. ఆయన స్థానంలో యుద్ధప్రతిపాదికన కొత్త సిఎస్ నియామకం జరుగనున్నది.ఈ సాయంత్రానికి ఆ ఉత్తర్వులు వెల్లడి కావొచ్చు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా ఉన్న విజయానంద్‌కు తాత్కాలిక సిఎస్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. జవవహరెడ్డిపై ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సందర్భంలోను విపక్షాలు ఆయనపై పలు విమర్శలు గుప్పించాయి. ఆయనను బదిలీ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు.ఆయనపై తన కుమారునితో కలిసి భూదందాలకు >>2



గురువారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఆపద్ధర్మ ముఖ్యమంత్రి జగన్

# పెత్తందారులతో పోరాటం సాగిస్తాం

## వైఎస్సార్సీ కార్యకర్తల సమావేశంలో జగన్

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు మనం చేసిన ప్రతి పని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవనే వాస్తవాన్ని అవగహన అయ్యే విధంగా వివరించలేక పోయామని అపధర్మ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. అధికారంలో ఉండి మనం పేదల పక్షాన పెత్తందారులతో పోరాడామన్నారు.ప్రతి సంక్షేమ కార్యక్రమానికి వారు అడ్డంకి నిలిచారు.న్యాయస్థానాలనుంచి ఇబ్బందులు పెట్టారు.అయినప్పటికి వాటిని మనం అమలు చేసామన్నారు. విద్య,వైద్య రంగాల్లో మనం తెచ్చిన మార్పులు పేద >>2

# టీచర్ల బదలీలు నిలిపివేత

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వులను ప్రభుత్వం నిలిపివేసింది.ఎన్నికల కోడ్‌కు ముందు ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.ఎలాంటి బదిలీలు చేపట్టవద్దని జిల్లా విద్యాశాఖాధికారులను పాఠశాల విద్యా కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులుల్లో ఆదేశించారు. ఎన్నికల ముందుకు 1800 మంది టీచర్లును బదిలీ చేయాలని గత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.ఇవి తీవ్ర విమర్శలకు దారితీసాయి.బదిలీల నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఈ ఉత్తర్వులను ప్రభుత్వం ఇచ్చిందని కొన్ని టీచర్స్ యూనియన్లు ఆందోళన చేసాయి.విపక్షాలు సైతం టీచర్లు బదిలీ వ్యవహారాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. సిఎం పేషీలోని కొందరు అధికారులు ఒత్తిడితో పైరవీలు, సిఫార్సులు జరిగాయని ఆరోపణలునువచ్చాయి. ఉపా >>2

# కేంద్రంలోకి ఎవరెవరు?

## స్పీకర్ పదవి సహా ఐదు మంత్రి పదవులు ప్రతిపాదించిన టిడిపి

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర మంత్రివర్గంలో టిడిపికి భాగస్వామ్యం లభించే అవకాశాలు మెరుగుగా ఉన్నట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల్లో 16 పార్లమెంటు స్థానాలు సాధించిన తెలుగుదేశం పార్టీ ఎన్‌డిఎ కూటమితో కలిసి కొనసాగుతున్నట్లు స్పష్టం చేసింది. ఢిల్లీలో జరిగిన ఎన్‌డిఎ కూటమి సమావేశంలో టిడిపి అధినేత చంద్రబాబు పాల్గొన్నారు.ఈ సమావేశంలో చంద్రబాబు అనేక విషయాలను స్పష్టీకరించినట్లు సమాచారం.ఎన్‌డిఎతోనే తాము తుది వరకు కలిసి ఉంటామని తెలిపారంటున్నారు. ఎన్‌డిఎ బేషరత్తుగా తాము మద్దతు ఇస్తామని, కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని నరేంద్రమోడీ భాగస్వామ్యం కల్పిస్తామంటే స్వీకరిస్తామని డిప్లమోటిక్‌గా మాట్లాడినట్లు సమాచారం. మంత్రి వర్గంలో తమకు భాగస్వామ్యం ఇచ్చేట్లయితే టిడిపికి ఐదు మంత్రి పదవులతో పాటు, లోక్‌సభలో కీలకమైన స్పీకరు పదవిని చంద్రబాబు అడిగినట్లు సమాచారం. ఈ అంశాలపై మరో పర్యాయం ఎన్‌డిఏ బేటీలో చర్చిందామని చంద్రబాబుతో నరేంద్రమోడీ అన్నట్లు సమాచారం.

వాస్తవానికి ఎన్‌డిఏ సమావేశంలో చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత లభించింది.ఆయన ప్రధాని మోడీ పక్క స్థానం లభించింది.ఇవన్ని గమనిస్తుంటే కేంద్రమంత్రి కూర్పులో చంద్రబాబు ప్రతిపాదనలకు ప్రాధాన్యత లభిస్తుందంటున్నారు.మరో పక్క ఎన్‌డీఎ కూటమి సమావేశంలో పాల్గొన్న పవన్ కల్యాణ్ బందరు ఎంపీ వల్లభనేని శౌరికి మంత్రి పదవి ఇవ్వాలని ప్రతిపాదించారంటున్నారు.ఇది కేవలం ప్రతిపాదనని నిర్ణయం ప్రధానిదేనని ఆయన మోడీతో స్పష్టం చేసారంటున్నారు. ఇంకో పక్క ఏపీ నుంచి బిజెపి ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, ఎంపీ సీఎం రమేష్‌లో మోడీ కేబినేట్‌లో స్థానం దక్కుతుందంటున్నారు.ఈ క్రమంలో చంద్రబాబు ఢిల్లీ నుంచి ఏపీ చేరుకుని, ఉండవల్లిలో తన పార్టీ ఎంపీలతో సమావేశమయ్యారు.కేంద్రమంత్రి వర్గంలో చేరికపై వారి సూచన ప్రాయంగా చర్చించినట్లు సమాచారం.పోతే ప్రధాని నరేంద్రమోడీ ఈ నెల 9న తిరిగి ప్రమాణ స్వీకారం చేస్తున్నారు.ఈ క్రమంలో చంద్రబాబు తన ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని 12కి వాయిదా వేసారు.ఈ కార్యక్రమానికి ఆయన ప్రధాని నరేంద్రమోడీని ఆహ్వానించారు.

**మంత్రివర్గంపై కసరత్తు**

ఏపీ మంత్రివర్గం ఏర్పాటుపై కాబోయే సిఎం చంద్రబాబు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. మొత్తం 25మందికి మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సివుంది. మొత్తం 25 పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో ఒకొక్కరి తక్కువ కాకుండా ఆయన మంత్రి పదవులు ఇవ్వాలనే ఆలోచనతోఉన్నట్లు సమాచారం. జనసేన, >>2

# అదనపు ఎజి, పిపి రాజీనామా

## పలువురు ప్రభుత్వ సలహాదారులు వెనక్కి

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పిపి) వై.నాగిరెడ్డి, అదనపు పిపి శెట్టిపల్లి దుష్యంత్ రెడ్డి వారి పదవులకు రాజీనామా చేశారు. అదనపు ఎజి వారి రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపారు.పోన్నవోలు సుధాకరరెడ్డి టిడిపి నేత స్కిల్ స్కామ్ కేసులో కీలకంగా ప్రభుత్వం తరపున వాదించారు. ఆయన ఈ కేసుకు సంబంధించి బహిరంగ మీడియా సమావేశాల్లోను మాట్లాడారు.ఈ అంశం వివాదస్పదంగా మారింది.ఈ క్రమంలో పిపి, అదనపు పిపి రాజీనామా లేఖలను న్యాయశాఖ కార్యదర్శికి పంపించారు. మరోవైపు హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదులు కొందరు ఛాంబర్లను ఖాళీ చేశారు. ఇప్పటికే ఎజి రామ్ తన పదవికి రాజీనామా చేసారు. ఎపి హైకోర్టులో ఇతర బాధ్యతల్లో ఉన్న ప్రభుత్వ న్యాయవాదులు తమ పదవులకు రాజీనామా చేస్తున్నారు.

**పలువురు ప్రభుత్వ సలహదారుల రాజీనామా**

ఎపిలో వివిధ విభాగాలకు సంబంధించి జగన్ ప్రభుత్వం నియమించిన పలువురు ప్రభుత్వ సలహాదారులు తమ పదవులకు రాజీనామా చేసారు. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి, జివిడి కృష్ణమోహన్ వంటివారు తమ పదవులకు రాజీనామా చేసారు.వీరిలో దాదాపు అందరు క్యాబినేట్ హోదాల్లో ఉన్నారు. వీరు తమ రాజీనామాలు ప్రధానకార్యదర్శికి పంపించారు. >>2



జనసేన అధినేత పవన్ కల్యాణ్ కుటుంబంతో ప్రధాని మోడీని కలిసిన దృశ్యం

# ప్రధానిమోడీని కలిసిన పవన్ కుటుంబం

**న్యూఢిల్లీ, జూన్ 6:** ఎన్డీయే కూటమి నేతలతోజరిగిన సమావేశంలో పాల్గొన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిసారు. ఎన్డీయే కూటమి సమావేశానికి వెళుతూ తన కుటుంబం మొత్తం అంటే సతీమణి అన్నాలెజినోవాతోపాటు తన కుమారుడు అకీరానందన్‌ను కూడా తీసుకెళ్లారు. కూటమి నేతలభేటీ ముగిసిన అనంతరం ప్రధాని మోడీకి తన కుటుంబాన్ని పరిచయం చేసారు. ఈ సందర్భంగా అకీరా ప్రధాని మోడీకి నమస్కరిస్తుండగా ఆతడి భుజంపై చేయివేసి మోడీ మాట్లాడుతున్న ఫోటో సోషల్‌మీడియాలో వైరల్‌అయింది. అంతేకాకుండా అకీరా భవిష్యత్తు పైనా ప్రధానిమోడీ పవన్‌కు పలు సూచనలు చేసారని వాటిని పవన్ కూడా గౌరవపూర్వకంగా స్వీకరించినట్లు వినికిడి. అలాగే ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ఇంటికి వచ్చిన పవన్‌కు ఆయన సతీమణి అన్నా లెజినోవా హారతి ఇస్తున్న సమయంలోకూడా అకీరానందన్ వెనకనే నిలుచుని ఉన్నాడు. అలాగే జనసేన కార్యాలయానికి చంద్రబాబు వచ్చినపుడు కూడా నటుడు సాయిధర్మతేజ్‌తోపాటు అకీరా కూడా ఎదురేగి చంద్రబాబును స్వాగతించి లోనికి తోడ్కొని వచ్చాడు. చంద్రబాబుకు అకీరాను పరిచయంచేసిన పవన్ బాబుకు పాదాభివందనం చేయాలని కూడాసూచించడంతో అకీరా చంద్రబాబుకు పాదాభివందనంచేసి ఆశీస్సులు పొందాడు. ఎన్నికల్లో విజయంపై అకీరా చేసిన విడియో కూడా ఇపుడు సామాజికమాద్యమాల్లో వైరల్ అయింది. కొన్ని లక్షల వ్యూలు లైక్‌లు వచ్చాయి. అకీరాచేసిన విడియోను ఆతడి తల్లిరేణుదేశాయ్‌కూడా ఇన్‌స్టాలో పోస్టుచేసారు. అక్కడ కూడా పవన్ ఫ్యాన్స్ ఈ విడియోను లక్షల్లో చూసినట్లువ్యూస్ వచ్చాయి.

# ఎవరెవరు?

>>బిజెపి ఎంఎల్‌ఏలకు మంత్రి వర్గంలో స్దానం కల్పించినా ఇదే ప్రాతిపదిక ఇవ్వాలనే దిశలో ఆయన ఆలోచన చేస్తున్నారంటున్నారు. జనసేన నేత పవన్ కల్యాణ్ మంత్రివర్గంలో చేరేందుకు సముఖత చూపిస్తే ఆయనకు ఉప ముఖ్యమంత్రితో పాటు ఆర్ధికశాఖ ఇస్తారంటున్నారు. జగన్ ప్రభుత్వంలో మాదిరిగా అయిదుగురు ఉపముఖ్య మంత్రులు అవకాశం ఇవ్వాలనే ఆలోచనకు చంద్రబాబు సముఖంగా లేరంటున్నారు. అదే విధంగా ఉమ్మడి ఎపిలోను, ఇప్పటి ఎపిలోను ఉపముఖ్య మంత్రి వ్యవస్ద అమలు చేసి ప్రభుత్వాలు తిరిగి అధికారంలోకి వచ్చిన పరిస్దితులు పెద్దగా లేవనే వాదన కొందరు చంద్రబాబు వద్ద చేసినందువలన ఆ పదవి ఉండకపోవచ్చునంటున్నారు. పవన్‌కు ఏ పదవి ఇస్తారనే అంశం ప్రశ్నార్ధకంగా మారింది. బిజెపి నుంచి గెలిచిన ఏడుగురు ఎంఎల్‌ఎలో సుజనా చౌదరి లేని పక్షంలో కామినేని అవకాశం దక్కుతుందంటున్నారు. ఈ నెల 11న టిడిపి శాసనసభా పక్ష సమావేశంలో చంద్రబాబు మంత్రివర్గ కూర్పుపై ఒక స్పష్టత లభిస్తోందంటున్నారు.

# నియంతలకు చోటు లేదు..

>> కలిసి కూటమిగా మహత్తర విజయాలు సాధించామన్నారు, భవిష్యత్తులోను కూటమి ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేస్తోందన్నారు. గత అయిదేళ్ల వ్యవధిలో సీఎం జగన్, ఆయన పార్టీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించారు. ఆ పార్టీ ఎంపీలు జగన్‌పై ఉన్న సిబిఐ కేసుల మాఫీ అజెండాతోనే ఢిల్లీలో పైరవీలు చేసారని ఆరోపించారు.

రాష్ట్ర ప్రయోజనాలే మనందరి ప్రథమ కర్తవ్యం కావాలన్నారు. అందుకు తగ్గట్లుగానే పార్లమెంట్‌లో కృషి చేయాలన్నారు. ముందు ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటిని గౌరవిం చాలన్నారు. ఆ తరువాతే మనమని తెలిపారు. వ్యవస్థలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా, ఆ వ్యవస్థే తిరిగి కాటేస్తుందన్నారు. ఈ విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. పదవులు శాశ్వతం అని ఎవ్వరు అనుకోవద్దన్నారు. సిఎంగా తన ప్రమాణ స్వీకారానికి మోదీని ఆహ్వానించాన న్నారు. వచ్చేందుకు ఆయన సానుకూలరీతిలో స్పందించారన్నారు. మన ప్రభుత్వ కాలంలో గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రంగాలన్నింటికి పునర్జీవనం కల్పిస్తామన్నారు. మన భాగస్వామ్య పక్షాలతో చర్చించిన తరువాత ముందు దశలో అమలు చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేద్దామన్నారు. మనం ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలను అమలు చేయడానికి ప్రాధాన్య తను ఇద్దామన్నారు.

పోలవరం ప్రాజెక్టు, విభజన హామీల అమలు విషయంలో మనం అనుకున్న లక్ష్యాలను సాధించుకుందామన్నారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు ఈ సమావేశంలో ఎంపీలకు పలు సూచనలు చేసారు. మనం కక్ష సాధింపు చర్యలకు ప్రాధాన్య తను ఇవ్వమని స్పష్టం చేసారు. ఇక మొత్తం 16మంది ఎంపీలతోకలిసి రేపు(శుక్రవారం) ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి చంద్రబాబు హాజరు కానున్నారు.

**తెలుగుదేశం శాసనసభా పక్ష సమావేశం 11న**

అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల సమావేశం ఈ నెల 11న జరుగుతుందని ఆ పార్టీ సీనియర్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 11న జరిగే సమావేశంలో శాసన సభా పక్షనేతగా తమ పార్టీ అధినేత నారా చంద్రబాబును ఎన్నుకుంటామన్నారు. ఈ నెల12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని వెల్లడించారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయంతో రాష్ట్రంలో రాక్షస పాలన అంతమైందన్నారు. ప్రజలు ఈ ఎన్నికల్లో నిజమైన వీరులు, విజేతల న్నారు. చంద్రబాబు నేతృత్వంలో ఒక సమర్ధవంతమైన నిజాయితీతో కూడిన పాలన ప్రజలకు అందుతుందన్నారు.

# పోరాటం సాగిస్తాం

>> లకు ప్రయోజనకరంగా నిలిచాయి. అందుకే పెట్టుబడుదారులు మనపై అన్ని దిశల్లో విషప్రచారం చేసారన్నారు. మనం ఎప్పటికి అధికారం ఉన్నా లేక పోయినా పేదల పక్షాన నిలిచిపోరాడతామన్నారు. ఇప్పుడు అదే జరుగుతుందన్నారు. మనం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకం అమలు అయ్యేందుకు జనం మధ్య నిలిచి పోరాడదమన్నారు. పేదల మంచి కోసం ఎటువంటి త్యాగాలకైనా సిద్ధం గాఉన్నామన్నారు. ప్రజలకు మంచి చేసినా ఓటమి పాలయ్యామని మరో సారి ఆయన పునరుద్ఘాటించారు. 54 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం చేసాం, రైతన్నలను అన్ని రకాలుగా ఆదుకున్నాం అరకోట్టి రైతన్నల ప్రేమ ఏమైందో అర్ధం కావడం లేదన్నారు. ఇన్ని కోట్లు మందికి ఎంతో మేలు చేసినా ఓడిపోయామన్నార. మేనిపెస్టో హామీలను 99శాతం అమలు చేసామన్నారు. పేద పిల్లల చదువుల కోసం ఎంతో సాయం చేసామన్నారు. గ్రామాల్లో ఎన్నడు చూడని సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు. అయినా ప్రజల తీర్పును తాము తీసుకుంటామన్నారు. మంచి చేయడానికి ఎప్పుడు ముందుంటామన్నారు. పేదవాడికి అండగా గళం విప్పుతామన్నారు. మన పార్టీ కార్యకర్తలపైన, నాయకులపైన అప్పుడే దాడులు ప్రారంభించారు. వాటిని న్యాయం, చట్టపరంగాఎదుర్కొందామన్నారు. దేనికి భయపడకండి, అందరి పక్షాన నిలుస్తాను. ఇప్పుడు వ్యవస్థలను మేనేజ్ చేసి గెలిచారా? ఇతర పద్దతులను అవలంభించారా? అన్న ప్రశ్న వద్దు ప్రజల పక్షానే నిలిచిపోరు చేద్దాం. జగన్ అన్న వాడినే అడ్డులేకుండా చేయాలనుకున్నారు, జనం మనల్ని అండగా నిలిచి ఆదుకున్నారు. నాకు కొన్ని అనుమానాలున్నాయి. అవి ఇప్పుడు ప్రస్తావించను, రాష్ట్రంలో ఇప్పటికి బలీయమైన రాజకీయపక్షంగా ఉన్నాం, టిడిపి కన్నా మనను ఎక్కువ మంది వెన్నంటి ఉన్నారు. కూటమి పక్షాల్లో ఏపార్టీ మనతో ఒక్కటిగా నిలబడలేదు. ఆ విషయం మనం గుర్తించాలన్నారు.



రాష్ట్రపతి భవన్‌లో ప్రధాని మోడీప్రమాణ స్వీకార ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఐబి సెక్రటరీ సంజయ్ జాజు తదితరులు

# ఎమ్మెల్యేల జాబితా

>> 175 అసెంబ్లీ స్దానాలకు ఎన్నికలు జరిగినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను ఎటువంటి వత్తిడి లేకుండా విజయవంతంగా నిర్వహించామన్నారు. అసెంబ్లీకి 175 స్థానాలకు ఫలితాలు వెల్లడయ్యాయన్నారు. దాదాపుగా వారందరికి గెలుపు ధృవీకరణ పత్రాలను అందించినట్లు తెలిపారు. ఎన్నికల పోలింగ్‌ను, కౌంటింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించినందుకు ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అభినందించారు. రాష్ట్రంలో ఎన్నికైన 175 మంది శాసనసభ్యుల అభ్యర్దుల జాబితాతోకూడిన ప్రత్యేక పుస్తకాన్ని ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో భారత ఎన్నికల సంఘం ముఖ్య కార్యదర్శి అవినాష్‌కుమార్, అదనపు సీఈవోలు పి.కోటేశ్వరరావు, ఎంఎన్ హరేంద్రకుమార్, జాయింట్ సిఇఒ ఎ.వెంకటేశ్వరరావు, అండర్ సెక్రటరీ సంజయ్‌కుమార్, సెక్షన్ ఆఫీసర్ రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల బదలీలు నిలిపివేత

>> ధ్యాయుల బదిలీలలో వీరిజోక్యంపై ఉపాధ్యాయసంఘాలు, విపక్షాలు విరుచుకుని పడ్డాయి. నిబంధనలకు పాతరేసి ఈ వ్యవహారం ఏమిటంటూ ప్రశ్నించాయి. ఇసి దృష్టిలోను కొందరు పెట్టారు. ఈ పరిణామాలన్నింటిని తీవ్రంగా పరిగణించిన విద్యాశాఖ టీచర్లు బదిలీల ఉత్తర్వులను నిలిపివేసింది. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ బదిలీలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్ర సాధారణ పరిపాలన విభాగం వివిధ శాఖలో బదిలీను నిలిపివేసింది.

అంతేకాకుండా సెలవులను నిలిఏి వేసింది. ఆయా విభాగాల్లో ఐటి డాక్యుమెంట్లును పరిశీలిస్తోంది. ఆయా మంత్రుల పేషీలను స్వాధీనం చేసుకుంది. ఆ పరిధిలోని అధికార యంత్రాంగం నుంచి వివిధ డాక్యుమెంట్లు, డేటాను పరిశీలిస్తోంది. ఈ క్రమంలో ఐటి పరిధిలోని అంశాలను పరిశీలిస్తున్నారు.

# ట్రాఫిక్ ఆపొద్దు

>> కాన్వాయ్ సమీప ప్రాంతానికి వచ్చినపుడు అతి తక్కువ సమయం మాత్రమే పౌరుల వాహనాలు నియంత్రించి వాహనదారులు ఇబ్బంది పడకుండా చూడాలన్న చంద్రబాబు సూచనను సిఎస్‌ఓ ఉన్నతాధికారులకు తెలిపారు. భవిష్యత్‌లో కూడా సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని చంద్రబాబు సూచించారు.

భద్రతా చర్యలు పాటిస్తూనే సాధారణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా తన రాకపోకలు ఉండేలా చూడాలని చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా, బారికేడ్లు, పరదాలు, రోడ్లు మూసివేత, షాపుల బంద్ వంటి పోకడలకు ఇకస్వస్తి చెప్పాలనే ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్టు తెలిసింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:06/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 421833
2nd Prize Rs.7000/- 52613
3rd Prize Rs.3500/-
03397 03455 12405 23812 47157
53763 60332 98075 98608 99839
4th Prize Rs.200/-
1792 1816 3485 3614 3706 5076 5507
8520 8965 9189
5th Prize Rs.100/-
0992 1768 1823 3006 3813 4009 4736
4926 8188 9370
6th Prize Rs.50/-
0044 1409 2408 4656 6109 7709 9035
0063 1434 2781 4700 6170 7820 9174
0064 1544 2861 4781 6303 7923 9218
0278 1667 2873 4806 6488 8024 9240
0535 1765 2941 4961 6581 8161 9272
0583 1775 2951 5080 6587 8163 9285
0720 1848 2955 5326 6659 8166 9361
0786 1863 3141 5447 6800 8170 9755
0795 1978 3210 5502 6872 8629 9764
0803 2014 3661 5620 6873 8766 9825
0813 2154 3703 5645 7166 8774
0895 2162 4028 5824 7241 8784
1121 2169 4058 5836 7287 8916
1208 2234 4147 5933 7506 8940
1391 2286 4634 6028 7693 8959

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 893717
2nd Prize Rs.7000/- 50605
3rd Prize Rs.3500/-
13436 31237 31598 34930 47074
52136 52596 61292 95271 97173
4th Prize Rs.200/-
0099 1435 1800 3705 4519 5418 8145
8244 9393 9569
5th Prize Rs.100/-
0352 1970 3043 4576 5412 5760 6272
6556 7397 8036
6th Prize Rs.50/-
0138 1659 2868 3982 5053 6989 8780
0194 1680 2942 4043 5104 7016 9185
0263 1728 3000 4279 5235 7222 9197
0282 1748 3058 4326 5278 7363 9274
0399 1866 3093 4333 5502 7677 9564
0527 2113 3208 4359 5518 7754 9717
0541 2146 3216 4383 5663 8158 9757
0638 2436 3360 4561 5741 8191 9762
0779 2565 3414 4566 5902 8197 9840
0817 2714 3542 4591 6392 8211 9916
0831 2728 3577 4805 6433 8219
1222 2764 3583 4856 6505 8486
1316 2782 3644 4894 6607 8513
1384 2792 3877 4988 6628 8664
1485 2824 3972 5038 6669 8776

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:06/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 534699
2nd Prize Rs.7000/- 10712
3rd Prize Rs.3500/-
02643 04480 05814 14901 26354
27035 32099 32192 32647 70275
4th Prize Rs.200/-
1283 1299 1861 2220 3669 4037 4112
5355 7527 8689
5th Prize Rs.100/-
0219 1395 2143 2930 3230 3586 4072
4386 5331 7657
6th Prize Rs.50/-
0047 1061 2453 4598 6355 8078 9472
0058 1168 2525 4652 6378 8091 9491
0132 1180 2528 4973 6444 8225 9594
0148 1216 2596 5207 6475 8347 9602
0329 1284 2718 5489 6490 8498 9684
0433 1344 2947 5558 6769 8591 9728
0688 1465 3429 5572 7322 8638 9778
0696 1519 3598 5740 7580 8692 9838
0697 1716 3737 5766 7620 8909 9893
0780 1797 3857 5817 7637 8968 9955
0808 1822 3865 5948 7639 9090
0818 1981 4174 6064 7676 9098
0889 1997 4285 6098 7716 9106
0996 2106 4364 6099 7895 9167
1000 2209 4388 6135 7914 9417

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 365889
2nd Prize Rs.7000/- 15202
3rd Prize Rs.3500/-
20529 21808 24321 26349 61457
65409 68120 72727 82936 87646
4th Prize Rs.200/-
0543 1920 2249 2391 2675 3334 4669
7543 8235 9713
5th Prize Rs.100/-
0061 0355 0383 0456 0672 2723 6939
7531 7727 8969
6th Prize Rs.50/-
0141 1849 3557 4628 6050 7197 8662
0168 1986 3571 4675 6182 7276 8740
0218 2023 3588 4684 6205 7500 8863
0280 2047 3642 4764 6424 7535 8869
0328 2107 3769 4885 6477 7540 8926
0534 2212 3842 5109 6486 7597 9137
0584 2225 3896 5476 6540 7810 9296
0619 2257 4117 5571 6589 7896 9527
0775 2441 4158 5654 6753 8077 9693
0856 2449 4222 5659 6771 8169 9745
1107 2719 4226 5708 6844 8188
1198 2722 4328 5715 7030 8224
1400 2818 4369 5794 7079 8241
1503 3163 4384 5830 7094 8439
1769 3419 4548 6012 7130 8537

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:06/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 844595
2nd Prize Rs.7000/- 81389
3rd Prize Rs.3500/-
03822 25654 36161 42449 67696
75788 85107 91944 92070 92125
4th Prize Rs.200/-
1685 4431 4627 5181 5578 5757 7192
7448 8512 8648
5th Prize Rs.100/-
1178 1324 1576 2044 3581 4381 5236
5484 6216 8793
6th Prize Rs.50/-
0053 1614 3092 4452 6266 7779 9041
0064 1690 3096 4497 6296 7852 9081
0147 1722 3097 4591 6301 7915 9332
0157 1726 3101 4711 6331 7940 9503
0304 1799 3243 4797 6521 8166 9624
0321 1804 3281 4807 6530 8287 9669
0322 2371 3334 4856 6646 8422 9672
0520 2386 3419 4894 6814 8614 9808
0545 2521 3640 4909 6851 8746 9836
0561 2755 3727 5256 7000 8780 9929
0762 2756 4037 5259 7088 8791
0975 2758 4086 5296 7126 8827
1053 2780 4153 5337 7350 8831
1123 2903 4332 6081 7393 8903
1334 3015 4382 6103 7603 8970

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 598326
2nd Prize Rs.7000/- 11567
3rd Prize Rs.3500/-
03927 22553 27032 30333 48770
53714 58916 68480 69381 92084
4th Prize Rs.200/-
0359 0582 2120 3662 3988 4664 4773
5167 5997 9721
5th Prize Rs.100/-
0683 1227 2082 2602 3242 3427 5203
5727 8052 8484
6th Prize Rs.50/-
0183 1940 3513 4873 6542 7520 9200
0317 1961 3560 4992 6551 7529 9285
0462 1966 3570 5004 6611 7563 9360
0475 2118 4074 5118 6614 7611 9408
0555 2155 4106 5127 6647 7653 9448
0646 2408 4145 5179 6745 7809 9484
0693 2539 4147 5310 6814 8284 9615
0839 2562 4424 5504 6900 8307 9622
0856 2678 4459 5546 7031 8316 9663
0877 2683 4572 5796 7038 8360 9683
1232 2716 4612 5826 7095 8498
1288 2836 4741 5949 7098 8655
1422 2902 4761 6179 7226 8672
1496 3234 4836 6213 7256 8925
1578 3379 4867 6494 7367 9180

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:06/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 926884
2nd Prize Rs.7000/- 26568
3rd Prize Rs.3500/-
06178 10218 11629 13107 28355
41192 41356 60583 99549 99635
4th Prize Rs.200/-
0202 0494 4206 5147 5723 6166 7648
8154 8582 9497
5th Prize Rs.100/-
1649 3011 3981 4444 4494 4686 4896
4901 5008 9470
6th Prize Rs.50/-
0020 2078 3597 4978 6339 7883 9011
0037 2192 3780 5158 6405 7910 9376
0314 2523 3821 5237 6526 7911 9522
0558 2809 4035 5413 6551 7929 9529
0568 2839 4141 5421 6635 7951 9558
0628 2957 4165 5497 6881 8018 9730
0893 2990 4186 5601 6896 8274 9826
0928 3044 4296 5613 7070 8288 9864
1161 3079 4459 5775 7122 8308 9920
1164 3084 4521 5875 7254 8311 9995
1170 3138 4797 5938 7658 8324
1584 3222 4825 6124 7778 8409
1790 3305 4835 6158 7783 8661
1940 3390 4867 6265 7822 8875
1976 3593 4903 6312 7834 8990

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 379990
2nd Prize Rs.7000/- 50769
3rd Prize Rs.3500/-
19107 26949 39421 51051 56253
62491 71086 80972 94883 95697
4th Prize Rs.200/-
0318 0890 1664 2556 3520 3781 5048
5433 9170 9429
5th Prize Rs.100/-
0641 0666 1463 2326 2972 4274 4514
5071 8626 9660
6th Prize Rs.50/-
0155 1827 3121 4497 5829 7687 8614
0230 1877 3166 4505 5851 7832 8680
0255 1976 3211 4693 5868 7899 8851
0266 2023 3400 4739 5917 8027 9192
0538 2084 3482 4759 5958 8175 9261
0729 2177 3751 4765 5990 8188 9295
0855 2393 3916 4889 6053 8283 9379
0899 2439 3933 5005 6235 8344 9575
0925 2442 3934 5018 6407 8359 9791
1017 2523 3986 5061 6499 8395 9887
1166 2562 4046 5127 6748 8417
1340 2579 4068 5431 6788 8539
1485 2595 4108 5448 6891 8549
1768 2934 4308 5674 7266 8559
1771 3067 4495 5738 7536 8600

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:06/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 739365
2nd Prize Rs.7000/- 64386
3rd Prize Rs.3500/-
21435 22523 41428 53983 62314
73488 73596 86902 90032 99828
4th Prize Rs.200/-
0971 1730 2532 3086 4838 5984 7090
7896 8564 8599
5th Prize Rs.100/-
0152 0796 1938 2462 3396 5906 5918
6937 7847 9519
6th Prize Rs.50/-
0113 2147 3456 5213 6183 7305 9184
0284 2153 3506 5221 6253 7466 9218
0363 2383 3679 5223 6264 7816 9230
0446 2441 3710 5270 6512 7835 9282
0489 2485 3747 5336 6602 7895 9334
0665 2600 3937 5528 6609 8041 9361
0837 2650 3951 5630 6800 8345 9452
0909 3014 4331 5719 6869 8380 9472
0977 3076 4549 5735 6917 8495 9476
0989 3116 4613 5863 6983 8669 9992
1131 3191 4668 5877 6989 8678
1325 3201 4675 6030 7029 8684
1358 3332 4830 6031 7108 8906
1556 3439 4990 6044 7258 8924
1942 3449 5079 6070 7296 9042

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 936641
2nd Prize Rs.7000/- 57514
3rd Prize Rs.3500/-
02728 23996 37333 39657 51472
85410 86722 88783 89195 90383
4th Prize Rs.200/-
0736 1732 2003 4622 4624 7446 7803
9142 9916 9962
5th Prize Rs.100/-
0288 1403 1845 2056 3038 4770 5127
6630 6910 8675
6th Prize Rs.50/-
0061 1560 2878 4304 5447 6692 8343
0238 1564 2954 4359 5629 6724 8441
0243 1623 3147 4579 5739 6835 8496
0257 1935 3200 4660 5797 6877 8513
0513 1951 3236 4711 5818 7047 8824
0533 2010 3254 4713 5826 7048 9147
0697 2116 3284 4831 5908 7145 9155
0732 2200 3419 4939 5923 7463 9330
0821 2339 3571 5013 5968 7586 9443
0848 2426 3630 5038 6059 7698 9538
0870 2429 3759 5143 6224 7956
1033 2592 3851 5179 6399 7996
1109 2734 3935 5238 6459 8048
1270 2750 4168 5264 6467 8143
1383 2761 4250 5269 6691 8205

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:06/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 735750
2nd Prize Rs.7000/- 92441
3rd Prize Rs.3500/-
13487 24540 35430 35615 46617
57361 68190 68853 81334 81766
4th Prize Rs.200/-
0013 0748 0779 0788 1877 2252 2511
3785 6253 7670
5th Prize Rs.100/-
0337 0448 0876 0993 4676 5226 5434
7056 7195 9916
6th Prize Rs.50/-
0129 1739 3472 5091 6276 7535 9448
0346 2341 3693 5111 6347 7654 9543
0394 2598 3817 5165 6455 7752 9604
0429 2641 4065 5375 6500 7766 9635
0484 2671 4124 5439 6504 8245 9645
0718 2910 4212 5495 6550 8274 9786
0789 3012 4264 5513 6614 8409 9790
1007 3020 4353 5519 6681 8753 9900
1210 3109 4541 5605 6828 8767 9959
1243 3130 4607 5635 6930 8927 9999
1330 3161 4647 5740 6970 9008
1373 3279 4662 5772 7071 9068
1422 3328 4840 5929 7225 9125
1570 3350 5032 5954 7240 9135
1602 3443 5037 6009 7465 9373

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 967878
2nd Prize Rs.7000/- 23982
3rd Prize Rs.3500/-
12508 23395 34241 45174 56391
67357 78109 78759 89672 91532
4th Prize Rs.200/-
1668 2488 3439 4128 5585 5711 5852
7361 7839 8424
5th Prize Rs.100/-
2657 5280 5969 6358 6543 6953 8352
8503 8518 8813
6th Prize Rs.50/-
0085 1609 3473 5127 6509 7630 8973
0124 1690 3532 5132 6740 7724 9053
0189 1724 3803 5149 6927 7766 9121
0222 2005 3945 5379 6966 7989 9339
0268 2065 4096 5454 6982 8264 9399
0437 2151 4162 5485 7021 8303 9423
0634 2446 4249 5565 7044 8318 9472
0669 2512 4315 5735 7095 8335 9652
0701 2779 4529 6154 7181 8575 9790
0803 3019 4649 6237 7254 8638 9920
1001 3080 4782 6242 7311 8732
1106 3091 4851 6383 7492 8810
1382 3107 4867 6412 7512 8816
1462 3176 4897 6414 7579 8842
1497 3284 5045 6493 7604 8950

# పిపి రాజీనామా

>> దేశంలోనే ఏ రాష్ట్రంలోను లేనట్లుగా ఎపి ప్రభుత్వం భారీగా సలహాదారులను నియమించిందనే విమర్శలను మూటగట్టుకుంది. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో వారంతా తమ పదవులకు రాజీనామా చేసారు. జ

**బిందుమాధవ్, అమిత్‌బర్దార్‌పై సస్పెన్షన్ ఎత్తివేత**

ఐపీఎస్ అధికారులు బిందుమాధవ్, అమిత్ బర్దార్‌పై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం ఉత్తర్వులిచ్చింది. పోలింగ్ రోజు, తర్వాత పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన హింసాత్మక సంఘటనలను అడ్డుకోవడంలో అప్పట్లో ఆయా జిల్లాలకు ఎస్పీలుగా ఉన్న వీరు విఫలమయ్యారనే కారణంతో మే 16న సస్పెండ్ చేస్తూ ఈసీ ఆదేశాలనిచ్చింది. తాజాగా వాటిని ఉపసంహరించుకుంటున్నట్టు పేర్కొంది.

# 8న హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీ

**హైదరాబాద్, జూన్ 06, ప్రభాతవార్త :** ఈనెల 8న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణి కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో బత్తిని సోదరులు చర్చించారు. ఈ సందర్భంగా ఆయనను కార్యక్రమానికి ఆహ్వానించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షిస్తామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

# పోలీసు వలయం

>> రనే కథనలు వినిపించినా, పోలీస్‌లు కోర్టు ఆదేశాల కోసం వేచి ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ పొడిగింపు కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు సంబంధించి ఎటువంటి నిర్ణయం కోర్టు ఇస్తుందోనని రాజకీయ వర్గాలతోపాటు పోలీసువర్గాల్లో చర్చనీయాంశమైంది.

## వారం - వర్జ్యం

తేది : 07-06-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
శు.పాడ్యమి సా.4.45,
మృగశిర రా.7.42,
వర్జ్యం తె.4.06-5.42,
దు.ఉ.8.18-9.10 2) మ.12.41-1.33
శుభ సమయం : ఉ.9.00-9.30,
సా.6.00-6.40
రాహుకాలం - ఉ.10.30-12.00

# సెలవుపై వెళ్లిన సిఎస్ జవహర్ రెడ్డి

>> పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వం చిత్తుగా ఓడింది. విపక్షనేత చంద్రబాబు సిఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ క్రమంలో జవహర్‌రెడ్డి చంద్రబాబును కలిసి అభినందనలు తెలిపారు. అయితే ఆయన పట్ల చంద్రబాబు ముభావంగానే వ్యవహరించినట్లు సమాచారం.. అనంతర పరిణామాల్లో జిఎడి ఆదేశాలమేరకు సిఎస్ జవహర్ రెడ్డి సెలవుపై నిర్ణయించుకున్నారు. అనారోగ్య కారణాలపై లీవ్ పెట్టినట్లు ఆయన ప్రకటించారు. వాస్తవానికి జవహర్‌రెడ్డి ఈ మాసాంతానికి పదవి విరమణ చేయనున్నారు. కొంత కాలం టిటిడి కార్యనిర్వహణాధికారిగా వ్యవహరించిన జవహర్ రెడ్డిని సిఎం జగన్ ప్రధాన కార్యదర్శిగా నియమించడం కూడా అప్పట్లో వివాదాస్పదమైంది. ఇక జవహర్ రెడ్డి సెలవుపై వెళ్లిన నేపథ్యంలో ఈ రోజు సాయంత్రంలోపు కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని నియమించే అవకాశం ఉంది. మరో వైపు ఇప్పటికీ రాజీనామా చేయని ప్రభుత్వ సలహాదారులను తక్షణమే తొలిగించాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి, అయితే సజ్జలతో సహా పలువురు ఇప్పటికే ప్రభుత్వానికి రాజీనామా లేఖలు పంపినట్లు సమాచారం. ఇక పరిణామాల నడుమ ఆర్థిక శాఖ కార్యదర్శి రావత్ కుడా అనారోగ్య కారణాలతో సెలువులోకి వెళ్ళినట్లు సమాచారం.

# సునామీ సరే.. హామీలు ఎలా?

>> సిలిండర్ 850 రూపాయలుగా ఉంది. వచ్చే నెల నుంచే మహిళలు ఉచిత సిలెండర్ కోసం ఎదురుచూస్తారు. ఇక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాల్సి ఉంటుంది. తెలంగాణలో ఈ హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజునుంచే అమలు చేసింది. ఈ లెక్కన తెలుగుదేశం పార్టీ కూడా 12 ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం 13వ తేదీ తరువాత నుంచి అమలుచేయాల్సి ఉంది. ఇవి కాకుండా మెగా డిఎస్సీ, 20 లక్షల ఉద్యోగాలు, ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ఉద్యోగ కల్పన కోసం ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్స్ ఏర్పాటు, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్, రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్, చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు, అంకుర సంస్థలకు ప్రాజెక్ట్ వ్యయంలో గరిష్టంగా పది లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు హాజరయ్యే యువతకు చేదోడుగా నిలుస్తామని చెప్పారు. ఇలా అనేక హామీలు అమలు జాబితాలో ఉన్నాయి. ఈ పథకాలు అన్నీ నిధులతో ముడిపడి ఉన్నాయి. రికార్డు స్థాయిలో సునామీ సృష్టించినట్లు కనీసం ప్రతిపక్షం కూడా లేకుండా విజయం సాధించేలా చేసి ప్రజలకు తెలుగుదేశం పార్టీ కూటమిపై ఆశలు ఉన్నాయి. దశలవారీగా అమలుచేసినా కనీసంరెండు నెలల్లోగా వీటిని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాలి.

తెలంగాణలో ఆరు హామీల అమలు విషయంలో కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షాలు వెంటాడాయి. అయినా ఇప్పటి వరకు 5 హామీలను అమలుచేశారు. వీటిలో ఉచిత బస్సు మాత్రమే పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంది. మిగిలినవి అమలులో ఉన్నా కొన్ని కారణాల వల్ల అందరు లబ్దిదారులకు అందించలేకపోయారు. దశలవారీగా అందరికీ అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదే పరిస్థితి ఆంధ్రలో కూడా తెలుగుదేశం పార్టీ కూటమికి ఎదురయ్యే అవకాశం ఉంది. 12వ తేదీని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం, ఆతరువాత పూర్తి స్థాయి మంత్రి వర్గ కూర్పు జరిగిన వెంటనే హామీల అమలుకు రంగం సిద్దం చేయాల్సి ఉంటుంది. అయితే ఖాళీ ఖజానాయే కాకుండా అంతకు మించి అప్పులు రాష్ట్రంపైఉన్నాయి. ఈపరిస్థితుల్లో ఇచ్చిన హామీలు ఎలా అమలుచేస్తారన్న విషయంపై ఆసక్తి నెలకొంది.

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. పనులలో విజయం సాధిస్తారు.

**వృషభం :** అనుకోని అతిథులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. సంతానం నుండి శుభవార్తలు వింటారు.

**సింహం:** అనుకోని ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు చాలా దూరంగా వుండండి.

**కన్య :** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**తుల :** భూవివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. బంధువులతో ఏర్పడిన విబేధాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** సంఘంలో గౌరవం పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు.

**కుంభం:** అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. మౌనంగా వుండటం మంచిది.

**మీనం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విదేశాల్లో టిడిపి-జనసేన బిజెపి అభిమానుల కోలాహలం



అట్లాంటాలో టిడిపి-జనసేన పార్టీ శ్రేణుల సంబరాల్లో మహిళలు

## - అట్లాంటా, యుకె, లండన్, మాంచెస్టర్‌లో హోరెత్తిన సంబరాలు

**అమరావతి, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో టిడిపి-జనసేన-బిజెపి 'కూటమి' ఘనవిజయం సాధించటం పట్ల విదేశాల్లో పార్టీల అభిమానులు, తెలుగుప్రజలు సంబరాలు జరిపారు. ఐదేళ్ల జపగన్ అరాచక పాలన అంతమై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలోనడిపే నాయకులు విజనరీ లీడర్ చంద్రబాబు అని పేర్కొన్నారు. ఖండాంతరాల్లో ఉన్న టిడిపి అభిమానులు కేక్‌కట్ చేసి వారి అభిమానాన్ని ఆనందాన్ని పంచుకున్నారు జై చంద్రబాబు అనే నినాదాలతో లండన్, బర్నింగ్ హోమ్, రెడింగ్, కోవెంట్రీ, మాంచెస్టర్, హేమల్ హ్యాంప్ స్టెడ్, అబెర్డీన్, కార్డిఫ్ మొదలైన నగరాల్లో పార్టీ శ్రేణులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

**దిక్కులు పిక్కటిల్లేలా విజయాన్ని అందించిన ఆంధ్రా ప్రజల తీర్పు:** రాష్ట్రంలో కూటమి విజయంతో అట్లాంటా తెలుగుదేశం ఆడపడుచులు, వీర మహిళలు అంబరాన్ని అంటేలా సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యంగా ఎపిలో జరిగే ఏ విషయాన్ని అయినా సునిశితంగా పరిశీలిస్తూ ఎపుడు ఏ అవసరం వచ్చిన వంతు సహాయం చేయటానికి ముందుండే ప్రవాసాంధ్రుల్లో ముఖ్యులు అట్లాంటా తెలుగు ప్రజలు, ఈ ఎన్నికల్లో కూడ ముఖ్యపాత్ర పోషించారు. దాని ఫలితంగా లభించిన విజయాన్ని ఆస్వాదించటానికి 'నారీ శక్తి' కదిలింది. అట్లాంటాలో సంక్రాంతి రెస్టారెంట్ యాజమాన్యం, కాట్రగడ్డ కవిత, నిమ్మగడ్డ శ్రీనివాస్ ఈ ఈవెంట్‌కు సహకరించారు. స్పాంటేనియస్ డెసిసన్‌తో మహిళలందరికీ ఒకతాటి పైకి తీసుకొచ్చి వారి ఆనందాన్ని అందరితో పంచుకోవటంలో భాగస్వాములైన కాకాని మాధవి, కాట్రగడ్డ కవిత, ఆలూరి ఉష, వీరిశెట్టి వేద, అలోకం సుజాత తదితరులను నాయకులు అభినందించారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి సుజాత దీపారాధనలు చేశారు. ఎట్టకేలకు మళ్లీ రాష్ట్రం భావితరాల అభ్యున్నతికి బాటలు వేస్తూ, ప్రజాహితమైన సంక్షేమాన్నిఅందిస్తూ నైపుణ్యపాలన దక్షత ఉన్న నాయకుడి చేతుల్లోకి మళ్లీ రావటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో అట్లాంటా వాసి వెనిగండ్ల రాము, ఈసందర్భంగా టిడిపి-జనసేన-బిజెపి కూటమి నేతలు కేక్‌లు కట్‌చేశారు.

# రాష్ట్రంలో టిడిపికి, వైఎస్సార్సీకి మధ్య ఓట్ల తేడా తక్కువే!

**విజయవాడ, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఓ ప్రభంజనం . కూటమి ఏకంగా 8 జిల్లాలను క్లీన్ స్వీప్ చేసింది.అయితే టీడీపీకీ.వైకాంగ్రెస్‌కు మధ్య ఓట్ల తేడా గమనించినప్పుడు వ్యత్యాసం తక్కువగానే ఉంది.కూటమిపరంగానే వైకాంగ్రెస్ దారుణంగా దెబ్బతిందంటున్నారు.కూటమిలో ముగ్గురు ఎమ్మెల్యే అభ్యర్థులు ఏకంగా 90 వేలకుపైగా మెజార్టీతో విజయం సాధించారు. ఏపీ ఎన్నికల్లో కూటమికి కోటి 86 లక్షల 56 వేల 300 ఓట్లు వచ్చినట్టు తెలుస్తోంది. వీటిలో టీడీపీకి కోటి 53 లక్షల 84 వేల 576 ఓట్లు రాగా..జనసేన పార్టీకి 23 లక్షల 17 వేల 747 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 9 లక్షల 53 వేల 957 ఓట్లు వచ్చాయి. వైఎస్సార్‌సీపీకి కోటి 32 లక్షల 84 వేల 134 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 5 లక్షల 80 వేల 613 మంది ఓట్లు వేయగా నోటాకు 3 లక్షల 96వేల 320 మంది ఓట్లు వేశారు. ఇక ఓట్లశాతం విషయానికి వస్తే..కూటమికి ఓవరాల్‌గా 55.29 శాతం వస్తే అందులో టీడీపీకి 45.6 శాతం, జనసేనకు 6.86 శాతం, బీజేపీకి 2.83 శాతం ఓట్లు దక్కాయి. వైఎస్సార్‌సీపీకి 39.37 శాతం ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 1.72 శాతం, నోటాకు 1.09 శాతం ఓట్లు వెళ్లాయి. ఈ పర్యాయం రాయలసీమలోని అనంతపురం జిల్లా క్లీన్ స్వీప్ అయింది. కూటమి అన్ని స్థానాలు దక్కించుకుంది. చిత్తూరు జిల్లాల్లో కూటమి రెండు సీట్లలో ఓడింది. ఈ ఎన్నికల్లో కూటమి సరికొత్త రికార్డులు నమోదుచేసింది.ఎన్నికలు కౌంటింగ్ ముగియగా..అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పార్టీల వారీగా వచ్చిన ఓట్లు ఓట్లశాతం వివరాలు కూడ వచ్చేశాయి. కూటమికి రికార్డ్ స్థాయిలో ఓటింగ్ శాతం వచ్చింది.

# తెలుగు రాష్ట్రాల రైల్వే వైద్యాధికారుల బదలీలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 6 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో పని చేస్తున్న వైద్యాధికారులను బదిలీ చేస్తూ సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్ రైల్వే ఆసుపత్రిలో సీనియర్ డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ వి.కె.శంకర్‌ను లాలాగూడలోని సెంట్రల్ ఆసుపత్రికి బదిలీ చేశారు. నాందేడ్ డివిజనల్ ఆసుపత్రిలో సీనియర్ డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ బి.తాపస్ నవీన్‌కుమార్‌ను హైదరాబాద్ డివిజన్ కాచిగూడ హెల్త్ యూనిట్‌లో సీనియర్ డిఎంఒగాను, నిజామాబాద్ హెల్త్‌యూనిట్‌లో డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ ఎం.కవితను కాచిగూడ హెల్త్ యూనిట్‌కు, గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ బెజ్జం ప్రియను నాందేడ్ రైల్వే ఆసుపత్రికి, డోన్ రైల్వే హెల్త్ యూనిట్‌లో డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్‌ను రేణిగుంట హెల్త్ యూనిట్‌కు, గూడూరు హెల్త్ యూనిట్‌లో సీనియర్ డిఎంఒగా పనిచేస్తున్న డాక్టర్ శ్రీనివాస సుందర్‌కుమార్‌ను తిరుపతిలోని సబ్ డివిజన్ ఆసుపత్రికి, బిట్రగుంటలో డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ పి.సుధాకర్‌ను రాయనపాడు సబ్‌డివిజనల్ ఆసుపత్రికి, భద్రాచలం హెల్త్ యూనిట్‌లో డిఎంఒగా పనిచేస్తున్న డాక్టర్ కె.వినయ్‌బాబులను ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, కాచిగూడ హెల్త్ యూనిట్‌లో డిఎంఒగా పనిచేస్తున్న డాక్టర్ పి.ప్రణయ వాణిని లాలాగూడ కేంద్రీయ ఆసుపత్రికి, పూర్ణా సబ్ డివిజనల్ ఆసుపత్రిలో డిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ యం.నరేష్‌కుమార్‌ను లాలాగూడలోని సెంట్రల్ ఆసుపత్రికి, రామగుండం హెల్త్ యూనిట్‌లో డిఎంఒగా పనిచేస్తున్న డాక్టర్ యస్.నవీన్‌కుమార్‌ను పర్లీలోని హెల్త్ యూనిట్‌లో డిఎంఒగా గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో ఎడిఎంఒగా పని చేస్తున్న డాక్టర్ జె.కావ్యను లాలాగూడలోని సెంట్రల్ ఆసుపత్రికి బదిలీలు చేసినట్లు అధికారులు తమ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో టిడిపి కార్యకర్తల అరాచకాలను అడ్డుకోండి

## - ఎక్స్‌వేదికగా గవర్నర్ అబ్దుల్ నజీర్ జగన్ విజ్ఞప్తి

**విజయవాడ.జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** అధికార పార్టీ ఒత్తిళ్ళతో పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో నిస్తేజంగా మారిందని రాష్ట్ర అపధర్మ ముఖ్య మంత్రి, వైకాంగ్రెస్ పార్టీ వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌కు ఎక్స్(ట్వీటరు) వేదికగా విజ్ఞప్తి చేసారు.టీడీపీ కార్యకర్తల అరాచకాలను అడ్డుకొండంటూ ఆయన గురువారం తన ఎక్స్ ఖాతాలో చేసిన ట్వీట్ విజ్ఞప్తి చేసారు.ప్రభుత్వం ఏర్పాటు కాక ముందే టీడీపీ స్వైర విహారం చేస్తుందన్నారు. తమ పార్టీ కార్యాలయాలపైన, నేతల ఇండ్లపైన టీడీపీ దాడులు చేస్తూ అత్యంత భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నా యన్నారు. ఎక్కడి కక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తు న్నారు. వైఎస్సార్సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అధికార పార్టీ ఒత్తిళ్ళతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయిందన్నారు.గత అయి దేళ్ళగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను



అడ్డుకోవాలని,ప్రజల ప్రాణాలకు,ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకు,సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటామని ట్వీట్‌లోనే సీఎం జగన్ స్పష్టం చేసారు.ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా కౌంటింగ్ తరువాత వైకాంగ్రెస్ కార్యకర్తలు,ఆస్తులపై జరుగుతున్న దాడులపై ఆ పార్టీ నాయకులు ఈ సాయంత్రం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేయనున్నారు. తమ కార్యకర్తలపై పెడుతున్న తప్పుడు కేసులు తదితరంశాలపై ఆయనకు వారు వివరించనున్నారు.

# ఓటమికి జగన్ ఒక్కడే బాధ్యుడు కాదు!

## - మాజీ మంత్రి బొత్స

**విజయనగరం, జూన్ 6 ప్రభాతవార్త ప్రతినిధి** సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమికి జగన్ ఒక్కడే బాధ్యుడు, కారణం కాదని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. జగన్ వల్లనే ఓడిపోయాం, జగన్ వల్లనే గెలిచామనే భావన కూడా సరైంది కాదని ఆయనన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా తీర్పుని గౌరవిస్తామన్నారు. వైసీపీ అమలు చేసిన అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను కొత్త ప్రభుత్వం కంటిన్యూ చెయ్యాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో పేదరికాన్ని తగ్గించామని చెబుతూ పార్టీ ఓటమికి కోటరీయే కారణమని జక్కంపూడి రాజా చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగత అభిప్రాయమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైసీపీ అవినీతి రహిత పాలన అం దించిందని చెబు తూ కొత్త ప్రభుత్వం కూడా అదే తర హాలో పరిపాలన అందిస్తుందని ఆకాం క్షించారు. గడచిన ఐదేళ్ళూ పార్టీకి సహక రించిన



నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు, అధికారులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# రౌడీషీటర్లు కత్తులతో హల్‌చల్

## - పోలీసుల ప్రేక్షక పాత్రపై ఆక్షేపణ

**నూజివీడు, జూన్ 6, ప్రభాత'వార్త':** ఏలూరు జిల్లా నూజివీడులో ఎన్నికల ఫలితాల అనంతరం వైసిపి టిడిపి వర్గీయుల మధ్య పాతకక్షలు పురివిప్పడంతో ఇరుపార్టీలకు చెందిన రౌడీషీటర్లు గురువారం కత్తులతో హల్‌చల్ చేస్తూ ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో ప్రజలు భయాందోళనతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. నూజివీడు పట్టణంలో వైసిపి కౌన్సిలర్ గిరీష్ గతంలో పలుకేసుల్లో నిందితుడు నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అనుచరుడినని చెప్పుకుంటూ అనేక అక్రమ దందాలకు పాల్పడేవాడని, ఈ క్రమంలోనే టిడిపి వర్గానికి చెందిన నూకాల కిరణ్‌తో గతంలో విబేధాలున్నాయి. ఈ క్రమంలో పెద్ద గాంధీబొమ్మ సెంటర్‌లో కత్తులతో ఇద్దరు రౌడీషీటర్ల దాడులకు స్థానిక ప్రజలు పలు వాహన చోదకులు సినిమా షూటింగ్ తరహాలో రెచ్చిపోయి భయానక వాతావరణం ఏర్పడ డంతో ప్రజలు భీతితో షాపుల్లోకి పరుగులు తీశారు. పోలీసులు కళ్ళ ఎదుటే కత్తులతో దాడితో పోలీసుల ప్రేక్షక పాత్రను ప్రజలు ఆక్షేపించారు. ఈ కత్తిపోట్ల దాడిలో తీవ్రంగా గాయపడ్డ రౌడీషీటర్లు గిరీష్, కిరణ్‌లను పోలీసులు ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గిరీష్ అనే రౌడీషీటర్ పరిస్థితి ప్రమాదకరంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# జగన్‌రెడ్డి నాటకాలు ఆపండి

## - యువతకు ఉపాధికల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది : తెలుగుయువత రవినాయుడు

**తిరుపతి,జూన్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** గత ఐదేళ్ళ పాలనలో రాష్ట్రం భ్రష్టుపట్టించారని, యువతకు ఉద్యోగ ఉపాధిలేక నాశనం అయ్యారని, అన్ని వర్గాల ప్రజలు ఓటుతో వైసిపికి బుద్ధిచెప్పినా జగన్‌రెడ్డి నాటకాలు ఆపలేదని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు విమర్శించారు. రాష్ట్రప్రజలు జగన్ అరాచక పాలన తట్టుకోలేక కూటమి పార్టీలను భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. దీనిపై జగన్‌రెడ్డి నటన ఆపలేదని రవినాయుడు ఎద్దేవాచేశారు. ఎన్నో సంక్షేమపథకాలు అందించినా, ప్రజల వద్దకు ప్రభుత్వం తీసుకెళ్ళినా ఎందుకు ఓటు వేయలేదని ప్రజలను ప్రశ్నించడం నాటక మన్నారు. ఆయన ఏమి చేశారనేది ప్రజలకు చెప్పాలని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, అన్ని వర్గాలను అణగదొక్కి దోచు కున్నారని దాచుకున్నారని ఆరో పించారు. ఇప్పుడు పరి పాలన చేశానని చెప్పడం సిగ్గు చేటన్నారు. అన్ని వర్గాలను చివరకు మీడి యాను అణగదొక్కడం ఇప్పుడు తగిన గుణపాఠం జరిగిందన్నారు. జగన్‌పై రాష్ట్రప్రజలు ఓటుతో ఉమ్మి వేశారని విమరి ్శంచారు. నూతనంగా ఏర్పాటవుతున్న ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రజలకు సుపరి పాలన అందిస్తారని,



పలు హామీ లను పక్కాగా అమలు చేసి, ప్రజల సంతోషంగా చూస్తా రన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగఅవకాశాలు,


రాష్ట్రం అభివృద్ధివైపు నడిపించడం బాధ్యత తీసుకున్నారని రవినాయుడు తెలిపారు.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైఎస్సార్సీ నేతలు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై నడిరోడ్డుపై దాడులు చేస్తున్నా,కత్తులతో పొడుస్తున్నా స్పందించే స్థితిలో పోలీసు యంత్రాంగం వ్యవహరిస్తోందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు.అత్యంత దారుణంగా తమ పార్టీ కార్యకర్తను నడిరోడ్డుపై చంపుతుంటే అక్కడున్న పోలీసులు స్పందించలేదన్నారు.అరాచక విధానంపై ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసామన్నారు.ఏపీలో దాడులు,ఇతర హింసాత్మక ఘటనలపై వైకాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసారు.అనంతరం రాజ్‌భవన్ వెలుపల ఆ పార్టీ నేత పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ తమ కార్యకర్తలపై జరిగిన దాడులు,హత్యాయత్నం ఘటనలను వీడియో ఆధారాలతో గవర్నర్‌కు చూపిస్తే ఆయన చలించిపోయారన్నారు.వెంటనే చర్యలకు ఆదేశిస్తామని తెలిపారన్నారు.ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమన్నారు.ఇంతగా కక్షసాధింపు చర్యలు సరికాదన్నారు.మా పార్టీ ప్రజా స్వామ్యం, రాజ్యాంగ పట్ల గౌరవ భావంతో ఉందన్నారు.తాము తెగబడితే ఎలా ఉంటుందో ఆలోచించుకోవాలన్నారు.ఎన్నికల్లో ఓటమిని సీఎం జగన్,తాము చాలా స్పోర్టివ్‌గా తీసుకున్నామన్నారు.మేము ప్రజల పక్షాన నిలబడి ఉన్నామన్నారు.మేము నమ్ముకున్న వాళ్ళు మాకే ఓటు వేసారు.అణగారిన వర్గాలకు ప్రాధాన్యతను ఇస్తే పెత్తందారులు ఏ విధంగా వ్యవహరిస్తారో ఈ ఎన్నికలు జ్ఞాపకం చేసా యన్నారు. తమ పార్టీ మాత్రం ఎప్పటికి అట్ట డగు వర్గాల పక్షానే నిలుస్తోందన్నారు.,వారి అభ్యున్నతి కోసం నిలుస్తోందన్నారు.ఈ దాడు లను నివారించడానికి 26 జిల్లాల్లో దాడుల నివారణ కమిటీలు,26 లీగల్ టీములు వేసారన్నారు.

# దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు, భక్తుల పారవశ్యం

**శ్రీకాళహస్తి,జూన్ 6 ప్రభాతవార్త** :శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన దేవతల పూజలు, అభిషేకాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో వెలసిన గురుదక్షిణా మూర్తికి గురువారం విశేషాభిషేకాలు, అలం కారాలు నిర్వహిస్తున్నారు. వేసవి సెలవులు కావటంతో ఆలయానికి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరౌతున్నారు.ఈ నేపధ్యంలోనే హుండీల ఆదాయాలు గణనీయంగా పెరుగు తుంది. గతంలో నెలకు లక్షల్లో వస్తున్న హుండీ రాబడి నేడు కోట్లుకు పెరిగింది.వారంలో ప్రతి రోజూ ఒక ప్రత్యేకత సంతరించుకకుంటుంది. ఈ నేపధ్యంలో ఆలయంలోని కంచుగడప వద్దకు చేరగానే భక్తులకు దర్శనమిచ్చే స్వామి గురుదక్షిణామూర్తి ఆ ఆలయం వద్ద గురువారం



విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదా నార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.

# తిరుమల సమాచారం

## చంద్రబాబు పాలన రాకపై తిరుమలలో టిడిపి నేతల మొక్కులు



**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ఐదేళ్ళ అరాచకపాలనకు చరమగీతం పాడి ప్రజలు కూటమికి ఓట్లేయడం, ముఖ్య మంత్రిగా మళ్ళీ చంద్రబాబూనాయుడు బాధ్యతలు చేపట్టనుండటం సంతోషకరమని టిడిపి నేతలు అన్నారు. చంద్రబాబుకు పాలన సాగించే శక్తిని ప్రసాదించాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని

వేడుకుంటూ గురువారం మధ్యాహ్నం తిరుమల ఆలయ అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే జనార్ధన్

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామిని గురువారం ఉదయం టిడిపి ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దర్శించుకున్నారు. రాష్ట్రంలో సువరిపాలన, ప్రజా ప్రభుత్వం ఏర్పాటవుతోందన్నారు.



## తిరుమలలో జోరువాన - జలమయమైన కాటేజీ ప్రాంతాలు



**తిరుమల,జూన్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు తోడవడంతో గత మూడు రోజులుగా తిరుమలలో జోరువాన కురు స్తోంది. గురువారం మధ్యాహ్నం కూడా కొండపై జోరువర్షం కురిసింది. గత రెండు రోజులుగా అడపాదడపా వర్షం కురుస్తోంది. గురువారం ఉదయం నుండి వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీచాయి. మధ్యా హ్నం జోరు వానకురవడంతో భక్తులు ఎక్కడి కక్కడే ఆగిపోయారు. కురిసిన భారీ వర్షానికి ఆలయం ప్రాంతం, పరిసరాలు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుం డటంతో వాతా వరణంలో మార్పు వచ్చి చలిగాలులు వీస్తున్నాయి. తిరుమలకొండలను పొగమంచు కప్పేసింది. సాయంత్రం నుండి పూర్తిగా మంచుతో తిరుమలను కప్పేయడంతో వాహ నాలు, భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించే పరిస్థితి లేదు. చలివిపరీతంగా వుంది. ఆల యం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకోవాల్సి వచ్చింది. వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

# టిటిడిలో ధర్మారెడ్డి అవినీతి లెక్కలు తేల్చండి

## - పారిపోకుండా పాస్‌పోర్టు స్వాధీనం చేసుకోవాలి

## - సిఐడి పోలీసులకు జనసేన నేతల ఫిర్యాదు



**తిరుపతి,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అర్హత,అనుభవం లేని వ్యక్తి ఏవి ధర్మారెడ్డిని ఇఒగా నియమించడం, ఆయన ఐదు సంవత్సరాలులో అవినీతి అక్రమాలకు పాల్ప డ్డారని జనసేనపార్టీ నేతలు ఆరోపించారు. ధర్మారెడ్డి సెలవుపై వెళ్ళకుండా చూడాలని, ఆయనపై కేసు నమోదు చేసి విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ జనసేనపార్టీ నేతలు కిరణ్‌రాయల్, రాజారెడ్డి, సుభాషిణి, సుమన్‌బాబు, మునస్వామి, కిశోర్ తదితరులు గురువారం తిరుపతిలోని సిఐడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. టిటిడి ఇఒగా ధర్మారెడ్డి ఐదేళ్ళలో శ్రీవాణి ట్రస్ట్ నిధులను పక్కదారి పట్టించి, జగన్‌కు పంపారని, ఈ నిధులు ఇప్పుడు లెక్కలు చూపాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్ళు టిటిడిలో ఇఒ హోదాలో వైసిపి నేతల పనులు, జగన్ కార్యకలాపాలు అన్నీ ఢిల్లీలో చక్కబెట్టే బాధ్యత ఈయనదేనని అన్నారు. మూడురోజులు క్రిందట ఎన్నికల ఫలితాలు వెలువడటంతో వైసిపి, జగన్ ఘోరంగా ఓటమిచెందారని ఈ భయంతో వెంటనే ధర్మారెడ్డి సెలవుపై వెళ్ళేందుకు సిఎస్‌కు విజ్ఞప్తి చేయడం వెనుక మర్మమేమిటని ప్రశ్నించారు. ఈ నెలాఖరు వరకు పదవీవిరమణ చేయాల్సి ఉండటంతో, పదవిని కేంద్రహోమ్ శాఖ నుండి పొడిగించుకున్న విషయం మరచిపోయాడేమోనని ఎద్దేవాచేశారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ధర్మారెడ్డి అక్రమాలు, అవినీతితో భయపడి సెలవుపై వెళ్ళారని ఆరోపించారు. ఆయన దేవుని హుండీ లెక్కలు, శ్రీవాణి ట్రస్ట్ అవినీతి కుంభకోణాలు వెలికితీయాలని సిఐడి పోలీసులకు ఫిర్యాదు చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది.

దేశం విడిచివెళ్ళడానికి ఆయన ప్రణాళికలతో సిద్ధమయ్యారని, ఆయన విదేశాలకు పారిపోకుండా పాస్‌పోర్టు స్వాదీనం చేసుకోవాలని ,ఆయన కదలికలపై అలిపిరి టోల్‌గేట్ వద్ద నిఘా పెట్టాలని డిమాండ్ చేశారు. మరీ దీనిపై సిఐడి పోలీసులు స్పందన ఎలా ఉండనుందో చూడాల్సిందే.

## టీ నర్సాపురంలో చిరుతపులి ఆనవాళ్లు

**ప్రభాతవార్త: టీ నర్సాపురం:** టీ నర్సాపురం మండలంలోని బంధంచర్ల అటవీ ప్రాంతంలో గత వారం రోజులుగా చిరుతపులి తిరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మొట్ట మొదటిసారిగా బంధంచర్ల సమీపంలోని ఓ మడుగు దగ్గర పులిపాదాల అనుమానాలు ఉండ టంలో అది చూసినటువంటి ప్రజలు అధికా రులకు తెలియపరిచారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి వెంటనే ఆ ముద్రలను తీసుకొని ఏ జంతువు అని తెలుసుకోవడం కోసం ఉన్నతా ధికారులు పంపించినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భవాని తెలిపారు అయితే ప్రస్తుతం కంచన గూడెం సమీపంలో పొలంలో దూడను చంప డంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి, ఆ పార్టీకి కూడా క్షేమం కాదు.

-ఆండర్సన్

# పౌష్టికాహారలేమిలో భారతావని

గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్య సమితి నివేదిక ఏనాటి నుంచో చెప్తూనే ఉన్నది. ఐదు సంవత్సరాల్లోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరేడు శాతం మంది పుట్టిన ఐదేళ్ల లోపలే మరణిస్తున్నారని అనేకనివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టినవారు ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలక పెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం పాలకుల బాధ్యతారాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశ వ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలు ఏ మేరకు అమలు చేస్తున్నారో అర్హులైన వారిలో ఎంతమందికి అందిస్తున్నారో అధ్యయనాలే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగు చూసినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా పౌష్టికాహార లోపం పెచ్చరిల్లిపోతున్నదని చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం 2021 లో పౌష్టికాహారంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభై కోట్లకుపైగా ఉంది. 2014తో పోలిస్తే ముప్పైశాతం అధికం. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషకాహార సమస్య అధికంగా ఉంది. 2019-20 మధ్యకాలంలో భారత్‌లో పదహారు శాతం, పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యలు ఎదుర్కొంటున్నట్లు అనేక సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిలో మూడోవంతు భారత్ లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలకు తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకాన్ని ఐసిడిపి ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు కొన్ని రాష్ట్రాల్లో పిల్లలకు కోడిగుడ్లు అందిస్తున్నారు. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా పోషకాహార లోపం భారత్‌లో ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022 ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 121 దేశాల్లో 107వ స్థానంలో ఉంది. పౌష్టికాహార లోపం కారణంగా ముఖ్యంగా మహిళల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్పైశాతానికి పైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడం లేదు. మరో పంతొమ్మిది శాతం మంది ఎత్తుకు తగిన బరువు ఉండడం లేదు.ముప్పైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్లలోపు ఉన్న మహిళల్లో యాభైయేడు శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభై శాతానికి పైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నారు. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. 2030 నాటికి పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు మూడువేల మూడువందల యాభై నాలుగు కోట్ల వ్యయంతో ప్రత్యేక పథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. ఉద్దేశాలన్నీ సక్రమంగా ఉన్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరుగుతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తికి కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. నిల్వ చేయడమే సమస్యగా తయారవుతున్నది. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా, అందరికి రెండుపూటలా ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యం లేకపోవడం వల్ల అంటు వ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో ఆరోగ్యసమస్యలు తోసుకువస్తున్నాయి. ఇక సమగ్ర అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంక్షేమం కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరమవుతున్నాయని ఏనాటి నుంచో కాగ్ హెచ్చరిస్తూనే ఉన్నది. ఆ నివేదికలను పట్టించుకునేవారే లేరు. ఇది పాలకులకు తెలియందికాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుత ఉన్న పథకాల్లో లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతవరకైనా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.



మనలో ఉన్న లోపాల వంటి లోపాలు గల వ్యక్తులతోనే నిజంగా మనం మైత్రిగా ఉంటాం.

జార్జి జొనాథన్



లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా.అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.

రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



### ప్రత్యేక హోదా కోసం పోరాడాలి!

గత వైకాపా పాలకులు ప్రత్యేక హోదాసాధిస్తామని నమ్మబలికి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పూర్తి మెజారిటీ ఉంది కనుక మేము ఏమీచేయలేమంటూ నీళ్లు నమిలారు. వారికున్న సమస్యలతో లాలూచిపడినట్లు అప్పట్లో విమర్శలు కూడావచ్చాయి. ఇదేసందర్భంలో గతంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక హోదాకు బదులు ప్రత్యేక ప్యాకేజీకి అంగీకరిస్తే జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అందుకు అభ్యంతరం వ్యక్తంచేస్తూ పాచిపోయిన లడ్డూగా అభివర్ణించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా ఇస్తామంటున్నారు. ఈనేపథ్యంలో ఇప్పుడుకేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు మన ఎంపిల మద్దతు కీలకం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సంకీర్ణ ప్రభుత్వాల స్వర్ణయుగం

సంకీర్ణ ప్రభుత్వాల స్వర్ణయుగం మళ్లీ మొదలు అయింది. సమాజ్ వాది పార్టీలు తెలుగుదేశం లాంటి పార్టీలు మళ్లీ ఫోర్ ఫ్రంట్‌లో ఉండడం గమనించవచ్చు. కొన్ని పార్టీలు జాతీయపార్టీగా మారడం సిపిఎం,సిపిఐ,తృణమూల్ కాంగ్రెస్ లాంటి పార్టీలు జాతీయ హోదాను కోల్పోవడం ఇక్కడ గమనించవచ్చు. అయితే జాతీయహోదాను నిలబెట్టుకోవడంలో ఆప్‌పార్టీ పంజాబ్ గుజరాత్, ఒడిశా, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎంఎల్‌ఎను కలిగిఉండడం నాలుగు రాష్ట్రాలలో ఆరుశాతం ఓట్లను పొందడం నలుగురు ఎంపిలను కలిగి ఉండడం వల్ల వచ్చిన జాతీయ హోదాను పొందడం గమనించవచ్చు. ఆప్ లాంటి కొత్త పార్టీలు జాతీయ హోదాను సంతరించుకోవడం ఆహ్వానించదగ్గ విషయం.

-భారత అవినాష్, జనగామ

### దక్షిణాది రాష్ట్రాలకుప్రాధాన్యత ఇవ్వాలి

దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు చూస్తే ఏ పార్టీ కూడా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే పరిస్థితి లేదు. అయితే దేశంలో ఎన్డీయే లేదా ఇండియా ఏ కూటమి ప్రభుత్వాన్నిఏర్పాటు చేసినా దక్షిణాది రాష్ట్రాలకు ఉపప్రధాని, మంత్రిపదవులతోపాటు ఇతర కీలక పదవులు అందించాలి. దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాలు వివక్షకు గురవుతున్నాయి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట

### ఓటరు చూపిన రాజకీయ పరిణతి

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలుచూస్తే, తెలుగు ఓటర్లకు ఎంత రాజకీయ పరిణతి కలదో విశదమవుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థను భంగపరిచే ఏ పార్టీనిగానీ, వ్యక్తినిగానీ ప్రజలు సహించరని ఈ ఫలితాలు వెల్లడిచేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ కూటమికి అనుకొన్న దానికంటే ఎక్కువ మెజారిటీతో అఖండ విజయాన్ని చేకూర్చి, చరిత్ర తిరగరాశారు ఓటర్లు. రాష్ట్రాభివృద్ధిని, అసలైన ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేసి నిరంకుశ ధోరణులతో పాలన సాగించే పాలకులకు తెలుగు ఓటర్లు ఇచ్చిన తీర్పు ఓ చెంపపెట్టు. ఈతీర్పు వెనుక ప్రజల ఆవేదన, ఆక్రోశం, ఆగ్రహాలు కనిపిస్తాయి. ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు ఈ తీర్పు అద్దంపడుతుంది. ప్రజాస్వామిక వ్యవస్థలో ఓటరు శక్తి అమోఘం. ఆశక్తితోనే నేడు ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వైకాపాను తిరస్కరించి, తెలుగుదేశం పార్టీ కూటమికి పట్టం కట్టారు.

-పి.వి.ప్రసాద్, విజయవాడ

### అవయవదానం ప్రాముఖ్యత

ప్రపంచంలోనే అత్యంత తక్కువ అవయవదానం చేసే దేశాల్లో భారత్ ఒకటిగా కొనసాగుతోంది.భారతదేశంలో అవయవదానం రేటు చాలా తక్కువగాఉంది. అవయవాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మనదేశానికి ప్రతి యేడాదికి సుమారు మూడు లక్షల మంది నేత్రదాతల అవసరమున్నది. కానీ అతికష్టం మీద యాభైవేల మంది మాత్రమే లభిస్తున్నారు. మరణాల సంఖ్య అధికంగా నమోదవుతున్నా, అవయవదానం చేసేవారిసంఖ్య ఆ స్థాయిలో ఉండటం లేదు. వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు గల సాంప్రదాయపు ఆలోచనలు, ఆచారాలు, కట్టుబాట్లు, అవగాహనా లోపం తదితర కారణాల వల్ల నేత్రదానం చేయడానికి అందరూ అంగీకరించకపోవడం వల్ల పవిత్రమైన అవయవదాన ప్రక్రియకు అవాంతరాలు ఎదురవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### డ్రైనేజీలను క్లీన్ చేయాలి

వర్షాకాలం మొదలవుతున్నది. దీంతోగ్రామీణ,నగర, మున్సిపాలిటీ, పట్టణ ప్రాంతాలలో అక్కడక్కడ డ్రైనేజీ పొంగుతుంది. డ్రైనేజీ సైడ్ కాలువలు,పైప్‌లైన్‌లలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తూ మ్యాన్‌హోల్స్‌ను మూసివేయాలి. అదే విధంగా రోడ్లపై గుంతల దగ్గర సూచిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆంధ్రుల ఆశలు నెరవేరేనా?

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయి రాష్ట్రానికి రాజధాని లేకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆదాయవనరులు కోల్పోయి నడిరోడ్డుపై కట్టుబట్టలతో నిలబడ్డ నూతన రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధి పరచవలసిన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వంపై ఉంది. కానీ గత పది సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం శీతకన్ను వేసింది. అయినా గతాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా నరేంద్రమోడీ సమర్థవంతమైన నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా ఎన్డీయేకు ఈ విధమైన ఘన విజయాన్ని అందించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. దీనిప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తనపై మరోమారు పెట్టుకున్న ఆశలను నెరవేర్చవలసిన బాధ్యత ప్రధానిపై కచ్చితంగా ఉందని చెప్పవచ్చు.**

కైలాసాని శివప్రసాద్

ఈ ఎన్నికల్లో ఎన్‌డికెకు 400లకు పైగా పార్లమెంటు స్థానాలు దక్కుతాయని భారతీయ జనతాపార్టీ అగ్రనేతలు ఆశించారు. ఈ విషయాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా పలు ఎన్నికల బహిరంగ సభల్లో వెల్లడించారు. అందుకు అనుగుణంగానే ఎన్నికల అనంతరం దేశంలోని అన్ని జాతీయ మీడియా సంస్థలు వెలువరించిన పోస్ట్‌పోల్ సర్వేలలో కూడా నరేంద్రమోడీ చెప్పినట్లుగా ఎన్‌డిఏకు దాదాపుగా 350 నుంచి 400 పార్లమెంటు స్థానాలు లభిస్తాయని వెల్లడించడం గమనార్హం. బిజెపి జాతీయ పార్టీ అగ్రనేతలు, జాతీయ మీడియా సంస్థల అంచనాలు తలకిందులు చేస్తూ ప్రజలు ఎన్డీయేకు కేవలం 293 పార్లమెంటు స్థానాలు మాత్రమే ఇచ్చారు. ఇందులో బిజెపికి సొంతంగా 240 పార్లమెంటు స్థానాలు లభించాయి. కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఐ.ఎన్.డి.ఐ.ఏ కూటమి అనూహ్యంగా పుంజుకొని ఈ ఎన్నికల్లో 234 పార్లమెంటు స్థానాలు సాధించింది. ఈ పరిణామంతో భారతీయ జనతా పార్టీ అగ్రనేతలు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. అదే సమయంలో నరేంద్రమోడీ సారథ్యంలో మూడవ పర్యాయం కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు బిజెపికి ఎన్డీయే సహచర మిత్రుల అవసరం ఏర్పడింది. ఎన్డీయే సహచర మిత్రులలో 16 పార్లమెంటు స్థానాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, 12 పార్లమెంటు స్థానాలు సాధించిన బీహార్ రాష్ట్రానికి చెందిన జె.డి.యు అధినేత నితీశ్ కుమార్‌ల మద్దతు బిజెపికి కీలకంగా మారింది. ఇంతటి క్లిష్ట సమయంలో గత పది సంవత్సరాల నుంచి ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వ నిరాధారణకు గురైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు అత్యధికంగా 21 స్థానాలు ఇవ్వడం విశేషం. ఎన్డీయే మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 16 పార్లమెంటు స్థానాలు పొంది ఎన్డీయేలో బిజెపి తర్వాత అత్యధిక స్థానాలు పొందిన రెండవ అతిపెద్ద పార్టీగా అవతరించడం గమనార్హం. అదే విధంగా ఎన్డీయే కూటమిలోని తెలుగుదేశం పార్టీ భాగస్వాములైన భారతీయ జనతాపార్టీకి మూడు, జనసేన పార్టీకి రెండు పార్లమెంటు స్థానాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు విజయాన్ని అందించారు. అదే సమయంలో పార్లమెంటుతో పాటు రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమిని ఆంధ్రప్రదేశ్ ప్రజలు 164స్థానాలలో గెలిపించి ఎన్డీయేకు చారిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయి రాష్ట్రానికి రాజధాని లేకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆదాయవనరులు కోల్పోయి నడిరోడ్డుపై కట్టుబట్టలతో నిలబడ్డ నూతన రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధి పరచవలసిన బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వంపై ఉంది. కానీ గత పది సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కేంద్రప్రభుత్వం శీతకన్ను వేసింది. అయినా గతాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా నరేంద్రమోడీ సమర్థవంతమైన నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రజలు రాష్ట్ర భవిష్యత్తు దృష్టా ఎన్డీయేకు ఈ విధమైన ఘన విజయాన్ని అందించి నట్లు స్పష్టంగా తెలుస్తోంది. దీనిప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు తనపై మరోమారు పెట్టుకున్న



ఆశలను నెరవేర్చవలసిన బాధ్యత ప్రధానిపై కచ్చితంగా ఉందని చెప్పవచ్చు. అందుకు అనుగుణంగా విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం నెరవేర్చవలసిన అంశాలను యుద్ధ ప్రాతిపదికన నెరవేరునట్లు ప్రధాని చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని ఆనాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం స్పష్టంగా రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చింది. 2014 ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలుఎన్నికల బహిరంగసభల్లో పాల్గొన్న నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఢిల్లీ తలదన్నే రాజధాని నిర్మించి రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఇస్తామని రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రధాని మాట ఇస్తే గ్యారంటీ అని ఇటీవల దేశమంతా మారుమోగుతోంది. అయినా స్వయంగా మోడీ హామీ ఇచ్చిన ప్రత్యేకహోదా రాష్ట్రానికి కల్పించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. కనుక ప్రస్తుతం రాష్ట్రం ఉన్న దయనీయమైన పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని రాష్ట్రానికి కనీసం పదిసంవత్సరాలు ప్రత్యేక హోదా కల్పించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడీగా భావించే పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి ఆ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వమే తమ సొంత నిధులతో నిర్మించాలని విభజన చట్టంలో స్పష్టంగా ఉంది. కానీ పోలవరం ప్రాజెక్టు గత పదిసంవత్సరాల నుంచి ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. ఈ పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అవసరమైన పూర్తిస్థాయి నిధులు కేంద్రప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. అదేవిధంగా విభజన చట్టంలో పొందుపరిచినవిధంగా రాష్ట్రానికి రైల్వేజోన్ కేటాయించాలి. రాయలసీమ, ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాలు దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాలుగా అధికారికంగా గుర్తించబడ్డాయి. ఈ వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని విభజన చట్టంలో స్పష్టంగాఉంది. కేంద్రం ఇప్పటివరకు కేవలం రూ.1050కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి విభజన చట్టం ప్రకారం సమృద్ధిగా నిధులు కేటాయించాలి. అకస్మాత్తుగా రాష్ట్రం విడిపోవడంతో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పూర్తిగా కోల్పోయింది. పర్యవసానంగా రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులు అష్టకష్టాలు అనుభవిస్తున్నారు. రాష్ట్ర విభజనతో రాష్ట్రంలోని యువత, నిరుద్యోగులు ఇబ్బంది పడకూడదని విశాఖపట్నం నుంచి చెన్నైవరకు పారిశ్రామిక కారిడార్ నిర్మించాలని విభజన చట్టంలో పొందుపరిచారు. కానీ దీనికి ఇంతవరకు నామమాత్రంగానైనా పునాది పడలేదు. కనుక రాష్ట్రంలోని యువత,నిరుద్యోగులు పడుతున్న బాధలు అర్థంచేసుకుని వెంటనే రాష్ట్రంలో కొంతవరకైనా నిరుద్యోగం నిర్మూలించేందుకు విభజన చట్టంలో పొందుపరిచిన విశాఖపట్నం నుంచి చెన్నైవరకు పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగ నిర్మూలనకొరకు కడపలో ఉక్కు కర్మాగారం నిర్మించాలని విభజన చట్టంలో పొందుపరిచారు. వెంటనే కడపలో ఉక్కుకర్మాగారం నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ దీర్ఘకాలం తెలుగు ప్రజలు ఉద్యమంచేసి 32మంది ప్రాణాలు కోల్పోగా విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం ఏర్పడింది. ఈ ఉక్కు కర్మాగారం ప్రపంచంలోని తెలుగు ప్రజలందరి సెంటిమెంటుతో ముడిపడి ఉంది. ప్రస్తుతం ఈ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరంచేయాలని కేంద్రప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. ఈ నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకుని విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి క్యాపిటీస్ మైన్స్ కేటాయించాలి. ఈ అంశాలన్నీ నెర వేర్చడంతోపాటూ ప్రత్యేకంగా రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని భావించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు మోడీకి ఈఎన్నికల్లో బ్రహ్మరథం పట్టారు.రాష్ట్ర ప్రజలు మరోమారు తనపై పెట్టుకున్న ఆశలు నరేంద్రమోడీ ఎంతవరకు నెరవేరుస్తారో చూద్దాం. ●

# నాలాల వ్యవస్థ అభివృద్ధిపై దృష్టిసారించాలి

డా.యం.సురేష్‌బాబు

స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఎస్ఎన్డిపి) అనేది గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఒక క్లిష్టమైన చొరవ. నవంబరు 2020, అక్టోబరు 2022లో సంభవించిన వినాశకరమైన వరదలను తిప్పి కొట్టడానికి రూపొందించబడింది. ఈ పథకం హైదరాబాద్‌ను పీడిస్తున్న తీవ్రమైన వరద సమస్యలను పరిష్కరించడానికి, భారీ వర్షాలు, పట్టణ వరదల ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి రూపొందించబడిన సమగ్ర నీటి పారుదల వ్యవస్థ, 'నాలా' వ్యవస్థను అభివృద్ధి చేయాలి. గత యేడాది ఎస్ఎన్డిపి పురోగతి మందకొడిగా ఉంది. హైదరాబాద్ ప్రాంతాన్ని ప్రభావితం చేసే తరచుగా తీవ్రమైన వాతావరణ సంఘటనల దృష్ట్యా నివాసితుల భద్రత శ్రేయస్సును నిర్ధారించడానికి ప్రస్తుత ప్రభుత్వం ఎస్ఎన్డిపికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి. పట్టణ వరదలను నివారించడానికి సమర్థవంతమైన మురికినీటి నిర్వహణ అవసరం. నాలా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా నగరం భారీ వర్షపాతాన్ని మెరుగ్గా నిర్వహించవచ్చు. వరదల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. తద్వారా ప్రాణాలను ఆస్తులను రక్షించవచ్చు. ఈ చురుకైన విధానం విపత్తు ప్రతిస్పందన పునరుద్ధరణలో గణనీయమైన ఖర్చులను ఆదా చేస్తుంది. వరదలు ఆర్థిక కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తాయి. మౌలిక సదుపాయాలను దెబ్బతీస్తాయి. గణనీయమైన ఆర్థిక నష్టాలకు దారితీస్తాయి. మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఈ అంతరాయాలను తగ్గించడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడంలో సహాయపడుతుంది. వరదలు నీటి ద్వారా సంక్రమించే వ్యాధులకు దారితీసి గణనీయమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. ఈ ఎస్ఎన్డిపి సరైన డ్రైనేజీ పరిశుభ్రతను కాపాడుకోవడంలో సహాయపడుతుంది. అలాగే వ్యాధుల వ్యాప్తిని నివారిస్తుంది. ప్రజల ఆరోగ్యం భద్రతకు భరోసా ఇస్తుంది. సమర్థవంతమైన మురికినీటి నిర్వహణ నీటి ఎద్దడి, నేల కోతను నిరోధించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాంతం మొత్తం పర్యావరణ స్థిరత్వానికి దోహదపడుతుంది. ఎస్ఎన్డిపి విజయాన్ని నిర్ధారించడానికి, ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టుల ప్రణాళిక అమలును వేగవంతం చేయడానికి తగినంత నిధులను కేటాయించాలి. ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడానికి జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి కఠినమైన పర్యవేక్షణ విధానాలను అమలు చేయాలి. సమర్థవంతమైన స్థిరమైన డ్రైనేజీ వ్యవస్థలను రూపొందించడానికి ఆధునిక సాంకేతికతలు ఇంజినీరింగ్ పరిష్కారాలను ఉపయోగించుకునేలా ప్రణాళిక అమలు దశల్లో ప్రభుత్వం స్థానిక సంఘాలను భాగస్వామ్యం చేయాలి. స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రభుత్వం, పట్టణ వరదల ప్రతికూల ప్రభావాలను గణనీయంగా తగ్గించగలదు. ఎస్ఎన్డిపి ఇప్పటికే ఇరుకైన నాలాలు మురికినీటి కాలువలు, వాటి సామర్థ్యాన్ని పెంచడానికి, భారీ వర్షాల సమయంలో పొంగిపొర్లకుండా నిరోధించడానికి వెడల్పు చేయడం, విపరీతమైన వాతావరణ సంఘటనలకు వ్యతిరేకంగా సామర్థ్యాన్ని స్థితిస్థాపకతను మెరుగుపరచడానికి కాలం చెల్లిన డ్రైనేజీ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం. సహజ నీటి ప్రవాహమార్గాలను పునరుద్ధరించడానికి వరదలకు దారితీసే అడ్డంకులను నివారించడానికి నాలాలపై ఆక్రమణలను క్రమబద్ధంగా గుర్తించి తొలగించడం. భవిష్యత్తులో ఆక్రమణలను నివారించడానికి కఠినమైన నిబంధనలను అమలు చేయడం, కట్టుబడి ఉండేలా నిరంతర పర్యవేక్షణ, పట్టణ ప్రాంతాల నుండి తుఫాను నీటిని సమర్థవంతంగా పంపగల ట్రంక్ మెయిన్‌లు ఫీడర్ నాలాల చక్కటి సమన్వయ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుంది. వరద ప్రమాదాలు, సంసిద్ధత చర్యలు స్పష్టమైన డ్రైనేజీ వ్యవస్థలను నిర్వహించడం, ప్రాముఖ్యత గురించి నివాసితులకు అవగాహన కల్పించడానికి అవగాహన ప్రచారాలను నిర్వహించడం,వరద పీడితప్రాంతాల్లో భూవినియోగ పద్ధతులను ప్రోత్సహించే జోనింగ్ నిబంధనలను అమలు చేయాలి. పట్టణ ప్రణాళిక అభివృద్ధిలో నీటి నిర్వహణను ఏకీకృతం చేయడానికి డ్రైనేజీ వ్యవస్థ సమర్థవంతంగా ఉండేలా చూసుకోవడానికి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. ●

# కొత్త చరిత్ర సృష్టిస్తున్న ఎన్డీయే



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

కమలం వికసించింది. బిజెపి అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించింది. ఆసేతు హిమాచలం కమలం పువ్వు పరిమళం పరచుకుంది.ఎన్డీయే కూటమికి ప్రజలు నీరాజనం పలికారు. బిజెపి దాని మిత్రపక్షాలకు పట్టాభిషేకం చేశారు. దాంతో నరేంద్రమోడీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి కాబోతున్నారు. సరికొత్త చరిత్రను సృష్టించనున్నారు. మోడీ 3.0 పాలన అద్భుతం, అమోఘంగా ఉండగలదన్న విశ్వాసం, ధీమా దేశ ప్రజల్లో ముందుగానే నెలకొనడం గొప్పపరిణామం. కాకపోతే సొంతంగా ఊహించినన్ని సీట్లు కైవసం చేసుకోలేకపోయింది. కాంగ్రెసు పార్టీ అర్బన్ మావోయిస్టు పరిభాషను నిలువెల్లా నింపుకున్నా ఓటర్ల ఆదరణను అంతగా అందుకోలేకపోయింది. ఆ పార్టీ నేతృత్వంలోని కూటమి కొంగు బంగారమవుతుందని, ఎంతగా ఆరాటపడినా, ఎన్ని ఎత్తుగడలు వేసి, వ్యూహాలు పన్నినా ప్రజల హృదయాలను పూర్తిగా గెలుచుకోలేకపోయింది. దాంతో నడుస్తున్న చరిత్ర అంతా జాతీయ వాదానిదని తేలిపోయింది. సెక్యులరిజం పేర కుహనా లౌకిక వాదానికి పెద్దపీట వేసే పార్టీలకు, శక్తులకు 2024 ప్రజల తీర్పు నిరాశను కలిగించింది.అర్బన్ మావోయిస్టులకు అటవీ మావోయిస్టులకు, వామపక్షాలకు, సెక్యూలర్ ముసుగులోని వారికి జాతీయ వాదమంటే సంకుచితం. ఇరుకుగా, ఆహ్వానించడానికి అర్హతలేనిదిగా భావిస్తూ చిన్నచూపు చూడ్డం తెలిసిందే. కాని దేశ ప్రజలు మాత్రం జాతీయ భావనలను, ఆలోచనలను మరోసారి ఆలింగనం చేసుకున్నారన్న విషయం ఈ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మరోసారి రుజువు చేశాయి. బిజెపి నేతృత్వంలో కూటమి దశాబ్దంగా అధికారంలో ఉన్నా తిరిగి దానివైపే మొగ్గుచూపారు. ఎవరికి ఇష్టమున్నా లేకున్నా ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును శిరసావహించాల్సిందే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే స్పష్టమైంది. ఎపిలో ఎన్డీయే, తెలంగాణలో బిజెపి సత్తాచాటాయి. సమకాలీన సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేస్తూనే, దాన్ని అన్వయించుకుంటూ అంతటా దాని ఆనవాలు కనిపించేలా చూస్తూ తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను, విశ్వాసాలను కాపాడుకుంటూ ప్రజల గుండె చప్పుళ్లకు ప్రతిధ్వనిగా పాలన సాగించే జాతీయ వాదానికిప్పుడు మన్నన లభించింది. అంతిమంగా ప్రజల సంక్షేమం, సుభిక్షం వారి సుందర స్వప్నాల సాకారం కోసమే పాలన అన్న మౌలిక సత్యాన్ని బిజెపి దాని మిత్రపక్షాలు నేర్పుగా, చాకచక్యంగా తనలో ఇముడ్చుకోగలగడం విశేషం. గత దశాబ్దకాలంగా భారత యవనికపై తమదైన ముద్రను వేస్తున్నాయి. వర్తమానంలో అదికాస్త మరింత గాఢత సాంద్రతను సంతరించుకోనున్నది.



కొత్తతరం ఆశలు, ఆకాంక్షలు గుర్తెరిగి నాయకులు తమ ఆహాభావాలను వ్యక్తపరచడంలోనే వారివిజయం దాగిఉంటుంది. కొన్నిపక్షాలు మాత్రం దశాబ్దాల క్రితపు సంతుష్టీకరణ సూత్రీకరణలపై ఆధారపడి, కాలం చెల్లిన, భావజాలపు ప్రతిబింబమయ్యేం దుకు ప్రయత్నిస్తూ అంతగా ఆకట్టుకోలేకపోయారు. ఈ వైఖరి కారణంగా అపజయాలు ఎదురవుతే అక్కసు వెళ్లగక్కుతూ ప్రజాస్వామ్యం మంటగలిసిందని, కుట్రపూరితంగా వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారని ఆరోపిస్తూ అవసరమైతే ఇవిఎంలపై అహేతుక అంశాలను చూపుతూ శివాలు ఊగడం విడ్డూరం. నాల్గవ పారిశ్రామిక విప్లవం మేలిమి ఆవిష్కరణగా గుర్తింపు పొందిన కృత్రిమ మేధ (ఎఐ) పరిధ విల్లుతున్నవేళ ఆ ఏఐతో, డీప్ డీప్‌ఫేక్ సాంకేతిక నైపు ణ్యంతో తమకు ఇంకా ఆదరణ ఉందని, ప్రజల్లో పట్టు ఉందని పేర్కొనేందుకు ప్రయత్నించడం విషాదం.ప్రజాస్వామ్య పద్ధతిలో కొందరిపోరాటం ఇలాపేలవంగా ఉంటే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో తమకు విశ్వాసం లేదని బాహాటంగా ప్రకటించుకున్న మావోయిస్టులు, నక్సలైట్ల పోరాటం మరింత కాలం చెల్లిందని తాజాగా మరోసారి రుజువైంది. ఎన్నికల బహిష్కరణ అన్న నినాదాన్ని ఆక్సిజన్‌గా భావించి దండకారణ్యం అబూజ్‌మాడ్‌లో మావోయిస్టులు ఆధునిక ఆయుధాలతో ఎన్నికల ప్రక్రియను ఎలాగైనా అడ్డుకోవాలని ఆటంకపరచాలని తీర్మానించుకునిగెరిల్లా దళాలు చురుగ్గా ఆదివాసీ ప్రాంతాల్లో తిరుగుతూ ఇటీవల అలజడి సృష్టించే ప్రయత్నంలో భాగంగా భద్రతా దళాల చేతిలో దాదాపు 120మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో కొందరు కరడుగట్టిన మావోయిస్టు దళనాయకులు ఉన్నట్టు సమాచారం. కేవలం నెల,రెండు నెలల సమయంలో ఇంత పెద్దఎత్తున సహచరులను, ఆయుధాలు, మందుగుండుసామాగ్రిని కోల్పోవడమంటే వారి యుద్ధం 'ప్రజాస్వామ్య యుగంలో' ఎంత నిరర్థకమో చెప్పకనే చెప్పినట్లయింది. మరోవైపు ఎందరో మావోలు అరెస్టుఅయ్యారు. మరెందరో లొంగిపోయారు. ఓవైపు ప్రధానిమోడీ. ఇది యుద్ధాల యుగం కాదని అంతర్జాతీయ వేదికలపై చాటుతున్నారు. ఆ పరిశీలనాత్మక మాటలకు ప్రపంచస్థాయి నాయకులు నిజమేనని ఆత్మపరిశీలన వైపు మొగ్గుచూపుతూ ఉద్రిక్తపరిస్థితులను సాధ్యమైనంత త్వరగా తరిమికొట్టి ప్రజలకు మేలు జరిగేలా చూడాలని ఆశపడుతుండగా, ఇటు దండకారణ్యంలో మరికొన్ని చోట్ల సుదీర్ఘకాలం సాయుధ పోరాటానికి 'సై' అంటూ మావోలు ప్రకటనలు గుప్పించడం విషాదాల్లో కెల్ల విషాదంగాక ఏమవుతుంది?ఇంకెన్ని దశాబ్దాలుమావోలుఇలా గుడ్డిగాచీకట్లో ఆయుధాలు పేలుస్తారోకదా! ఆయుధాలుకాదు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కవచంలా మార్చుకుని సాధికారతను ప్రజలు సాధించేందుకు ఎవరు ప్రోత్సహిస్తారో ఈ ప్రజాస్వామ్యయుగంలో వారేధన్యులు.బిజెపి జాతీయ భావనతో సాంకేతికతతో నేషన్‌ఫస్ట్ అన్ననినాదంతో దేశ ప్రజలందరిని అక్కునచేర్చుకుంటున్న తీరుకుప్రపంచ ప్రజలు ఫిదా అవుతున్నారు.ఈవిషయంఇప్పటికే అనేకపర్యాయాలుఇంటా, బయటా రుజువైంది. ప్రశంసల వర్షంకురిసింది. ఆ పరంపరను కొనసాగించేందుకు, మరింత సాంద్రతతో ప్రజలకు సేవచేసేందుకు నూతనఎన్డీయేప్రభుత్వం సిద్ధమవుతోంది. ●

# లోక్‌సభలో 'సీనియర్ మోస్ట్' ఎంపిలు!



**న్యూఢిల్లీ, జూన్6:** ప్రజాస్వామ్య దేవాలయంగా పిలిచే పార్లమెంట్‌లో అడుగుపెట్టి లక్షల మంది తరఫున తమ గళాన్ని వినిపించే అవకాశం కొందరికే దక్కుతుంది. ఈ క్రమంలోనే తమ ప్రాంత ప్రజల అభిమానాన్ని చూరగొంటూ దశాబ్దాల పాటు లోక్‌సభకు ఎన్నికవుతోన్న నాయకులు ఎందరో ఉన్నారు. ఇంద్రజిత్ గుప్తా, వాజ్‌పేయి, కమల్‌నాథ్ వంటి దిగ్గజ నేతల నుంచి మేనకాగాంధీ, సంతోష్‌కుమార్ గంగ్వార్ వంటి నేతలు దశాబ్దాల పాటు చట్టసభకు ప్రాతినిధ్యం వహించారు. ఈ నేపథ్యంలో 18వ లోక్‌సభలోనూ అడుగుపెడుతోన్న అత్యంత సీనియర్ల జాబితాను పరిశీలిస్తే బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి వీరేంద్రకుమార్ లోక్‌సభలో అత్యంత సీనియర్ల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. 1996లో తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆయన వరుసగా ఎనిమిదిసార్లు ఎంపిగా విజయం సాధించిన ఘనతను సొంతం చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని టికమ్‌గఢ్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయన 2019 ప్రొటెం స్పీకర్‌గా చేశారు. దళిత నేతల్లో ఒకరిగా ఉన్నారు. మోడీ కేబినెట్‌లో కేంద్ర సామాజిక న్యాయమంత్రిగా వ్యవహరించారు. సురేష్ కొడికున్నిల్ కేరళలో కాంగ్రెస్ దిగ్గజ నేతల్లో ఒకరు. మావెళిక్కర పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఎల్‌ఎల్‌బిలో పట్టా పొందిన ఆయన విద్యార్థి దశలోనే రాజకీయ ప్రవేశం చేశారు.

27 యేళ్ల వయసు లోనే 1989లో అదూర్ నుంచి పోటీ చేసి తొలిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ఆ తర్వాత మవెళిక్కర నుంచి వరుసగా విజయం సాధిస్తున్నారు. తాజాగా ఎనిమిదోసారి గెలు పొందిన ఆయన 18వ లోక్‌సభలో అత్యంత సీనియర్లలో ఒకరిగా నిలిచారు. బిజెపి నేతలు పంకజ్ చౌధురి, జిగజినాగి రమేష్ చందప్పా, ఫాగన్ సింగ్, రాధామోహన్‌సింగ్, మనసుఖ్ భాయ్ దాంజీభాయ్‌తో పాటు డిఎంకె నేత టిఆర్‌బాలు లోక్‌సభకు ఏడుసార్లు ఎన్నికైన నేతల్లో ఉన్నారు. బిజెపి నేతలు ఇంద్రజిత్ సింగ్, శివరాజ్‌సింగ్ చౌహాన్, తృణమూల్ కాంగ్రెస్ నేతసుదీప్ బందోపాధ్యాయులు ఆరోసారి విజయం సాధించారు. హైదరాబాద్ ఎంపి, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా అయిదోసారి గెలుపొందారు. ఇంద్రజిత్ గుప్తా లోక్‌సభకు 11 సార్లు గెలుపొందిన రికార్డు ఇప్పటికీ చెరిగిపోలేదు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి మొత్తం 10 సార్లు ఎంపిగా గెలుపొందారు. లోక్‌సభ స్పీకర్‌గా పని చేసిన సోమనాథ్ ఛటర్జీ పదిసార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ దిగ్గజ నాయకుల్లో ఒకరిగా ఉన్న కమల్‌నాథ్ తన కంచుకోటగా ఉన్న ఛింద్వాడా నుంచి తొమ్మిదిసార్లు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. సమతాపార్టీ వ్యవస్థాపకుడు జార్జిఫెర్నాండెజ్ ఎనిమిదిసార్లు గెలుపొందిన వారిలో ఉన్నారు.



## రైలుతో సెల్ఫీకి యత్నం.. చూస్తుండగానే గాల్లో కలిసిన యువతి ప్రాణం!

**మెక్సికోసిటీ, జూన్ 6:** ఫొటోలు దిగడం సరదాకే అయినా.. ఒక్కోసారి ఆ సరదానే ఏమరుపాటులో ప్రాణాలు పోయేందుకు కారణం అవుతోంది. స్మార్ట్‌ఫోన్లు వచ్చాక సెల్ఫీల మోజుతో ప్రాణాలు పోగొట్టుకున్న వాళ్లెందరినో చూస్తున్నాం. అలాంటి ఘటనలు చూశాక కూడా.. అత్యుత్సాహం ప్రదర్శించడం ఆపడం లేదు చాలమంది. తాజాగా.. మెక్సికోలో ఓ యువతి అంతా చూస్తుండగానే.. సెకన్ల వ్యవధిలో ప్రాణం పోగొట్టుకుంది. కెనడా నుంచి బయల్దేరి ఎంప్రెస్‌అనేరైలు.. సుదీర్ఘ ప్రయాణం తర్వాత మెక్సికో సిటీకి చేరుకుంటుంది. ఒక స్పెషల్ ఈవెంట్ నిర్వహణ కోసం ఈ రైలును నడిపిస్తున్నారు. దీనికి ఏడు దశాబ్దాల చరిత్ర ఉంది. అందుకే అది వెళ్లే దారిలో చాలామంది ఫొటోలు, సెల్ఫీలు, విడియోల కోసం ప్రయత్నిస్తుంటారు. సోమవారం రైలు వెళ్తున్న టైమ్‌లో హిడాల్గో వద్ద ఓయువతి పట్టాలకు అతి దగ్గరగా వెళ్లి మోకాళ్ల మీద కూర్చుని సెల్ఫీ కోసం యత్నించింది. అంతే..రైలు ఢీకొట్టడంతో స్పాట్‌లోనే ఆమె మృతి చెందింది. ఘటనపై రైలు యాత్రను నిర్వహిం చిన కెనడియన్ ఫసిపిక్ కానాస్‌సిటీ కంపెనీ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది.



## గాజా స్కూల్‌పై దాడి: 35 మంది మృతి

**గాజా, జూన్ 6:** గాజాలో దారుణం జరిగింది ఓ స్కూల్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేసింది. సెంట్రల్ గాజాలో ఉన్నయూఎన్ సంబంధిత స్కూల్‌పై జరిగిన అటాక్‌లో 35 మంది మరణించినట్లు అధికారులు చెప్పారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. నుసేరత్ శరణార్థి క్యాంపులో ఉన్న స్కూల్ టాప్ పై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు రెండు మిస్సైళ్లతో అటాక్ చేశాయి. స్కూల్ కాంపౌండ్‌లో ఉన్న హమాస్ కేంద్రపై దాడి చేసినట్లు ఇజ్రాయిల్ మిలిటరీ పేర్కొంది. ఇజ్రాయెల్ హీనమైన నేరాలకు పాల్పడుతున్నట్లు హమాస్ మీడియా పేర్కొంది. దాడిలో గాయపడ్డవారిని అంబులెన్స్‌లో రెస్క్యూ బృందాలు తరలిస్తున్నాయి. క్లాస్‌రూమ్‌లు ధ్వంసం అయ్యాయి. మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్న వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి.

## కర్ణాటకలో మంత్రి నాగేంద్ర రాజీనామా

**బెంగళూరు, జూన్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వాల్మీకి ఎస్టీ కార్పొరేషన్ నిధుల అక్రమాల కేసులో మంత్రి బి.నాగేంద్ర గురువారం మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు విధాన సౌధలో జరిగిన విలేకరుల సమావేశంలో తన రాజీనామాగురించి నాగేంద్రప్రకటించారు. సర్కార్‌కు చెడ్డ పేరు రాకుండా తాను స్వయం ప్రేరణతో మంత్రి పదవికి రాజీనామా ఇస్తూ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. తనకు అక్రమాలకు సంబంధం లేదన్నారు. వీటిపై సిట్ విచారణ జరుగుతుంది. నాపై వచ్చిన ఆరోపణలు రుజువు కాకపోతే మళ్ళీ మంత్రిగా వస్తానని చెప్పారు. రాజీనామా లేఖను సిఎంకు సమర్పిస్తానని చెప్పారు. సిఎం సిద్ధరామయ్య ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంలోనే మంత్రి రాజీనామాతో తొలి వికెట్ పతనమైంది.

## కొత్త ప్రభుత్వంతో చర్చలకు త్వరలో అమెరికా ప్రతినిధి



**వాషింగ్టన్, జూన్ 6:** కొత్త ప్రభుత్వం సత్సంబంధాల కోసం అమెరికా ప్రయత్నాలను మొదలు పెట్టింది. తమ దేశ జాతీయ భద్రతా సలహాదారు జాక్ సలీవాన్‌ను భారత్ పంపాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని శ్వేతసౌధం ప్రకటించింది. ప్రధాని మోడీకి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఫోన్ చేసిన సందర్భంగా ఈ విషయం చర్చకు వచ్చింది. 'బైడెన్ నేడు ప్రధాని మోడీకి ఫోన్ చేశారు. ఈ సందర్భంగా త్వరలో జాతీయ భద్రతా సలహాదారు న్యూఢిల్లీ పర్యటన ప్రస్తావనకు వచ్చింది. కొత్త ప్రభుత్వంతో భారత్–అమెరికా ప్రాధాన్యాలపై చర్చించనున్నారు. వీటిల్లో సాంకేతిక భాగస్వామ్యం, వ్యూహాత్మక బంధం, పరస్పర విశ్వాసం వంటి అంశాలు ఉండనున్నాయి' అని శ్వేతసౌధం ఓ ప్రకటనలో తెలిపింది.

అమెరికా ఎన్‌ఎస్‌ఎ పర్యటన తేదీలను త్వరలోనే ప్రకటించనున్నారు. ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం జరిగిన కొన్ని రోజుల్లోనే ఈ పర్యటన చోటుచేసుకోనుంది. ఇక అమెరికాలోని కీలక నాయకులు కూడా ప్రధానికి అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు. సెనెట్ ఫారెన్ రిలేషన్స్ కమిటీ ఛైర్మన్ బెన్‌కార్డిన్ భారత ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. 'ఎండలను లెక్కచేయకుండా భారత ప్రజలు ఓట్లు వేసి ప్రజాస్వామ్య విధానాలపై ఉన్న గౌరవాన్ని చాటుకొన్నారు. రానున్న సంవత్సరాల్లో ప్రపంచాన్ని సుసంపన్నం చేసేందుకు భారత్–అమెరికా భాగస్వామ్యం మరింత బలపడుతుంది' అని పేర్కొన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ప్రధాని మోడీకి అమెరికా, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, చైనా సహా పలు ప్రపంచ దేశాలు అభినందనలు తెలిపాయి. ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలంతా భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాలన్న ఆకాంక్షను వెల్లడించారు. 'విజయం సాధించిన ప్రధాని మోడీకి, ఎన్డీయే కూటమికి శుభాకాంక్షలు. ఈ చరిత్రాత్మక ఎన్నికల్లో 65 కోట్ల మంది పాల్గొన్నారు.' అని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. దీనికి ధన్యవాదాలు తెలియజేస్తే ప్రధాని కూడా ఎక్స్‌లో పోస్టు చేశారు. మోడీని అభినందించిన వారిలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, ఉక్రెయన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, నేపాల్ ప్రధాని పుష్పకమాల్ దహాల్, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు, భూటాన్, మారిషస్, జమైకా ప్రధానలు ఉన్నారు.

## 'అగ్నిపథ్'ను సమీక్షించాలన్న నితీశ్ పార్టీ



**న్యూఢిల్లీ, జూన్ 6:** ఎన్నికల వేళ ఉత్తరాదిన బాగా చర్చకు వచ్చిన ప్రధానాంశాల్లో అగ్నిపథ్ స్కీమ్ ఒకటి. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి మోడీ సర్కార్ తీసుకొచ్చిన ఈ స్కీమ్‌పై అప్పట్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల వేళ విపక్షాలు సైతం దీన్ని ప్రచార అస్త్రంగా వాడుకున్నాయి. ఇప్పుడు మూడోసారి టిడిపి, జెడియు మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న బిజెపి సర్కార్‌కు నితీశ్‌పార్టీ నుంచి అప్పుడే డిమాండ్లు మొదలయ్యాయి. అగ్నిపథ్ స్కీమ్‌ను సమీక్షించాలని ఆ పార్టీ సీనియర్ నేత కెసి త్యాగి పేర్కొన్నారు. అగ్నిపథ్ స్కీమ్ గురించి పున:సమీక్షించాల్సిన అవసరం ఉందని కెసి త్యాగి అన్నారు. ఈ స్కీమ్‌ను చాలామంది వ్యతిరేకించారని, ఎన్నికల్లోనూ దాని ప్రభావం పడిందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వంతో తాము ఘర్షణ పడాలనుకోవడం లేదని పేర్కొంటూనే ఈ స్కీమ్‌ను తీసుకొచ్చినప్పుడే సాయుధ దళాలకు చెందిన కుటుంబాలు వ్యతిరేకించి విషయాన్ని ప్రస్తావించారు.

ఎన్నికల వేళ ఆయా కుటుంబాలు నిరసనలు తెలియజేశారని గుర్తు చేశారు. కాబట్టి దీనిపై చర్చించాల్సిన అవసరం ఉందని త్యాగి అన్నారు. దీంతోపాటు బీహార్‌కు ప్రత్యేక హోదా, దేశవ్యాప్త కులగణన వంటి అంశాలను తెరపైకి తెస్తోంది. డిఫెన్స్ బిల్లును తగ్గించుకునేందుకు కేంద్రం 2022లో అగ్నిపథ్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. ఈ స్కీమ్ అగ్నివీర్‌లుగా ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికైన వారు నాలుగేళ్ల పాటు పనిచేయాల్సి ఉంటుంది. ఇందులో 25 శాతం మంది మాత్రమే మరో 15 ఏళ్ల పనిచేయడానికి అవకాశం లభిస్తుంది. ఈ స్కీమ్ తీసుకొచ్చినప్పుడు దేశవ్యాప్తంగా నిరస నలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్‌తో పాటు తెలుగురాష్ట్రాల్లోనూ తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల ముందు ఓ సందర్భంలో రాజ్‌నాథ్‌సింగ్ కూడా అగ్నిపథ్ నియామక పథకంలో అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పథకంలో లోటుపాట్లుంటే సరిదిద్దుతామని వ్యాఖ్యానించారు.

## చెక్‌రిపబ్లిక్‌లో రైలుప్రమాదం

### నలుగురు మృతి, 27 మందికి తీవ్ర గాయాలు



**ప్రాగ్వే,జూన్ 6:** ప్యాసింజర్‌రైలు గూడ్స్ రైలును ఢీకొనడంతో కనీసం నలుగురు మృతిచెందగా 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. చెక్ రిపబ్లిక్‌లో జరిగిన ఈ సంఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. అంతర్గత వ్యవహారాల మంత్రి విట్ రకుసాన్ మాట్లాడుతూ పార్డుబైస్ నగరంలో ఈ ప్రమాదంజరిగిందని, హైస్పీడ్ ప్యాసింజర్‌రైలు ప్రైవేటుసంస్థ రెగియో జెట్ కంపెనీకి చెందినదని తెలిపారు. అయితే ప్రమాదంలో బాధితులు ఎవ్వరికీ ప్రాణాపాయం లేదని, అందరూ కోలుకుంటున్నట్లుతెలిపారు. మొత్తం 380 మంది ప్యాసింజర్లు రైలులో ప్రయాణిస్తున్నారని, రైలు ఉక్రెయిన్ సరిహద్దు మీదుగా తూర్పు స్లోవేకియాలోని కోస్సెస్ నగరానికి వెళుతున్నట్లు మంత్రి వివరించారు. ఈప్రమాదంలో ఇద్దరు ఉక్రెయిన్‌మహిళలు మృతిచెందారని ఆదేశ విదేశాంగమంత్రిత్వ శాఖ ప్రకటించింది. రెండురైళ్ల డ్రైవర్లు ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. రవాణా మంత్రి మార్టిన్ కుప్కా మాట్లాడుతూ ప్రధాన ట్రాక్ ప్రాగ్వేనుంచి దేశంలోని తూర్పుప్రాంతానికి వెళ్లేట్రాక్‌ను మూసివేసామని, విచారణ పూర్తి అయ్యేంతవరకూ మూసివేస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది గంటల తర్వాత పాక్షికంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈరూటులో ప్రయాణీకులు వెళ్లకపోవడమే మంచిదని తెలిపారు.

రైలు ప్రమాదం జరిగిన పార్డుబైస్ కారిడార్ చెక్ రిపబ్లిక్‌కు ఎంతో కీలకమైనది. ప్రైవేటు రైలు కంపెనీ అధినేత రదిమ్ జాంకురా మాట్లాడుతూ రెగియోజెట్‌కంపెనీ మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లిస్తుందని తెలిపారు. ప్రధాని పీటర్ ఫియాలా ఈ ప్రమాదం ఒక పెద్ద విషాదమని పేర్కొంటూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

## కంగనాను చాచికొట్టిన సిఐఎస్‌ఎఫ్ కానిస్టేబుల్

**న్యూఢిల్లీ, జూన్ 6:** హిమాచల్‌లోని మండినుంచి కొత్తగా ఎన్నికైన బాలివుడ్‌నటి ఎంపి కంగనారనౌత్‌కు చేదు అనుభవం ఎదురయింది. చండీఘర్ ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కేందుకు వెళుతున్న సమయంలోనే ఎయిర్‌పోర్టు సెక్యూరిటీ కానిస్టేబుల్ ఆమెను చాచి చెంప దెబ్బకొట్టింది. రైతులను అగౌరవ పరిచిందన్న అక్కసుతో ఆమె ఈ చర్యకు పాల్పడినట్లు తేలింది.

కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ఛండీఘర్ ఎయిర్‌పోర్టుకు భద్రతా వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. కాగా కంగనపై దాడిచేసింది కుల్వీందర్‌కౌర్ అని గుర్తించారు. రైతులను కంగనా రనౌత్ అగౌరవ పరిచారని, 15 నెలల పాటు సుదీర్ఘ నిరసన తెలిపితమకు వ్యతిరేకంగా వచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దుచేయాలని, కనీస మద్దతుధరకు చట్టభద్దత కల్పించాలనిచేసిన సుదీర్ఘనిరసనను విమర్శించిందని రైతులను అగౌరవ పరిచినందుకే తానీ చర్యకు పాల్పడినట్లు కానిస్టేబుల్ కుల్వీందర్‌కౌర్ వెల్లడించింది.

సిఐఎస్‌ఎఫ్ కమాండెంట్ ఈ సంఘటనను నమోదు చేసుకున్నామని, కానిస్టేబుల్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. కాగా కంగనా అనుయాయులు కూడా అక్కడి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటనపై కంగనా ఢిల్లీకి చేరుకున్న తర్వాత మీడియా చుట్టుముట్టి ప్రశ్నించినా ఆమె స్పందించలేదు. అయితే ఆమె ఇన్‌స్టాలో మాత్రం ఒక పోస్టుపెట్టారు. పార్లమెంటుకు వెళుతున్న క్రమంలో..మండికీ పార్లమెంటు సభ్యురాలు అని శీర్షికతో పోస్టుచేసారు. అంతేకాకుండా ఒక విడియో విడుదలచేస్తూ తాను సేఫ్‌గానే ఉన్నానని, అయితే పంజాబ్‌లో ఉగ్రవాదం పెరుగుతుండటం తనకు ఆందోళన కలిగించిందన్నారు. సెక్యూరిటీ చెక్‌ఇన్‌లో ఈసంఘటన జరిగిందని, మహిళాగార్డు తాను అటుగా వెళుతున్న సమయం చూసి హటాత్తుగా వచ్చి తనను కొట్టిందని తెలిపారు. నన్ను ఎందుకు కొట్టావనిప్రశ్నించానని, అందుకు బదులుగా తాను రైతులను గౌరవిస్తానని, మీరు కించ పరిచారని చెప్పిందని కంగనా తన విడియోలో వెల్లడించారు.

తానురైతులకు సంపూర్ణ మద్దతిస్తానని, అయితే పంజాబ్‌లో పెరుగుతున్న ఉగ్రవాదమే ఆందోళనకరంగా మారుతున్నదని ఆమె అన్నారు. చండీఘర్‌మీదుగా మండికి వెళుతున్న సమయంలో రైతులు ఆమె కాన్వాయ్‌ను అడ్డుకున్నారు.

ఈ తరుణంలోనే ఆమె మీడియాకు స్పందిస్తూ వారు రైతులు కాదని, వారంతా ఉగ్ర వాదులని వ్యాఖ్యలుచేసారు. ఈ వ్యాఖ్యలపైనే ఇపుడు కానిస్టేబుల్ కుల్వీందర్ సింగ్‌కౌర్ ఆమెను చాచికొట్టిందని ఎయిర్‌పోర్టు వర్గాలు తెలిపాయి.




## ఉత్తరాఖండ్ పర్వతారోహకుల్లో తొమ్మిది మంది మృతి

**డెహ్రాడూన్, జూన్ 6:** ఉత్తరాఖండ్‌లో పర్వతారోహణకు వెళ్లిన కర్ణాటక వాసులు మొత్తం తొమ్మిది మంది చనిపోయారు. గతనెల 27వ తేదీ మొత్తం 22 మందితో ఉన్న బృందం 35 కిలోమీటర్ల మేర ఉత్తరకాశీలో ట్రెకింగ్‌కువెళ్లింది. హిమాలయన్ వ్యూ ట్రెక్కింగ్ ఏజెన్సీ వారిని తీసుకెళ్లింది. ట్రెక్కింగ్ అనంతరం వారు తిరిగి బేస్‌క్యాంప్‌కు వస్తున్న తరుణంలో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులుచెందాయి. విపరీతంగా మంచుకురియడంతో వీరు పర్వతాల్లో చిక్కుకుపోయారు. కర్ణాటకనుంచి 18 మంది, ఒకరు మహారాష్ట్రనుంచి వచ్చినవారు ఈ పర్వత మార్గంలోనే ఉండిపోయారు. ముగ్గురు స్థానిక గైడ్‌ల సాయంతో వీరంతా పర్వతారోహణకు వెళ్లినట్లు తేలింది. స్థానికంగా అందుబాటులో ఉన్న హెలికాప్టర్ల సాయంతో గాలింపు జరిపారు. ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్ ఉత్తరకాశీకి చేరి ట్రెక్కర్లను ఎయిర్‌లిఫ్ట్‌కోసం కృషిచేసింది. ఉత్తరకాశిలోని సహస్ర తాల్‌కు వీరు పర్వతారోహణకు వెళ్లారు. మొత్తం 22 మందిలో ఐదుగురుచనిపోగా మరో నలుగురుకూడా మృతి చెందినట్లు అధికారులు గుర్తించారు. మృతుల్లో ఆశా సుధాకర్, అనితా రంగప్ప, వెంకటేశ్ ప్రసాద్, వినాయక్ ముంగూర్‌వాడి, సుజాతా ముంగూర్‌వాడి, పద్మనాభ, కెపి, చిత్రా ప్రణీత్; సింధు వాకేలమ్, పద్మిని హెగ్గేలు ఉన్నారు. మొత్తం 18 మందితోపాటు నలుగురు స్థానిక గైడ్‌ల సాయంతో ఉత్తరకాశీలోని సహస్త్రతాల్ మాయాలి ట్రెక్కింగ్‌కోసం వీరంతా వెళ్లారు. 34 ఏళ్లనుంచి 71 ఏళ్లవయసువారు ఈ టీమ్‌లో ఉన్నారు. వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. దీనితో ట్రెక్కర్లు మార్గంలో చిక్కుకు పోయారని ఉత్తరకాశీ జిల్లాయంత్రాంగానికి తెలిపారు. మూడు ఐఎఫ్ హెలికాప్టర్లు గాలింపుకోసం వచ్చాయి.

కర్ణాటకప్రభుత్వం ఐఎఎస్ అధికారి విపుల్ బన్సాల్‌ను నోడల్ అధికారిగా నియమించి తక్షణ చర్యలకు ఆదేశించింది. రెవెన్యూ మంత్రి కృష్ణ బైరెగౌడ డెహ్రాడూన్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం ఐదుగు మృతదేహాలు ఉత్తరకాశీలో ఉన్నాయని, మరో నాలుగు ట్రెక్కింగ్‌రూటులో ఉన్నాయనిబైరెగౌడ తెలిపారు. బెంగళూరుకు వీరందరినీ తీసుకెళ్లే ఏర్పాట్లుచేసామన్నారు.

ప్రాణాపాయంనుంచి బయటపడి బిజాపూర్ గెస్ట్‌హౌస్‌లో ఉన్న ట్రెకర్లతో కూడా మాట్లాడామని వెనక్కి వచ్చే సమయంలోనే వాతావరణం మొత్తం అధ్వాన్నంగా మారిపోయిందని, అందువల్లనే ట్రెక్కింగ్‌రూటులో చిక్కుకుపోయామని వీరంతా మంత్రికి వివరించారు.

## ఇకపై అంతా కష్టకాలమే

### ఓటమిపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరి



**కోల్‌కతా, జూన్6:** పశ్చిమబెంగాల్‌కు చెందిన కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ కంచుకోటగా పేరొందిన బహరంపుర్ నియోజకవర్గానికి ఆయన పాతికేళ్లుగా ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కానీ, ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ నేత యూసఫ్ పఠాన్ చేతిలో 85 వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఓటమిపై స్పందించిన అధిర్ తన రాజకీయ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై రాబోయే కాలమంతా నాకు కష్టకాలమే. తీవ్ర గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటానని అనడంలో సందేహం లేదు.

ఎందుకంటే రాజకీయాల్లో తప్ప మరే ఇతర విషయాల్లో నాకు నైపుణ్యాలు లేవు. ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతో పోరాటం చేశా. కానీ, నా కుటుంబ భవిష్యత్తు కోసం ఎలాంటి ఆదాయ వనరులను ఏర్పాటుచేసుకోలేదు. రాబోయే రోజుల్లో వచ్చే కష్టాలను ఎలా అధిగమించాలో తెలియడం లేదు అని అధిర్ మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నేళ్లుగా రాష్ట్రంలో కీలక నేతగా వ్యవహరించిన అధిర్ ఓటమి అనంతరం అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాల్సి వస్తోంది. దీనిపై ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఈ ప్రాంతంలో నాకు సొంత స్థలం కూడా లేదు. ప్రస్తుతం నా కూతురు చదువు కొనసాగిస్తోంది. ఈ ప్రాంతంలోనే మరో ప్రత్యామ్నాయాన్ని వెతుక్కోవాల్సి ఉంది అని అన్నారు. ఎంపిగా వ్యవహరిస్తున్న సమయంలో తాను ఆ పదవిని వదులుకోవాలని నిర్ణయించుకున్నట్లు అధిర్ తెలిపారు. నాడు పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కోరిక మేరకే కొనసాగించానని అన్నారు. ఓటమి తర్వాత కాంగ్రెస్ నాయకుల నుంచి ఇప్పటివరకు తనకు కనీసం ఫోన్ కూడా రాలేదని పేర్కొన్నారు.

## లంచాలకూ ఇఎంఐలు!



**గాంధీనగర్, జూన్6:** గుజరాత్‌లో లంచావతారులైన కొందరు అధికారులు తమ జాలి గుండెను చూపిస్తున్నారు. బాధితులకు లంచం భారంగా మారుతుందని దయ చూపించి ఆ మొత్తాలను ఇఎంఐల రూపంలో స్వీకరిస్తున్నారట. ఈ విషయాన్ని సాక్షాత్తూ గుజరాత్ యాంటీ కరెప్షన్ బ్యూరో డిజిపి షంషేర్‌సింగ్ వెల్లడించారు. చాలా మంది బాధితులు తొలి ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లించిన తర్వాత తమ వద్దకు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన పలు కేసులను ఆయన వెల్లడించారు. ఇటీవల ఒక సిఐడి క్రైమ్ ఇన్‌స్పెక్టర్ దొంగ సొత్తు స్వాధీనం కేసులో బాధితుడి వద్ద నుంచి రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీనిని ఇన్‌స్టాల్ మెంట్లుగా విభజించి నెలకు రూ.10వేలు చెల్లించాలని సూచించారు. ఈ నెల మొదట్లో గుజరాత్ నీటి సరఫరా విభాగంలో బోర్డులో ద్వితీయ శ్రేణి అధికారి ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.1.2 లక్షల లంచం డిమాండ్ చేశారు. దానిని నెలకు రూ.30 వేలు చొప్పున మూడు ఇన్‌స్టాల్‌మెంట్లుగా చెల్లించాల్సిందిగా సూచించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ యేడాది మార్చిలో ఎస్‌జిఎస్‌టి బోగస్ బిల్లింగ్ స్కామ్‌లో అధికారులు నిందితుడి నుంచి రూ.21 లక్షల లంచాన్ని డిమాండ్ చేశారు. దీనిని నెలకు రూ.2 లక్షల చొప్పున 10 వాయిదాలు రూ.లక్ష ఒక వాయిదాలో ఇవ్వాలని కోరారు. ఈ యేడాది ఏప్రిల్ 4వ తేదీన సూరత్‌లోని ఒక ఉప సర్పంచ్, తాలూకా మెంబర్ గ్రామంలోని రైతుల నుంచి రూ.85 వేలు డిమాండ్ చేశారు. గ్రామీణుల ఆర్థిక పరిస్థితి చూసి ఆ మొత్తాన్ని మూడు ఇఎంఐలుగా చెల్లించాలని కోరారు. మరో కేసులో నలుగురు సైబర్ పోలీసులు రూ.10 లక్షల లంచాన్ని నాలుగు ఇఎంఐల్లో అడిగినట్లు ఎసిబి డిజిపి వెల్లడించారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ఇటువంటి విధానాల్లో లంచాలు స్వీకరించడం పెరిగిపోయిందని డిజిపి తెలిపారు. ఈ బాధితుల్లో వివిధ కేసుల్లో నిందితులు ఉండటంతో వారు ఇతర అధికారులకు ఫిర్యాదు చేయలేకపోతున్నారని చెప్పారు.

## అంతరిక్షంలో వెయ్యిరోజులు..

### రష్యా వ్యోమి ఓలెగ్ రికార్డు!



**మాస్కో, జూన్ 6:** అంతరిక్షంలో వెయ్యిరోజుల పాటు గడిపిన ఓ రష్యా వ్యోమగాని కొత్త రికార్డు సృష్టించారు. ఒలెగ్ కానోనెన్కో(59) 2008 నుంచి ఐదుసార్లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ప్రయాణించారు. ఒలెగ్ కొనొనెన్కో (59) 2008 నుంచి ఐదు సార్లు అంతర్జాతీయ కేంద్రానికి ప్రయాణించారు. జూన్ 4వ నాటికి ఆయన వెయ్యిరోజుల పాటు అంతరిక్షంలోనే నివసించారు. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ రోజులు అంతరిక్షంలో ఉన్నవ్యోమగామిగా ఒలెగ్ రికార్డు సృష్టించారని రష్యా అంతరిక్ష సంస్థ రోస్కాస్మోస్ ప్రకటించింది.

గత ఏడాది సెప్టెంబర్ 15 నుంచి ఆయన అక్కడే ఉంటున్నాడు. సెప్టెంబర్ 23 వరకు ఐఎస్ఎస్‌లోనే ఉంటారు. అప్పటికిఆయన 1,110 రోజులు రోదసి గడిపినట్లవుతుంది.

# నూజివీడులో రౌడీ షీటర్ల హల్ చల్ నూజివీడులో వైసిపి, టిడిపి వర్గీయుల దాడి

## - కత్తులతో ఇరు వర్గాల దాడులు - ప్రేక్షక పాత్రలో పోలీసులు



నూజివీడు, జూన్06 ప్రభాతవార్త: ఎన్నికల ఫలితాల అనంతరం ఏలూరు జిల్లా నూజివీడులో పాత కక్షలు పురి విప్పాయి. ఇద్దరూ రెండు పార్టీలకు చెందిన రౌడీ షీటర్లు గురువారం పట్టణంలో కత్తులతో ఒకరిపై మరొకరు దాడులు చేసుకున్నారు. ఈ భయానక పరిస్థితికి చుట్టుప్రక్కల ఉన్న ప్రజలు కేకలు పెడుతూ పారిపోయారు. నూజివీడు పట్టణంలో వైసీపీ కౌన్సిలర్ గిరీష్ గతంలో పలు కేసులలో నిందితుడు నూజివీడు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు అనుచరుడునని ఆయన పేరు చెప్పుకొని అనేక దందాలకు పాల్పడేవాడని ఈ క్రమంలోనే టిడిపి వర్గానికి చెందిన నూకాల కిరణ్ తో గతంలో విభేదాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే దాడి జరిగింది . పట్టణంలోని స్థానిక పెద్దగాంధీ బొమ్మ సెంటర్ లో పాతకక్షల నేపథ్యంలో కత్తులతో దాడి చేసుకున్న ఇద్దరు యువకులు నడిరోడ్డుపై పరుగులు పెట్టుకుంటూ కత్తులతో పొడుచుకున్న రౌడీ షీటర్ల ను చూసి భయాభ్రాంతులకు గురైన స్థానిక ప్రజలు, వాహనదారులు. సినిమా షూటింగ్ తరహాలో రెచ్చిపోయి అక్కడ ఉన్న ప్రజలు షాపుల మధ్యలో పరిగెత్తుతూ భయానక వాతావరణ సృష్టించారు. నూజివీడులో ఇటువంటి సంఘటనలు గతంలో ఎప్పుడు లేకపోవడంతో ఈ పరిస్థితి చూసిన ప్రజలు భయాందోళన చెందారు. వారిద్దరని పొడుచుకోకుండా అక్కడ ఉన్న స్థానికులు అడ్డుకున్నారు. అయినప్పటికీ వారు వారిని ఖాతరు చేయలేదు. ఒకరిపై మరొకరు దాడి చేసుకుంటూనే ఉన్నారు. ఆ ప్రదేశంలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ కూడా అడ్డు వచ్చినా వారు ఆగలేదు. పోలీసుల కంటి ముందే నరుక్కున్నారు. దాడిలో తీవ్ర కత్తిపోట్లకు గురైన రౌడీ షీటర్లు గిరీష్,కిరణ్ లను ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వీరులో గిరీష్ ను మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు నిలుపుదల

## - ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

## - జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా: రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును నిలుపుదల చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా నేడు ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 16వ తేదీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి అమల్లోకి వచ్చిన ఈ ప్రవర్తన నియమావళి జూన్ 4న ఓట్ల లెక్కింపు ముగిసిన తదుపరి 48 గంటల వరకు అమల్లో ఉందన్నారు. ఎన్నికల్లో వెలువడిన ఫలితాలను బట్టి రాష్ట్రంలో 25 పీసీలకు మరియు 175 ఏసీలకు నూతనంగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును నిలుపుదల చేయడం జరిగిందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును గురువారం సాయంత్రం నుండి నిలుపుదల చేసినట్లు జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన తెలిపారు.



# అటవీ ప్రాంతంలో గత వారం రోజులుగా చిరుత పులి



టీ నర్సాపురం జూన్ 5 ప్రభాతవార్త : మండలంలోని బంధం చర్ల అటవీ ప్రాంతంలో గత వారం రోజులుగా చిరుత పులి తిరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మొట్టమొదటిసారిగా బంధం చర్ల సమీపంలోని ఓ మడుగు దగ్గర పులి పాదాల అనుమానాలు ఉండటంతో అది చూసినటువంటి ప్రజలు అధికారులు తెలియపరిచారు . ఫారెస్ట్ అధికారులు స్పందించి వెంటనే ఆ ముద్రలను తీసుకొని ఏ జంతువు అని తెలుసుకోవడం కోసం ఉన్నతాధికారులు పంపించినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భవాని తెలిపారు. అయితే ప్రస్తుతం కంచన గూడెం గ్రామం సమీపంలో సోమవారం రాత్రి ఓ పొలంలో ఉన్నటువంటి గేదె దూడను చంపి తినడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీంతోఫారెస్ట్ అధికారులు గేదెదూడనుచంపిన ప్రాంతంలో సమీపంలో కెమెరాలను అమర్చారు. దీంతో బుధవారం నాడు చిరుత పులి కెమెరాకు చిక్కింది. చిరుతపులిని పట్టుకోవడం కోసం త్వరలో బోన్లు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. ఎవరు కూడా అటవీ ప్రాంతంలోకి వెళ్ళవద్దని హెచ్చరించారు.




**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Gr & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020. Andhra Pradesh

**Case No. OA.316/2024**
(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of Rules 5 of RDBI Rules, 1993.

Between:
State Bank of India, Stressed Assets Recovery Branch, Balaji Nagar, Siripuram Junction, Administrative Unit, Visakhapatnam, Rep.by it's Chief Manager ... Applicant

And :
1. Smt. Tuttagunta Nagamani, 2. Sri Tuttagunta Krishna Someswara Sharma (Died), 3. Smt. Tuttagunta Mytreyi (Wife & Legal Heir of 2nd Defendant ) ... Defendants

To,
D-3: Smt. Tuttagunta Mytreyi, W/o. Late Sri Tuttagunta Krishna Someswara Sharma, Flat No.101, Vasavi Enclave, Dr.No.19-11-22, Konduri Vari Street, Tanuku, West Godavari District - 534211, Andhra Pradesh.

SUMMONS TO THE DEFENDANT NO.3 BY THE WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA -316/2024 filed was listed before Hon'ble Presiding Officer/ Registrar on 20/06/2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, OA-316/2024 filed against you for recovery of debts of Rs.38,91,951.69 Ps (Application and copies of document enclosed) In accordance with Sub-Section (4) of the Sec 19 of the Act you the defendant are directed as under:-.

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets or other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 20-06-2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 05th June, 2024

Sd/- Signature of the Officer
Authorised to issue summons



**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA No. 436 of 2024**
Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

STATE BANK OF INDIA
And:
Smt. Sangadala Nirmala

To:
Smt. Sangadala Nirmala, W/o. Sri Kampa Ravi Prasad, D.No.8-11, Dwaraka Nagar, Road No.5, B.D. Colony, Eluru, West Godavari District - 534002.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, OA /436/2024 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 01/07/2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.36,91,061.74 Ps (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 01-07-2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 04th June, 2024

Sd/- Signature of the Officer
Authorized to issue summons


# పాలకొల్లు చరిత్రలో అద్దేపల్లి చిరస్మరణీయులు - ఎమ్మెల్యే నిమ్మల

## - రక్తదాన శిబిరం. - ఘనంగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవం



పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు చరిత్రలో అద్దేపల్లి సత్యనారాయణమూర్తి పేరు స్థిరస్థాయిగా నిలిచిపోతుందని పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు . పాలకొల్లులో శ్రీ అద్దేపల్లి వారి సత్రం ప్రాంగణంలో గురువారం సాయంత్రం ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు ప్రతినెల జరిగే అద్దేపల్లి జయంతి ఉత్సవ వేడుకల సభలో ఆయన మాట్లాడారు. ముందుగా అద్దేపల్లి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కేక్ కోసి అందరికి పంచారు సేవా కార్యక్రమంలో భాగంగా 95 వ రక్తదాన శిబిరంలో పలువురు యువకులు రక్త దానం చేశారు. పాలకొల్లు గద్దర్ అంబటి రాజు ఆలపించిన పాటలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అద్దేపల్లి దాతృత్వం గురించి ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లులో ఆనాడు ఇంటర్,డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రైస్ మిల్లును సైతం అమ్మి అవసరమైన స్థలం సమకూర్చిన విద్య దాతగా అభివర్ణించారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో మున్సిపల్ చైర్మన్ గా అద్దేపల్లి క్విట్ ఇండియా ఉద్యమానికి మద్దతుగా మున్సిపల్ తీర్మానం చేసినందున ఆయన కౌన్సిల్ ను బ్రిటిష్ పాలకులు రద్దు చేసినా ఎదురు నిలబడిన పోరాటయోధుడని ఎమ్మెల్యే నిమ్మల అభివర్ణించారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమ స్పూర్తిని ప్రజల్లో కలిగించేందుకు పాలకొల్లు పర్యటనకు వచ్చిన గాంధీజీ వంటి ఎందరో నాయకులకు బాసటగా నిలిచారన్నారు. పాలకొల్లు మొదటి శాసన సభ్యునిగా ప్రజా సేవకు అంకితమయ్యారన్నారు. అటువంటి బహుముఖ ప్రజ్ఞాశాలి అద్దేపల్లి గురించి భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతి ఉత్సవాలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరం పాటు జరుపుతున్నామని తెలిపారు . ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్గానికి చెందిన ప్రముఖులు కారుమూరి శ్రీరాములు, బోగవిల్లి నాగభూషణం,చక్కా సుభాష్, మునగాల పురుషోత్తం,మామిడి మూర్తి, మాటూరి వాసుదేవ గుప్తా, కర్పూరం వెంకటేశ్వరరావులను ఎమ్మెల్యే రామానాయుడు సత్కరించారు.సభలో చాంబర్ అధ్యక్షులు కారుమూరి వెంకట నరసింహారావు, అద్దేపల్లి మనవడు మోహన్ దాస్, రేపాక ప్రవీణ్ భాను, మద్దుల కిరణ్ గుప్తా,బుద్దా బాబు, జీవి, పెచ్చేటి బాబు,బోనం చినబాబు గారు,గాది వెంకన్న, దీప్తి అప్పారావు,ఉన్నమట్ల కపర్ది, జక్కంపూడి కుమార్, అరిమిల్లి చిన్ని,మేడిశెట్టి కేశవ,బోనం మునుసుబు, పొట్నూరి శ్రీనివాస్, వట్టం గణేష్, జగ్గు రోతు రాంబాబు, బిరుదుకోట శేఖర్, ఇంటి శ్రీరాములు, జెపి,మామిడిశెట్టి పెద్దిరాజు,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,కోడి విజయభాస్కర్, మహమ్మద్ జానీ, పాలవలస తులసిరావు, పీతల శ్రీను,ముచ్చర్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.





నర్సాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మ ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ లను కలిసి అభినందించిన మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు. ప్రభాతవార్త నరసాపురం



# గ్రంథాలయ వేసవి శిబిరాలు ముగిశాయి



నరసాపురం ప్రభాతవార్త : శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన కార్యక్రమాలు ముగిసాయి. ముగింపు దినోత్సవం శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక అల్లూరి సాంస్కృతి కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గ్రంథాలయ అధికారి కే జి ఎస్ ఎల్ కుమారి కోరారు. విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేస్తారు.





# ఎమ్మెల్యే బొలిశెట్టిని కలిసిన హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్

తాడేపల్లిగూడెం,జూన్ 6, ప్రభాతవార్త: తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ టి.జానకిరామ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందు పూలతో తయారుచేసిన స్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. వీరి వెంట ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాసులు, పి.ఎన్.ఎస్. కిరణ్,రత్నకిషోర్ లు ఉన్నారు.


# చైర్మన్ పదవికి దేశి రెడ్డి రాజీనామా

చాట్రాయి, జూన్ 6, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ పదవికి దేశి రెడ్డి రాఘవరెడ్డి రాజీనామా చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఓటమి చెందడంతో ఆయన రాజీనామాను ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కి పంపినట్లు ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడంతో రాజీనామాను సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. చాట్రాయి మండలంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీకి మెజార్టీ రావడం ఆశ్చర్యకరమని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని ఆలోచనతో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పరకాల అమలు చేసినప్పటికీ ప్రజలు తిరస్కరించడం బాధాకరమని చెప్పారు.



# కూటమి విజయోత్సవం

తాడేపల్లిగూడెం,జూన్ 6, ప్రభాతవార్త : తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో చారిత్రాత్మక విజయం సాధించిన కూటమి గురువారం విజయోత్సవం నిర్వహించుకుంది. స్థానిక జనసేన కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధించిన బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ ముగ్గురూ కలిసి కేకును కట్ చేశారు. పరస్పరం ఒకరికొకరు అభినందించుకున్నారు. బాబ్జి, తాతాజీలు బొలిశెట్టి శ్రీనివాస్ కు పుష్పగుచ్చాలు అందజేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నీతివంతమైన పాలన అందిస్తా : ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం,జూన్ 6, ప్రభాతవార్త : "నేను రూపాయి తీసుకోను, ఎవరైనా లంచం అడిగితే వెంటనే పంపించేస్తా. నీతివంతమైన పరిపాలన అందిస్తాను" అని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. స్థానిక గణేష్ నగర్ లోని జనసేన కార్యాలయంలో టిడిపి,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జిలు వలవల బాబ్జి, ఈతకోట తాతాజీలతో కలిసి గురువారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు నభూతో నభవిష్యత్తు అని ఆయన అభివర్ణించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు తన జీవితాంతం రుణపడి ఉంటానని ప్రకటించారు. మరింత బాధ్యతగా పనిచేసి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అత్యంత నీతివంతమైన పరిపాలనందిస్తానన్నారు. తాను రూపాయి తీసుకోనని, ఎవరైనా లంచం అడిగితే పంపించేస్తానని ప్రకటించారు. ఏ పని కోసమైనా ఎవరైనా లంచం అడిగితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అన్ని గ్రామాలకు మంచినీళ్లు అందిస్తానని ప్రకటించారు. సెకండ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, రోడ్లు పనులను పర్సంటేజీ కోసం పక్కన పెట్టేసారని ఆరోపించారు. తాను కొట్టుతో పోటీ పడలేదని డబ్బుతో పోటీపడ్డానని ఉద్ఘాటించారు. తాను ఉన్నంతకాలం ప్రజలకు సేవ చేసుకుంటానని ఎమ్మెల్యే బొలిశెట్టి అన్నారు. ఎన్నికల కోసం తాను ఎవరి నుంచి డబ్బులు ఆశించలేదని, ఆస్తులు అమ్ముకోవడానికి సిద్ధపడ్డారు అన్నారు. తన మిత్రుడు వలవల బాబ్జి తనకెంతో భరోసా కల్పించారన్నారు. జనసేన, టిడిపి,బిజెపి పార్టీల ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఈ ఎన్నికను వారి సొంత ఎన్నికగా భావించి ఎంతో కష్టపడి పని చేశారన్నారు. ప్రతి ఒక్కరికి తన శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తన కృతజ్ఞతలు చాటుకున్నారు. ఎల్లవేళలా ధర్మాన్ని అనుసరిస్తానన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా తక్షణమే తన తలుపు



7వ పేజీలో



గన్ని వీరాంజనేయులు తో చింతలపూడి ఎమ్మెల్యే ప్రభాతవార్త :

## ఫలితాలు ఊహించలేదు : ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ .

అత్తిలి – జూన్ 6( ప్రభాత వార్త ):వచ్చిన ఎన్నికల ఫలితాలలో వైఎస్ఆర్సిపి ఆశించినంతగా ఫలితాలను సాధించలేకపోయిందని ఆశించిన దానికన్నా భిన్నంగా జరిగిందని ఇలాంటి ఫలితాలు వస్తాయని తాము ఎప్పుడూ ఊహించలేదని దేశంలోని రాష్ట్రంలోనూ ఏ రాష్ట్రంలో లేని ప్రజలకు ఉపయోగపడే అనేక పథకాలు పెట్టడం మధ్యతరగతి దిగు మధ్యతరగతి అభివృద్ధిలో తీసుకురావడానికి అనేక పథకాలను ఇవ్వడం జరిగిందని దీన్ని అన్ని రాష్ట్రాలు కూడా అభినందించడం జరిగిందని ఇదే కాకుండా గ్రామాలలో పరిపాలన వ్యవస్థను ఎంతో నైపుణ్యంగా తీసి రావడం జరిగిందని ప్రజల వద్దకే వైద్య సేవలు తీసుకెళ్లడం జరిగిందని ఇంత అభివృద్ధి జరిగినప్పటికీ ఓటమి రావటం అనేది మమ్మల్ని ఆశ్చర్యం గురిచేస్తుందని ఎమ్మెల్సీ వంక రవీంద్ర అన్నారు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఈ కూటమికి రోల్ ప్లే చేశారని ఈ కూటమికి తాను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని కేంద్రంలో రాష్ట్ర ఎంపీలు ముఖ్య పాత్ర పోషిస్తారని రాష్ట్రం కు రావాల్సిన ప్రత్యేక హోదా విషయంలోనూ, పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ చొరవ తీసుకొని రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తణుకు శాసనసభ్యులు రాధాకృష్ణ కి నరసాపురం పార్లమెంటు సభ్యులు వర్మ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎమ్మెల్సీగా తన పూర్తి సహకారాలను అందిస్తానని అన్నారు.

### ధన్యవాదాలను తెలియజేస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్



భీమవరం: జూన్ 6ప్రభాతవార్త : జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగా ఎన్నికలు ముగింపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ధన్యవాదాలను తెలియజేస్తూ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు . ఇంతకుముందు పోలింగ్, ఇప్పుడు కౌంటింగ్ అత్యంత సజావుగా ముగిసిందన్నారు. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం హోమ్ వోటింగ్, పోస్టల్ బ్యాలెట్, ఈవిఎంల ద్వారా పోలైన ఓట్లను భీమవరంలో ఏర్పాటుచేసిన రెండు కౌంటింగ్ కేంద్రాలలో అన్ని రకాల భద్రతా చర్యల నడుమ ఎన్నికల పరిశీలకులు, ఆర్వోలు, రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, ఎక్కడా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా సాగిందన్నారు. కౌంటింగ్ ఫలితల సమాచారం కూడా ఎప్పటికప్పుడు వెల్లడించడం జరిగిందన్నారు. సాధారణ ఎన్నికల ప్రక్రియకు సహకరించిన జిల్లా ప్రజలకు, ఓటర్లకు, జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు, సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది, కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరియల్ అధికారులు, జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఇతర ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీడీఓలు, సిబ్బందికి ఎన్నికల అబ్జర్వర్లకు, జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహణకు సహకరించిన అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు, రాజకీయ పార్టీలు, సంస్థలు, మీడియాకు ప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా, పొరపాట్లకు తావులేని విధంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు కీలక భూమిక పోషించారని, వారి కృషి ఫలితమే త్వరితగతిన ఓట్ల లెక్కింపు ఫలితాలను వెల్లడించగలిగామని స్పష్టం చేశారు. జిల్లా జాయింటు కలెక్టరు, ఉండి అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగు అధికారిహోసి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, ఏపీ టూరిజం జె.డి మరియు ఆచంట నియోజకవర్గం రిటర్నింగు అధికారి వి.స్వామి నాయుడు, నరసాపురం ఆర్డీవో మరియు రిటర్నింగ్ అధికారి యం.అచ్యుత అంబరీష్, భీమవరం ఆర్డీవో మరియు రిటర్నింగ్ అధికారి కె.శ్రీనివాసులు రాజు, తణుకు మున్సిపల్ కమీషనరు మరియు రిటర్నింగ్ అధికారి బి.వెంకట రమణ, తాడేపల్లిగూడెం ఆర్డీవో మరియు రిటర్నింగ్ అధికారి కె.చెన్నయ్య, కెఆర్ సి డిప్యూటీ కలెక్టరు మరియు పాలకొల్లు రిటర్నింగు అధికారి బి.శివనారాయణ రెడ్డిలను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ ఆ ప్రకటనలో తెలిపారు.

### ఎన్డీఏ కూటమి విజయదుందుభి



నర్సాపురం జూన్ 6ప్రభాతవార్త : ఎన్డీఏ కూటమి విజయదుందుభి మ్రోగించిన సందర్భంగా నర్సాపురంలో వేంచేసి ఉన్న శ్రీ చిట్టితల్లి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి చంద్రన్న, పవనన్న చిత్ర పటాలకు పాలభిషేకం చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మరియు వనితాక్లబ్ రీజనల్ చైర్పర్సన్ డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి. జిల్లా మహిళా కమిటీ మరియు వనితా క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కు చంద్రబాబు , పవన్ రూపంలో మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ ఎన్నికల సమరంలో సైకో జగన్ ని ఇంటికి పంపించి చంద్రబాబు ని, పవన్ కి విజయాన్ని అందించి రాష్ట్ర ప్రజలు గెలిచారని ఆమె కొనియాడారు.



తెలుగు దేశం పార్టీ జంగారెడ్డిగూడెం 15 వార్డు లో విజయం సాధించిన సందర్భంగా స్వీట్ ల పంపిణి కార్యక్రమం జరిగినది ఈకార్యక్రంలో రాష్ట్ర బీసీ గౌడ సాధికార ఉపాధ్యక్షులు మిడతా పెంటయ్య గౌడ్ వార్డ్ అధ్యక్షులు నాయుడు శ్రీ ను. మరియు రాగోలు లక్ష్మి . సాంబానీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు ప్రభాతవార్త :

**DEBTS RECOVERY TRIBUNAL**
**VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA 415 of 2024**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993**

**STATE BANK OF INDIA**
**And:**
**Smt. Adari Vara Laxshmi and another**

**To:**
**D1: Smt. Adari Varalakshmi,** W/o. Nagulu, D.No.18-19-3/2, YSR Nagar, Tadepalligudem, West Godavari District.
**D2: Sri Adari Nagulu,** S/o. Appalanaidu, D.No.18-19-3/2, YSR Nagar, Tadepalligudem, West Godavari District.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, **OA /415/2024** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **09/07/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.42,67,235.91 Ps** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **09-07-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 04th June, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorized to issue summons**

## ఆరుమిల్లికి అభినందనలు



అత్తిలి – జూన్ 6 ( ప్రభాత వార్త ):సార్వత్రిక ఎన్నికలలో తణుకు నియోజకవర్గంలో భారీ మెజారిటీ తో విజయ ఢంకా మోగించిన తణుకు శాసన సభ్యులు గా ఎన్నికైన ఆరిమిల్లి రాధాకృష్ణ ని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గెలుపులో వారు అందించిన కృషికి రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

**DEBTS RECOVERY TRIBUNAL**
**VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. OA 417 of 2024**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993**

**STATE BANK OF INDIA**
**And:**
**M. Sri Narra Devi Prasad Chowdary**

**To:**
**Sri Narra Devi Prasad Chowdary,** S/o. Narasimha Rao, D.No.4-123/8, Dwaraka Nagar, B.D. Colony, Tangellamudi Village, Eluru Mandal, Eluru District.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, **OA /417/2024** was listed before Hon'ble Presiding Officer/ Registrar on **01/07/2024.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.40,62,478.81 Ps** (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.


You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **01-07-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 04th June, 2024**

**Sd/- Signature of the Officer**
**Authorized to issue summons**

## తాతాజీ కన్నుమూత

ప్రభాతవార్త నరసాపురం: తెలుగుదేశం పార్టీ నాయకునిగా స్థానిక రాజకీయ ప్రముఖుల్లో ఒకనిగా పేరుపొందిన తోట తాతాజీ గురువారం గుండె పోటుతో కన్నుమూశారు. ఆయన కుటుంబానికి పలువురు ప్రగాఢ సంతాపం తెలిపారు.




## ప్రధాన మంత్రి అవార్డులు-2023 ఎంపిక కోసం జిల్లాలో పర్యటించనున్న కేంద్ర బృందం...

### సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్...

ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా: ప్రైమ్ మినిష్టర్స్ అవార్డ్ ఫర్ ఎక్స్ లెన్స్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్స్-2023 సంబంధించి అవార్డుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈ నెలలో జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించనున్న కేంద్ర బృందానికి సమగ్ర సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో శ్రేష్టత కోసం ప్రధాన మంత్రి అవార్డులు 2023 ఎంపికలో భాగంగా జిల్లాలో పర్యటించనున్న కేంద్ర బృందం పర్యటనపై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల అమలు తీరును అధికారుల నుంచి, సంబంధిత వ్యక్తిగత లబ్దిదారుల ద్వారా సమాచారం సేకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో సంబంధిత పథకాలకు సంబంధించి సమగ్ర వివరాలను, విజయగాథలను, ఫొటోలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి అవార్డుల యొక్క ప్రధాన లక్ష్యం ప్రభుత్వ పథకాల పంపిణీలో అత్యుత్తమ ఫలితాలు



సాధించడమేనన్నారు. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి అవాస్ యోజన, హర్ గర్ జల్ యోజన, మిషన్ ఇంద్రధనుష్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన, ప్రధాన మంత్రి ఉజ్వలయోజన, పిఎం స్వానిధి, ప్రధాన మంత్రి మాతృవందనయోజన, పిఎం విశ్వకర్మయోజన, పిఎం ముద్రయోజన, ప్రధానమంత్రి పోషణయోజన, తదితర పథకాల ద్వారా క్షేత్రస్థాయిలో లబ్దిదారులకు కలిగిన ప్రయోజనాలను, ఉత్తమ అభ్యాసాలను కేంద్ర బృందం పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ సమయంలో వారికి అవసరమైన సమగ్ర సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అందుకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వారికి అందజేశారు. ఆయా పథకాలకు సంబంధించి లబ్దిదారులకు కలిగిన ప్రయోజనాలను స్పష్టతతో కూడిన విధంగా వివరించాలన్నారు. కేంద్ర బృందం పర్యటన సమయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు వారితో కలిసి వెళ్లాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పిడి కె.రవికుమార్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఇ ఎన్ వివి సత్యనారాయణ, డియంహెచ్ఓ డా. శర్మిష్ట, డిఇఓ అబ్రహం, ఎల్ డిఎం నీలాద్రి, ఐసిడిఎస్ పిడి పద్మావతి, జిల్లా పరిశ్రమల కేంద్రం జియం ఆదిశేషు, డిఎస్ఓ ఆర్ ఎస్ ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మిలేరు కాలవపై కాజువే నిర్మించి పుణ్యం కట్టుకోండి

### - అంచనాలు తయారు చేసి పంపినా మోక్షం లేదు


చాట్రాయి, జూన్ 6ప్రభాతవార్త : తమ్మిలేరు కాలువపై కాజువే నిర్మాణం కలగానే మిగిలిపోయింది. పోలవరం ఎడవల్లి మధ్యలో తమ్మినేని కాలువ అడ్డుగా ఉండగా రైతులకు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా కాజ్ వే నిర్మించాలని సుమారు ఆరు దశాబ్దాల నుంచి విజ్ఞాపనలు చేస్తున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. గత ఏడాది ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ ఈ కాలువను పరిశీలించి వెంటనే అంచనాలు తయారు చేసి పంపాలని నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. అయితే అధికారులు హటాహుటిన వచ్చి అంచనాలు తయారుచేసి పంపించి నేటికి ఏడాది దాటిపోయింది. కానీ నేటి వరకు మంజూరు కి నోచుకోకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఎన్నికల్లో ఎమ్మెల్యేలు ఎంపీలు రావడం ఈ కాలువను పరిశీలించడం కాజ్వే నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేస్తామని చెప్పటం పరిపాటిగా మారింది. అయితే ఎంపీ కోటగిరి మీద ప్రజలు ఎంతో విశ్వాసం చూపించినప్పటికీ క్రియారూపం దాల్చకపోవడంతో నిరాశతో ఉన్నారు. ఈ కాలువపై కాజ్ వే నిర్మాణం చేస్తే చాట్రాయి మండలంలో సుమారు ఐదు గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుంది. మండలంలో పోలవరం, మర్లపాలెం, సోమవరం, చాట్రాయి, పోతనపల్లి తదితర గ్రామాలకు ప్రయోజనం చేకూరటంతో పాటు రైతులు కూడా వ్యవసాయ ఉత్పత్తులు తోలుకునేందుకు ప్రయోజనం చేకూరుతుంది. అంతేకాకుండా ఇప్పుడు జిల్లా కేంద్రం ఏలూరు కావటంతో చాట్రాయి మండల ప్రజలకు ఏలూరు వెళ్లేందుకు దగ్గర దారి కింద అవుతుంది. దీనిపై ప్రస్తుత పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు పలు



ప్రయత్నాలు చేస్తున్నప్పటికి ప్రయోజనం చెకూరక పోవటంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఆరు మాసాలు ఉన్నందున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూజివీడు వచ్చిన సందర్భంగా ఇప్పటికైనా ప్రజాప్రతినులు స్పందించి నిధులు విడుదల చే చేసే విధంగా కంకణం కట్టుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో, ఈవిఎంలు, పోస్టల్ బ్యాలెట్లను గోదాములకు తరలించే కార్యక్రమం

ప్రభాతవార్త భీమవరం :జూన్ 5,2024 ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో, ఈవిఎంలు, పోస్టల్ బ్యాలెట్లను గోదాములకు తరలించే కార్యక్రమం బుధవారం చేపట్టడం జరిగింది. ఉండి, భీమవరం, తాడేపల్లిగూడెం నియోజకవర్గం సంబంధించిన ఈవీఎంలను ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుండి ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత నడుమ ఈ ప్రక్రియను ప్రారంభించారు. గురువారం విష్ణు కాలేజీ నుండి ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తణుకు నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను తరలించడం జరుగుతుంది. నరసాపురం పార్లమెంటరీ నియోజవర్గం పోస్టల్ బ్యాలెట్ తో సహా అన్ని నియోజకవర్గాల ఈవీఎంలను భీమవరంలోని జిల్లా ఈవిఎం గోదాముకు తరలించి పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు వినియోగించిన ఈవిఎం మిషన్లను వేర్వేరుగా భద్రపరచడం జరుగుతుంది. జిల్లా గోదాంలో ఈవీఎంలు అమరిక పక్రియ సుమారు నాలుగు రోజులు పడుతుంది. ఈ ప్రక్రియలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఎన్నికల సెక్షన్ పర్యవేక్షకులు చందన దుర్గాప్రసాద్, జిల్లా ఈవీఎంస్ నోడల్ అధికారి, ఇరిగేషన్ ఇంజనీర్స్, డిప్యూటీ తహసిల్దార్ మర్రాపు సన్యాసిరావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నీతివంతమైన పాలన అందిస్తా : ఎమ్మెల్యే బొలిశెట్టి

తట్టవచ్చు అన్నారు. ఎవరి మీద ఎలాంటి పెత్తనం చేయనని, అందరికీ సేవకుడిగా మాత్రమే ఉంటానని ఎమ్మెల్యే బొలిశెట్టి తెలియజేశారు. తన మీద ఎంతో నమ్మకంతో రెండోసారి టిక్కెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలవడానికి దోహదపడిన తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ కు జీవితకాలం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రకటించారు. అవినీతి పై విచారణ జరిపిస్తాం : వలవల బాబ్జి గత ఐదేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి ప్రకటించారు. టిడిఆర్ బాండ్లు కుంభకోణం, శారద గ్రంథాలయం, షాపింగ్ కాంప్లెక్స్ లు ఇలా అన్ని అవినీతి వ్యవహారాలపై విచారణ జరిపిస్తామని అన్నారు. అవినీతి సొమ్ము కక్కిస్తామని, బాధితులకు ఇప్పిస్తామని చెప్పారు. వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ ఆశయం మేరకు కూటమి ఏర్పడిందని, అది పూర్తిగా నెరవేరింది అన్నారు. ప్రజలు దుర్మార్గ పాలనను అంతమొందించారన్నారు. వై నాట్ 175 అని ప్రగల్బాలు పలికిన జగన్ ను వై నాట్ 11 కు ప్రజలు పరిమితం చేశారని వలవల బాబ్జి ఎద్దేవా చేశారు. రానున్న రోజులన్నీ మంచి రోజులేనని, తామంతా పూర్తి కాలం కలిసి ఉంటామని ప్రకటించారు. చంద్రబాబును ఎన్డీఏ కన్వీనర్ గా ప్రకటించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. నీతి, నిజాయితీ నినాదంతో తాడేపల్లిగూడెంలో ఎన్నికలకు వెళ్ళమని తాను కూడా ఊహించని మెజారిటీతో ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. అత్యధిక మెజారిటీ సాధించిన ఎమ్మెల్యేగా బొలిశెట్టి శ్రీనివాస్ నియోజకవర్గ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఇండిపెండెంట్ గా పోటీ చేసినప్పుడే కౌంటింగ్ లో చివరి రౌండ్ వరకు ఉన్న పెద్దమనిషి ఈసారి మూడో రౌండ్ కే కౌంటింగ్ నుంచి పారిపోయారన్నారు. ఆ పెద్దమనిషిని బెంగళూరులో రెస్ట్ తీసుకోమని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా ప్రతి చోటా భారీ మెజారిటీని ప్రజలు కట్టబెట్టారన్నారు. మున్సిపల్ చైర్మన్ గా బొలిశెట్టి శ్రీనివాస్ అందించిన మంచి పరిపాలన కూడా ఈ విజయానికి ఒక కారణం అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి, ఎంపీ వర్మ ల సమన్వయంతో నియోజకవర్గం మంచి అభివృద్ధి సాధిస్తుందని బాబ్జి ఆకాంక్షించారు. కేంద్రం నుంచి కూడా పెద్ద ఎత్తున నిధులు వచ్చే అవకాశం మెండుగా ఉందన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు బాగా కష్టపడ్డారని వారికి, అనూహ్యమైన తీర్పునిచ్చిన ప్రజలకు కూటమి తరుపున పాదాభివందనాలు చేస్తున్నామంటూ వలవల బాబ్జి కృతజ్ఞతలు తెలియజేశారు. పాత్రికేయ మిత్రులు అడిగింది కూడా జయప్రదంగా చేస్తామని ఆయన ప్రకటించారు.

**నవ శకానికి నాంది : ఈతకోట తాతాజీ**

బొలిశెట్టి విజయంతో మంచి శకానికి నాంది పలికామని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ పేర్కొన్నారు. అవినీతి మీద పోరాడిన తమకు ప్రజలు అండగా నిలబడి నీతిమంతుడైన బొలిశెట్టిని ఎంతో ఆప్యాయతతో దీవించారన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో చరిత్రలో నిలిచిపోయే భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. ప్రజల ఆశలు నెరవేర్చే విధంగా ఎమ్మెల్యే బొలిశెట్టికి తాను, వలవల బాబ్జి కూడా అండదండలుగా ఉంటామని ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నలుగురు సామాన్య కార్యకర్తలకు టిక్కెట్లు ఇచ్చిందని, ఆ నలుగురు కూడా ఎంపీలుగా గెలిచారన్నారు. వారిలో మన నరసాపురం నుంచి గెలిచిన భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కూడా ఒక సామాన్య కార్యకర్త అని ఈతకోట తాతాజీ తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో జనసేన,టిడిపి, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి....

### కలెక్టరేట్ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్....



ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా: ప్రపంచ పర్యావరణ దినోత్సవను పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్ ఆవరణలో బుధవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణలో ఎంతగానో దోహదపడే మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం కింద(యంజిఎన్ఆర్ఈజిఎస్) డ్వామా ఆధ్వర్యంలో 4,500 ఎకరాల్లో పండ్ల మొక్కలు పెంచాలని నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా 3 వేల ఎకరాలను గుర్తించి అంచనాలు తయారు చేశారన్నారు. ప్రహరిగోడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, సంస్థల్లో పండ్ల మొక్కలు పెంపకానికి ప్రతి మండలంలో విద్యాసంస్థలు గుర్తించి అంచనాలు తయారుచేయడం జరిగిందన్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా పంచాయితీ, ప్రభుత్వ భూముల్లో మొక్కలు పెంపకానికి 45 ఎకరాలు గుర్తించామన్నారు. రోడ్ల వెంబడి, కాల్వగట్ల వెంబడి 75 కి.మీ మేర మొక్కలు పెంపకానికి చర్యలు తీసుకున్నామన్నారు. పాడి పశువులు కలిగిన రైతులకు గడ్డిపెంపకానికి 225 ఎకరాలు గుర్తించామన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి ఎ. రాము, కలెక్టరేట్ ఏవో కె. కాశీవిశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# 'సత్యభామ' లాంటి మూవీ ఇప్పటి వరకు చేయలేదు




**రెండు** దశాబ్దాల కెరీర్‌లో స్టార్ హీరోలకు జంటగా ఎన్నో సక్సెస్ ఫుల్ సినిమాలు చేసింది స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్. సౌత్ ఇండస్ట్రీతో పాటు హిందీలోనూ నటించి పేరు తెచ్చుకుంది. 60 సినిమాల్లో వైవిధ్యమైన క్యారెక్టర్స్‌తో నటించి 'క్వీన్ ఆఫ్ మాసెస్'గా ప్రేక్షకుల అభిమానం పొందిన కాజల్, ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ లాంటి కెరీర్‌ను మొదలుపెట్టింది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో 'సత్యభామ'గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్‌తో పాటు తన కెరీర్ విశేషాలు తెలిపింది కాజల్ అగర్వాల్. సత్యభామ మూవీ నా పర్సనల్ లైఫ్‌తోనూ రిలేట్ చేసుకోవచ్చు. ఈ చిత్రంలో నా క్యారెక్టర్ లా నిజ జీవితంలో నేనూ సమాజంలో ఏదైనా జరిగితే స్పందిస్తూంటా. నేను ఇప్పటి వరకు ఎన్నో క్యారెక్టర్స్ చేశాను గానీ సత్యభామ సినిమా లాంటి ఎమోషనల్ మూవీ చేయడం ఇదే తొలిసారి. నన్ను చాలాకాలం టాలీవుడ్ చందమామ అని పిలిచేవారు. ఇప్పుడు సత్యభామ అని పిలిచినా సంతోషిస్తాను. నాకు రెండూ కావాలి. చందమామ బ్యూటిఫుల్ నేమ్. సత్యభామ పవర్‌ఫుల్ నేమ్. శశికిరణ్ మంచి డైరెక్టర్. ఆయన సినిమాలు చూశాను. ఈ సినిమాకు డైరెక్షన్ ఎందుకు చేయడం లేదని శశిని అడిగాను. ఆయన తను ఈ మూవీకి స్క్రీన్‌ప్లే ఇస్తూ ప్రెజెంటర్‌గా ఉంటున్నానని చెప్పారు. మనం ఎప్పుడూ ఒకే పనిచేయనక్కర్లేదు. దర్శకుడు సుమన్ చిక్కాల ఫస్ట్ టైమ్ డైరెక్షన్ చేస్తున్నా. ఎంతో కన్విక్షన్‌తో వర్క్ చేశారు. ఆయనకు చాలా క్లారిటీ ఉంది. తను అనుకున్న స్క్రిప్ట్ అనుకున్నట్లు రూపొందించాడు. సుమన్ చిక్కాలతో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. గతంలో జిల్లా సినిమాలో పోలీస్ గెటప్‌లో కనిపించా. యూత్, బెట్టింగ్‌తో పాటు ఓ రిలీజియన్ గురించి సత్యభామలో కీ పాయింట్స్ ఉంటాయి. అయితే ఏ మతానికి పాజిటివ్‌గా నెగిటివ్‌గా ఏదీ చెప్పడం లేదు. జస్ట్ ఆ అంశం కథలో ఉంటుందిఅంతే. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్‌పాకాల తన బెస్ట్ ఎఫర్ట్స్ సత్యభామ కోసం పెట్టాడు. మాఇద్దరికీ రాక్ మ్యూజిక్ అంటే ఇష్టం. మేము ఆ పాటల గురించి, మ్యూజిక్ గురించి మాట్లాడుకునే వాళ్లం. నేను నా వ్యక్తిగతమైన లైఫ్‌ను కెరీర్‌ను బ్యాలెన్స్ చేసు కుంటున్నాను. ఇదికష్టమైన పనే, కానీ నటన అంటే ఫ్యాషన్ కాబట్టి కష్టమైనా ఇష్టంగా చేసుకుంటూ వస్తున్నా అన్నారు. పెళ్లయ్యాక ఒక హీరోయిన్ కెరీర్ ఎందుకు మారాలో అర్థం కాదు. అందరికీ పర్సనల్ లైఫ్ ఉంది. అలాగే హీరోయిన్స్‌కు కూడా. గతంలో పెళ్లయ్యాక హీరోయిన్స్‌కు అవకాశాలు తగ్గాయేమో కానీ, ఇప్పుడు ట్రెండ్ మారింది. పెళ్లయ్యాక ఎంతో మంది హీరోయిన్స్ అంతకుముందు కంటే బిజీగా సినిమాలు చేస్తున్నారు. భారతీయుడు 2 సినిమా రిలీజ్‌కోసం ఎగ్జైటెడ్‌గా వెయిట్ చేస్తున్నాం. భారతీయుడు 3లో నా క్యారెక్టర్ ఉంటుంది. ఈ సినిమా లో నేను చాలా కొత్త గా డిఫరెంట్ రోల్ లో కనిపిస్తా. వైవిధ్యమైన మూవీస్ చేస్తూ నటిగా మంచి పేరు తెచ్చుకోవాలని ఉంది. అన్నారు.

# 'మహారాజ' గ్రాండ్ రిలీజ్

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ ప్రెస్టీజియస్ 50వ మైల్‌స్టోన్ మూవీ 'మహారాజ' రిలీజ్‌కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ఫ్యాషన్ స్టూడియోస్, ది రూట్‌బ్యానర్స్‌పై సుధన్‌సుందరం, జగదీష్, పళనిసామి ప్రతిష్మాత్మకంగా నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్‌ఫుల్‌రోల్‌లో నటించారు. విజయ్‌సేతుపతికి ఇది 50వ సినిమా కావడంతో మెమరబుల్ హిట్ అందించడం కోసం దర్శకుడు చాలా కేర్ తీసుకున్నాడు. నిర్మాతలు ఈ ప్రాజెక్ట్ హ్యూజ్ బడ్జెట్‌తో లావిష్‌గా నిర్మించారు. ఈ సినిమా జూన్14న థియేట్రికల్ రిలీజ్‌కి సిద్ధమౌతున్న నేపథ్యంలో తెలుగు ప్రమోషన్స్ కూడా మొదలయ్యాయి. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీ తెలుగు రాష్ట్రాల రైట్స్‌ని దక్కించుకుంది. ఎన్‌విఆర్ సినిమా ఏపీ, తెలంగాణలలో 'మహారాజ'ని మ్యాసివ్‌గా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. విజయ్ సేతుపతి తన 'లక్ష్మి'ని వెతికే ఒక ఆర్డినరీ బార్బన్‌గా చూపించిన ఈ మూవీ ట్రైలర్‌ను ఇటీవల మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చివర్లో, విజయ్‌ని ఎదుర్కొనేందుకు అనురాగ్ కశ్యప్ రివిల్ కావడం ఎక్స యిట్మెంట్ పెంచింది. ట్రైలర్‌కి గ్రాండ్ రిసెప్షన్ రావడంతో సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ అయ్యింది. మహారాజాలో మమతా మోహన్ దాస్, భారతీరాజా, నటరాజన్ సుబ్రమణ్యం, సింగంపులి కల్కి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ దినేష్ పురుషోత్తమన్, మ్యూజిక్ బి అజనీస్‌లోకనాథ్, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్. నటీనటులు: విజయ్‌సేతుపతి, అనురాగ్‌కశ్యప్, మమతామోహన్ దాస్, నట్టి (నటరాజ్), భారతీరాజా, అభిరామి, సింగంపులి. అరుల్దాస్, మునిష్కాంత్, వినోద్‌సాగర్, బాయ్స్ మణికందన్, కల్కి, సచన నమిదాస్. టెక్నికల్ సిబ్బంది: రచన అండ్ దర్శకత్వం: నితిలన్ స్వామినాథన్, నిర్మాతలు: సుధన్‌సుందరం, జగదీష్‌పళనిసామి, అసోసియేట్ ప్రొడ్యూసర్: కమల్ నయన్, డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: దినేస్ పురుషోత్తమన్, తెలుగు రిలీజ్: ఎన్‌విఆర్ సినిమాస్, మ్యూజిక్: బి అజనీష్‌లోక్‌నాథ్, ఎడిటర్: ఫిలోమిన్‌రాజ్, ప్రొడక్షన్ డిజైనర్: వి.సెల్వకుమార్, స్టంట్ డైరెక్టర్: అన్లఅరసు, డైలాగ్స్: నితిలన్ సామినాథన్, రామ్ మురళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ.కుమార్, తెలుగు డబ్బింగ్: పోస్టప్రో వసంత్, సౌండ్ డిజైన్: అరుణ్‌ఎస్ మణి(ఒలిసౌండ్ ల్యాబ్స్), సౌండ్ మిక్సింగ్: ఎమ్.ఆర్ రాజకృష్ణన్ (ఆర్.కె. స్టూడియోస్), కాస్ట్యూమ్ డిజైనర్: దినోష్ మనోహరన్, మేకప్ ఆర్టిస్ట్: ఎఆర్ అబ్దుల్ రజాక్, రజాక్, కాస్ట్యూమర్: ఎస్.పళని, కలరిస్ట్: సురేష్‌రవి, స్టిల్స్: ఆకాష్ బాలాజీ, సబ్‌టైటిల్స్: ప్రదీప్ కెవిజయన్, స్టోరీబోరింగ్: స్టోరీబోర్డ్ చంద్రన్, విఎఫ్ఎక్స్: పిక్సెల్ లైట్ స్టూడియో, డిఐ: మంగోపోస్ట్, పబ్లిసిటీ డిజైనర్:చంద్రు (తండోరా), పిఆర్వో (తమళం): సురేష్‌చంద్ర, రేఖడివన్, పీఆర్వో (తెలుగు): వంశీ–శేఖర్, మార్కెటింగ్ టీమ్ (తెలుగు): ఫస్ట్ షో, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: కె.శక్తివేల్, సుసికామరాజ్ తదితరులు.



# ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'రక్షణ' మూవీ

హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం 'రక్షణ. పాయల్ రాజ్‌పుత్ మెయిన్ లీడ్‌గా నటించిన ఈ చిత్రం జూన్ 7న విడుదల కాబోతోంది. ఇప్పటికే రక్షణ టీచర్, ట్రైలర్‌లు ఆడియెన్స్ ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ విశేషాలను పంచుకునేందుకు దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ మీడియా ముందుకు వచ్చారు. ఆయన చెప్పిన చిత్ర విశేషాలివే..



రక్షణ సినిమా మొత్తం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఉంటుంది. బాధితుల కోసం పోరాడే పాత్ర, వారిని రక్షించే క్యారెక్టర్ కాబట్టే సినిమాకు రక్షణ అనే టైటిల్ పెట్టాం. దాని కంటే ముందు రక్షక్ అని తెలంగాణ పోలీసు వాహనాల పేర్లను కూడా అనుకున్నాం. చివరకు రక్షణ టైటిల్‌ను ఫిక్స్ చేశాం. పూర్తిగా రియలిస్టిక్ అప్రోచ్‌లో సినిమా ఉంటుంది. కథ రాస్తున్నప్పుడు ఎవ్వరినీ దృష్టిలో పెట్టుకోలేదు. అలా క్యారెక్టర్ అనుకుని కథను రాసుకుంటూ వచ్చాను. పోలీస్ పాత్రకు తగ్గ ఫిజిక్ ఉండాలని అనుకున్నారు. ఆ టైంలో ఆర్ఎక్స్ 100 వచ్చింది. ఆమెకు ఈ పాత్ర బాగుంటుందని అనుకున్నాం. అప్రోచ్ అయ్యాం. ఆమెకు కథ బాగానచ్చింది. అలా సినిమా స్టార్ట్‌అయింది. ఈ సినిమా షూటింగ్ మొత్తం 57 రోజులు జరిగింది. అందులో పాయల్‌గారిది 47రోజుల పాటు జరిగింది. అగ్రిమెంట్ ప్రకారం ఆమె ప్రమోషన్స్‌కి రావాలి. ప్రమోషన్స్‌కి వచ్చాక బ్యాలెన్స్ అమౌంట్ ఆరు లక్షలు ఇస్తామని చెప్పారు. ఈ మూవీని ప్రమోట్ చేయాల్సింది కానీ వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు.

# లవ్, మౌళి అందరికీ కొత్త అనుభూతి


-హీరో నవదీప్

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్ 2.0గా కనిపించబోతున్న చిత్రం 'లవ్, మౌళి. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన చిత్రానికి ఎస్.ఎస్.రాజమౌళి శిష్యుడు అవనీంద్ర దర్శకుడు. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచగా నైనా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్ అడ్డాగా మారిన సిస్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెన్సార్ నుండి 'ఏ' సర్టిఫికెట్‌ను సొంత చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని జూన్ 7న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను హీరో నవదీప్ మీడియాతో పంచుకున్నాడు. ఆ విశేషాలివి.. నా కెరీర్ ప్రారంభమైనప్పుడు మంచి జెట్‌స్పీడ్‌కు వెళ్లింది. వరుసగా చేసుకుంటూ వెళ్లాను. ఆ తరువాత అన్ని తరహా పాత్రలు చేశాను. ఇప్పుడు జనాలు నా గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకున్నాను. ఈ సినిమా షూటింగ్ మొత్తం మేఘాలయాలోని చిరపుంజీలో చేయడం పెద్ద సాహసం అని చెప్పాలి. ఎన్నో వ్యయప్రయాసాలతో షూటింగ్ చేశాం.ఎప్పుడూ వర్షం పడే ఆ ప్లేస్‌లో సినిమా మీద ఫ్యాషన్‌తో చిత్రీకరణ చేశాం. సరదాగా హీరో రానాకు కథ చెప్పాను. కథ బాగుందని చెప్పి ఈ సినిమా రానా అఘోరాగా ఒక ముఖ్యపాత్రను చేశారు. ఇది రెగ్యులర్ లవ్‌స్టోరీ కాదు. ఈ సినిమా అందరికి కొత్త అనుభూతినిస్తుంది. ఈ సినిమా ఏ విషయంలో కూడా రొటిన్‌గా వుండదు. ఈ సినిమా చూస్తున్న ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా కోసంనేను, దర్శకుడు సింక్ వుండి ప్రిపేర్ అయ్యాం. నేను ఏ సినిమా చేసినా ఆ పాత్రకు తగ్గట్టు ప్రిపేర్ అయ్యేవాడిని ఈ సినిమా విజయం నా సెకండ్ ఇన్సింగ్స్ స్టార్ట్ అవుతుందని అనుకుంటున్నాను.

ఈ సినిమాలో నేపథ్యం సంగీతం హైలెట్ అని చెప్పాలి. సన్నివేశానికి ఎలివెట్ చేసే విధంగా చాలా మంచి పాటలతోపాటు నేపథ్యం సంగీతం ఇచ్చాడు. సినిమాకు నేపథ్యసంగీతం ప్రాణం పోసింది. హీరోయిన్ పాత్ర కోసం చాలామందిని చూసి పంకూరిని సెలక్ట్ చేశాం. చిత్రం క్యారెక్టర్‌కు ఆ అమ్మాయి బాగా కుదిరింది.

నా రియల్ లైఫ్‌లో ఎన్నో ప్రేమ కథలున్నాయి. 23 ఏళ్లనుండి రకరకాల మనుషులను ప్రేమించాను. పర్సనల్‌గా కూడా ఈ సినిమా కథ నాకు ఎంతో కనెక్ట్ అయింది. న్యూసెన్స్ 2తో వెబ్‌సిరిస్‌తోపాటు తమిళంలో నిత్యమీనన్‌తో ఒక సినిమా చేస్తున్నాను. దోంతోపాటు మరికొన్ని వెబ్‌సిరిస్ రీలీజ్‌కు సిద్ధంగా వున్నాయి.

# లస్ట్‌కోసం కాదు.. లవ్‌కోసం చేసిన సినిమా

'లవ్, మౌళి విభిన్నమైన వైవిధ్యమైన చిత్రానికి ఎస్.ఎస్.రాజమౌళి శిష్యుడు అవనీంద్ర దర్శకుడు. ఇప్పటికే ఈసినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్స్ కంటెంట్ సినిమాపై ఆసక్తి పెంచగా, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్‌కి అడ్డాగా మారిన సిస్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల సింగిల్ కట్‌లేకుండా సెన్సార్‌ను పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెన్సార్ నుండి 'ఏ' సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్7న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర విశేషాలను దర్శకుడు అవనీంద్ర మీడియాతో పంచుకున్నారు.

**వైజాగ్‌లో లవ్, మౌళి ప్రీమియర్స్‌కు ఎలాంటి స్పందన వచ్చింది?** ఇటీవల వైజాగ్‌లో 'లవ్, మౌళి' ప్రత్యేక షో వేయడం జరిగింది. ఈ సోకు ట్రిమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా వాళ్లకు షో వేస్తే.. అందరూ బాగుందనే అంటారు. బాగున్నదనే అంటారు బాలేదని ఎవరు చెప్పలేదు. కీరవాణి బ్రదర్ కాంచీగారు ఏమున్నా ఉన్నది ఉన్నట్లుగా చెబుతారు. అలాంటివారి ఓపెనియన్‌ని నేను బాగా నమ్ముతాను.

**విడుదలకు మూడురోజుల ముందే ప్రివ్యూ వేయడం రిస్క్ అనిపించిలేదా?** వైజాగ్‌లో ప్రివ్యూ వేయడానికి కూడా ముందు ఆలోచించాం. టాక్ బయటికి వెళ్లి పోతుందేమో అని అనుకుని కూడా టెస్ట్ చేద్దామని అనుకున్నాం. **ఈ కథలో నచ్చే ఎలిమెంట్స్ ఏమిటి?** ఈ కథలో అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. కొంతమంది లొకేషన్స్, కొంతమంది హీరోయిన్ క్యారెక్టరైజేషన్.. ఇలా ప్రతి ఒక్కరూ కనెక్ట్ అయ్యారు. ముఖ్యంగా అమ్మాయిలు ఈ సినిమాకు బాగా కనెక్ట్ అయ్యారు. **ఇంతబోల్డ్ కథతోనే మీరు దర్శకుడికి పరిచయం కావడానికి కారణం ఏమిటి?**

ఈ కథ అనుకున్నప్పుడు నేను 'ఆర్ఆర్ఆర్' రైటింగ్‌లో ఉన్నాను. నేను ఆ సినిమాకు అసోసియేట్ రైటర్‌ని. **హీరో నవదీప్ కోసమే ఆ కథ తయారు చేశారా?** కథ రాస్తున్నప్పుడు మనం ఎవరినో ఒకరిని ఉహించుకుంటూ రాయాలి. ఈ కథకి అలా ఊహించుకోవడం చాలా కష్టం. **మార్కెట్ ఈక్వేషన్స్ పట్టించుకోలేదా?** అయితే మార్కెట్ అవి ఇవీ ప్రాబ్లమ్స్ ఉంటాయని అంతా అన్నారు. కానీ ఫస్ట్ సినిమా, ఈ ఒక్క కథని నిజాయితీగా చేద్దాంఅని ఫిక్సయ్యా. రిజల్ట్‌తో



సంబంధం లేదు. 10ఏళ్ల తర్వాత వెనకినతిరిగి చూసుకున్నా ఫస్ట్ సినిమా నిజాయితీ చేశానని


సమంత నయా లుక్

# 'హరోం హర' యాక్షన్‌తో పాటు హై ఎమోషన్స్ ఎంటర్‌టైనర్

హీరో సుధీర్‌బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీసుబ్రహ్మణేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్స్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి టీజర్, ట్రైలర్ ట్రిమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ హైప్‌క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోంహర గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ విలేకరులసమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు.

**ఇప్పటివరకు చాలా లవ్‌స్టోరీస్ చేశారు కదా. హరోం హరలాంటి యాక్షన్ సినిమా చేయడం ఎలా అనిపించింది?**
ఇన్నిరోజులు చేసిన మూవీస్‌లో ఇలాంటి క్రైండ్ అఫ్ కలర్ రాలేదు. ఆర్ఎక్స్ 100లో కూడా రా రస్టిక్ కలర్ వుంటుంది. అయితే ఇంత హార్డ్ కోర్ యాక్షన్ డ్రివైన్ వున్న మూవీ చేయడం ఇదే ఫస్ట్ టైం. ఇదే నా స్ట్రెంత్. హరోంహరలో యాక్షన్‌తో పాటు కోర్ మోషన్స్ ఉంటాయి. ఎమోషనల్ మ్యూజిక్ చేయడానికి కూడా స్కోప్ దొరికింది. మంచి విజువల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చాలా సెక్యూలర్ జోనర్ ఇది. సౌండ్‌పంచ్ ఆడియన్స్‌కి మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.

**ఈ కథ మీ దగ్గరికి రావడానికి కారణం?**
డైరెక్టర్ జ్ఞానసాగర్ ద్వారక సేహరి టైం నుంచి పరిచయం. నా మీద కోర్ లెవెల్ ట్రస్ట్ పెట్టారు. మీ మధ్య మంచి వేవ్ లెంత్ కుదిరింది.

**ఈ సినిమాకి మీరు చేసిన రీసెర్స్. ఎక్స్పరిమెంట్ ఏమిటి?**
1989లో జరిగేకథ. ఇప్పుడున్న యూత్‌కు అప్పుడున్న ఓ జీవితాన్ని ప్రజెంట్ చేస్తున్నారు డైరెక్టర్. ఆ రెట్రో కల్చర్‌ని ఇన్ కార్పరేట్ చేస్తూ మూసీ అటెంప్ట్ ఇందులో చేశాం. డిఫినెట్లీ ఇది రఫ్ జాబ్. అయితే నాకు మొదటి నుంచి ఛాలెంజ్ ఇష్టం. దీన్ని కూడా ఒక ఛాలెంజ్ తీసుకొని చేశాను. నాకు రెట్రో జోనర్‌ఇష్టం. ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేశారు. సినిమా మేము అనుకున్నట్లు వచ్చింది. సుధీర్‌బాబు, డైరెక్టర్, అందరూ చాలా హ్యాపీగావున్నారు. ఇందులో విజువల్ చాలా గ్రాండ్‌గా వుంటుంది. విజువల్‌కి తగ్గట్టే మ్యూజిక్ కూడా చాలా గ్రాండియర్‌గా చేయడం జరిగింది. సౌండ్ డిజైన్ అద్భుతంగా వుంటుంది.

**ఇందులో మీకు ఛాలెంజ్‌గా అనిపించిన ఎలిమెంట్ ఏమిటి?**
కొత్తగా మ్యాసీవ్‌గా చేయాలని ముందే డిసైడ్ అయ్యాం. సౌత్ ఇండియన్ నాటు కలర్‌ని స్టయిలీష్ డ్రివెన్‌గా పట్టుకెళ్లడం ఛాలెంజింగ్‌గా అనిపించింది. ఇందులో హెవీ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు ఎమోషన్స్ కూడా వున్నాయి. అది కూడా అగ్రెసివ్‌గా వుంటుంది. ఈ రెండిటి మధ్య ట్రానిషన్ చూపించడం ఛాలెంజింగ్‌గా అనిపించింది.

**ఇప్పటివరకూ విడుదలైన పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కనులెందుకో లాంటి మరో మెలోడీ ఇందులో వుందా?**
నెక్ట్స్ రాబోతున్నసాంగ్స్ ఎమోషన్స్‌తో లింక్ అప్ అయ్యేసాంగ్స్. అందులో ఎమోషన్స్ ఎక్కువగా వుంటుంది. ఇందులో చాలా మంచి ఎమోషనల్ సాంగ్ వుంది. అందులో సబ్జెక్ట్ వుంటుంది. సినిమా రిలీజ్ తర్వాత ఆ పాట లాంచ్‌వుం టుంది. హరోంహర పాట కళ్యాణ్ చక్రవర్తి అద్భుతంగా రాశారు. అలాంటి నారిని విడిచే పాట రాబోతోంది.



**మ్యూజిక్ చేయడం ఎలా అనిపించింది?**
సుధీర్‌బాబు డైనమిక్‌యాక్టింగ్, ప్రజెన్స్, డైరెక్టర్ విజువల్‌గాఅద్భుతంగా హ్యాండిల్ చేసిన విధానం ఇన్ని ఫ్యాక్టర్స్ నాకు హెల్ప్ అవ్వడం వలనే నా నుంచి మ్యూజి కాలిటీ ఆర్గానిక్‌గా ట్రిగర్ అయ్యిందని నమ్ముతాను. ఈమూవీలో ప్రి క్యారెక్టరైజేష్‌కి ఒక స్పెషిఫిక్ థీమ్‌లాడెవలప్‌చేసుకున్నాం.

**హరోం హర నిర్మాతల సపోర్ట్ గురించి?**
ఈ మూవీ మొత్తంలో ప్రొడ్యూసర్స్ కోర్ ఫ్రీడమ్ ఇచ్చారు. డైరెక్టర్ ఎలా అయితే నామీద నమ్మకం పెట్టారో అలాంటి నమ్మ కం నిర్మాతల నుంచి వచ్చింది.

# 'ధూం ధాం' లిరికల్ సాంగ్ మస్త్ జోష్

చేతన్ కృష్ణ, హెబ్బాపటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయికుమార్, వెన్నెలకిషోర్, పృధ్వీరాజ్, గోపరాజురమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడ్ ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయికిశోర్‌మచ్చా రూపొందిస్తున్నారు. గోపీమోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'ధూం ధాం' సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ 'మల్లెపూల టాక్సీ..' రిలీజ్ చేశారు. మల్లెపూల టాక్సీ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్యశాస్త్రి లిరిక్స్ అందించగా, గోపీసుందర్ క్యాచీ బీట్‌తో కంపోజ్ చేశారు. గాయని మంగ్లీ ఈ పాటను ఎనర్జిటిక్‌గా పాడటమే కాదు లిరికల్ వీడియోలో స్టెప్స్‌వేసి ఆకట్టుకుంది. పెళ్లి నేపథ్యంగా ఈ పాటను కలర్‌ఫుల్‌గా పిక్సరైజ్ చేశారు. 'నూటొక్క జిల్లాల అందగాడే మా ఇంటి పిల్లకు నచ్చినాడే. ఎన్నెలో ముంచిన చందురుడు మా పిల్లకోసమే పుట్టినాడే .. బుగ్గచుక్క పెట్టుకున్న అందాల చందాల బంతిరెక్క ఎరికోరి సరైనోడినే ఎంచుకున్నాదే ఎంచక్కా .. పెండ్లిపిల్ల, పిల్లగాడి జోడి అదిరెనే .. ఈ ఇద్దరి జంట చూసినోళ్ల కళ్లు చెదిరెనే.. నువ్వుమల్లెపూల టాక్సీ తేరే మల్లేశా.. పిల్లదాన్ని అత్తింటికి తీసుకపోరా మల్లేశా..' అంటూ సాగుతుందీ పాట. నటీనటులు – చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్, సాయికుమార్, వెన్నెలకిషోర్, పృధ్వీరాజ్, గోపరాజురమణ, శివన్నారాయణ, బెనర్జీ, సాయిశ్రీనివాస్, ప్రవీణ్, నవీన్‌నేని, గిరిధర్, భద్రమ్ తదితరులు. టెక్నికల్ టీమ్ డైలాగ్స్– ప్రవీణ్‌వర్మ, కొరియోగ్రఫీ – విజయ్‌బిన్ని, భాను, లిరిక్స్ – సరస్వతీపుత్ర రామజోగయ్యశాస్త్రి, ఫైట్స్ – రియల్‌సతీష్, పబ్లిసిటీ డిజైనర్స్ – అనిల్, భాను, ఆర్ట్‌డైరెక్టర్ – రఘు కులకర్ణి, ఎడిటింగ్ – అమర్‌రెడ్డి కుదుమల, మ్యూజిక్ – గోపీసుందర్, స్టోరీ స్క్రీన్‌ప్లే – గోపీమోహన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ – శివకుమార్, పీఆర్ఓ – జీఎస్‌కే మీడియా, ప్రొడ్యూసర్ – ఎంఎస్ రామ్‌కుమార్, డైరెక్టర్ – సాయికిశోర్ మచ్చా తదితరులు.



# కార్టూన్‌తో అంతర్జాతీయ అవార్డు



సమాజంలో అసమానతలను ప్రశ్నించాలి. చాలా అంశాల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందని గుర్తించిందామె. దానికి పేజీల కొద్దీ వ్యాసాలు, గొంతు చించుకుని చెప్పే ఉపన్యాసాలు సరిపోవు. మెదళ్లలో ఆలోచనపుట్టించాలి అనుకుంది. అందుకు రుచిత తనేజా ఎంచుకున్న మార్గం. కార్టూన్! అదిఆమెకు గుర్తింపున్ కాదు.. తాజాగా అంతర్జాతీయ పురస్కారన్నీ తెచ్చిపెట్టింది. 2014 దేశరాజకీయాలపై తమ అసహనాన్ని కొందరు సోషల్‌మీడియాలో వ్యక్తం చేశారు. విద్యార్థులని కూడా చూడకుండా వాళ్లందరినీ అరెస్ట్ చేయడం మొదలు పెట్టారు. దానిపై తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాలి అనుకుంది. రుచిత. అప్పుడు తనకొచ్చిన ఆలోచన కార్టూన్. అలా ఫేస్‌బుక్‌లో 'శానిటరీ పానెల్స్' ప్రారంభమైంది. రుచితది బెంగళూరు. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి మాస్ మీడియా అండ్ కమ్యూనికేషన్‌లో డిగ్రీ పూర్తిచేసింది. గ్రీన్ పీస్ ఇండియా, మొజిల్లా ఫౌండేషన్‌ల్లో సోషల్ మీడియాఆఫీసర్‌గా పనిచేసింది. డాక్యుమెంటరీ ఫిల్మ్‌మేకర్ అవ్వడం తన లక్ష్యం కానీ ఇలా అనుకోకుండా కార్టూనిస్ట్ అయ్యింది. తాజా అంశాలు, లింగవివక్ష, మానవహక్కులు మహిళల సమస్యలపైనే తన బొమ్మలుంటాయి. చిన్న బొమ్మలు.. సూటిగా తాకేలా ఉండే తక్కువ నిడివి కామెంట్ రుచిత ప్రత్యేకత. సరదాగా తన అభిప్రాయా లను పంచుకోవాలని ప్రారంభించినా కొద్దికాలంలోనే అభిమానులను సంపాదించుకుంది. చట్టాలు, పథకాలు, రాజకీయ నిర్ణయాలు, అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలేవైనా ధైర్యంగా తను చెప్పాలనుకున్నది చెప్పేస్తుంది. ఈ క్రమంలో రేప్, చంపేస్తామన్న బెదిరింపులనీ ఎదుర్కొంది రుచిత. అయినా భయపడకుండా కొనసాగుతూ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ల్లో అభిమానులను సంపాదించుకుంది. దేశంలోని ప్రముఖ రాజకీయ కార్టూనిస్టుల్లో ఒకరిగా నిలిచింది. ఆ ప్రతిభకు గుర్తింపుగానే తాజాగా కోఫీ అన్నన్ కరేజ్ ఇన్ కార్టూనింగ్ అవార్డ్ దక్కింది. హాంకాంగ్‌కి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ జుంజీతో కలిసి రుచిత దీన్ని అందుకుంది. సమస్యలైనా, అవగాహనైనా ప్రజల మనసుల్లోకి నేరుగా చేరాలి అనుకునేదాన్ని. అందుకు నేను ఎంచుకున్న మాధ్యమం కార్టూన్. ఎవరేమన్నా నా భావాలను ధైర్యంగా పంచుకుంటూ వచ్చా. కానీ అంతర్జాతీయ అవార్డు అందుకున్నా అంటే నమ్మలేకపోయా. కానీ దీనికి నువ్వు అర్హురాలివి అని అంతా అంటోంటే చాలా ఆనందంగా ఉంది అంటోంది రుచిత.

# కాళ్లతో కారు నడిపిస్తూ..




చేతికి చిన్న గాయమైతేనే హమ్మో, హుష్షో అనుకుంటాం. పనులన్నీ వాయిదా వేస్తాం. కానీ రెండు చేతుల్లేకపోయినా, కాళ్లతోనే . జిలుమోల్ మారియట్ థామస్ కాళ్లతో చక్రాలు తిప్పుతూ కారు డ్రైవ్ చేస్తున్నారు. పుట్టుకతో వచ్చిన వైకల్యాన్ని సవాల్ చేసి, సాధ్యంకానిది లేదని నిరూపించారు. తమలాంటి వాళ్లకి మార్గదర్శకులయ్యారు.

**లైసెన్స్ కోసం ఆరేళ్ల పోరాటం...** జిలుమోల్ మారియట్ థామస్‌ది కేరళలోని ఇడుక్కి. రెండు చేతుల్లేకుండా పుట్టి కూతురి వైకల్యం చూసి ఆమె తల్లిదండ్రులు ఎంతో బాధపడ్డారు. దాన్నుంచి కోలుకుని ఆమెను ఎంతో ప్రేమగా పెంచుకుంటూ వచ్చారు. అయినా జిలుమోల్‌పై విధి చిన్నచూపు చూసింది. తనకు ఏడేళ్లప్పుడు తల్లిదండ్రులు ఓ ప్రమాదంలో చనిపోయారు. జిలుమోల్ ఒంటరిగా మిగిలింది. ఆడపిల్ల, అందులోనూ రెండు చేతుల్లేవు. దీంతో ఎవరూ దగ్గరకు తీయలేదు. అప్పుడే ఓ డాక్టరు ముందుకొచ్చి ఆమె సంరక్షణ బాధ్యత తీసుకున్నారు. ఓవైపు చదువుకుంటూనే తన పనులన్నింటికీ కాళ్లనే ఉపయోగించడం నేర్చుకుంది. జిలుమోల్. ఎవరిపైనా ఆధారపడకుండా సాధనతో స్వతంత్రంగా జీవించడమెలాగో నేర్చుకుంది.

**కలతీరేలా...** చిన్నప్పటి నుంచి ఎవరైనా కారు నడుపుతుంటే నాకూ నడపాలనిపించేది. నా కలను చెబితే అందరూ నవ్వేవారు. నీవల్ల కాదనేవారు. ఎవరెన్ని విమర్శలు చేసినా పట్టించుకోకుండా నా ప్రయత్నాలు మొదలుపెట్టా. మాకు దగ్గరలోని డ్రైవింగ్ స్కూల్‌కెళ్లి, కారు నడపడం నేర్పమని అడిగా. నా మాటలెవరూ నమ్మలేదు. చివరకు నా పట్టుదల చూసి శిక్షకుడు జోపన్ ఒప్పుకొన్నారు. అలాగే నా గురించి తెలిసిన వీఐ ఇన్నోవేషన్స్ అనే సంస్థ నిర్వాహకులు మారుతి సెలెరియో కారుకు స్టీరింగ్, గేరు, బ్రేక్స్‌ని కాళ్లతో డ్రైవ్ చేయడానికివీలుగా మార్పులు చేసి అందించారు. అలా శిక్షణ మొదలుపెట్టానంటుంది జిలుమోల్.

**అభ్యంతరంతో...** మొదట కాళ్లతో స్టీరింగ్ తిప్పడం జిలుమోల్‌కు కష్టంగా ఉండేది. సాధనతో మూడు నెలలకు గేరు మార్చడం, వాయిస్ కమాండ్స్‌తో



ఇండికేటర్లు, వైపర్లు, లైట్లు వంటివి ఆపరేట్ చేస్తూ వేగంగా కారు నడపడం నేర్చుకుంది. లైసెన్సు కోసం ఇడుక్కి జిల్లా ఆర్టీవో ఆఫీసుకెళ్లింది. అర్హతలేదని థామస్‌ను తిప్పి పంపించేశారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా అదే మాట. దాంతో లైసెన్స్ ఇప్పించమని కేరళ హైకోర్టులో ఈమె పిటిషన్ వేసింది. కోర్టు జోక్యం చేసుకొని ఆర్టీవో అధికారుల సమక్షంలో జిలుమోల్‌కు డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించింది. అప్పుడు కూడా అభ్యంతరం చెప్పారు. ఈసారి రాష్ట్ర వికలాంగుల కమిషన్ ఫిర్యాదు చేశా. ఈ విభాగం ఆర్టీవోను సంప్రదించింది. ఆరేళ్ల పాటు ఆర్టీవో ఆఫీసు చుట్టూ తిరుగుతూనే ఉన్నా. నా పోరాటానికి ఈ మధ్యే ఫలితం దక్కింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేతులమీదుగా లైసెన్సు అందుకున్నా. కాళ్లతో కారు నడిపి లైసెన్సు తీసుకున్న తొలి ఆసియా మహిళగా నిలిచానంటున్న జిలుమోల్‌కు బాల్యం నుంచి చిత్రకళపై ఆసక్తి. కాళ్లతోనే పలు రకాల చిత్రలేఖనాలకు ప్రాణం పోస్తూ, ఎమ్ఎఫ్‌పిఎ అసోసియేషన్‌లో సభ్యురాలైంది. గ్రాఫిక్ డిజైనింగ్‌లో శిక్షణ పొంది యానిమేషన్ కెరియర్‌లో అడుగుపెట్టిన 33 ఏళ్ల జిలుమోల్ ఎందరికో స్ఫూర్తిదాయకం.

# జీవ గడియారం ఎక్కువ



ఏ ఇంట్లోనైనా మహిళలే త్వరగా లేచి పనులు చక్కబెడుతుంటారు. ఎందుకంటే, స్త్రీలు మగవారి కంటే తొందరగా నిద్ర నుంచి మేల్కొంటారట. వాళ్ల జీవ గడియారం ఎక్కువగా తూర్పు టైమ్ జోన్ ప్రకారం ఉంటుంది. అందుకే వాళ్లు త్వరగా నిద్ర లేచి, త్వరగా నిద్రపోతారట. పైగా ఆడ వాళ్లకు మగవారి కంటే 20 నిమిషాల ఎక్కువ నిద్ర అవసరమవుతుందట.

**చెలి చిట్కా**

వయసునుబట్టి పేస్‌ప్యాక్ ఉపయోగించడం అలవాటు చేసుకోండి. తలారా స్నానం చేయడానికి ముందుగ అయిల్‌బాగా మసాజ్ చేసుకోవాలి. లేదా నిమ్మరసం పెరుగు శనగపిండి కలిపి శరీరానికి మర్ధన చేసి స్నానం చేయండి.

# పోషకాల అవిసెలు..

చాక్లెట్లు నుంచి ఓట్‌మీల్ వరకు అన్ని రకాల ఆహారపదార్థాల్లో అవిసెలు కనిపిస్తున్నాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లూ, లిగ్నన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే వీటిని, మహిళలు రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల, హృదయ సంబంధిత, రుతుక్రమ, క్యాన్సర్‌లకు సంబంధించిన వ్యాధులనుతగ్గిస్తాయని టొరంటో విశ్వవిద్యాలయం చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది.



◆ అవిసెలు మహిళల్లో వచ్చే రొమ్ముక్యాన్సర్, పెద్దపేగు క్యాన్సర్లు రాకుండా నివారిస్తాయని కెనడా న్యూట్రిషన్ కౌన్సిల్ పేర్కొంది. వీటిల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు క్యాన్సర్ కణతుల్ని పెరగకుండా నియంత్రిస్తాయి. యుక్తవయసు వారిలో క్యాన్సర్ వచ్చిన వారుంటే రోజూ ఆహారంలో అవిసెలను తీసుకోవడంవల్ల వీటిలో ఉండే లిగ్నన్లు క్యాన్సర్ కణాలతో పోరాడి, వృద్ధి చెందకుండా కాపాడతాయి.

◆ రుతుక్రమం ఆగిన మహిళలల్లోనే హృద్రోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువున్నాయని తెలిసింది. ఇందుకోసం కొంతమంది మహిళలకు సంవత్సర కాలంపాటు రోజూ నాలుగు చెంచాల అవిసెగింజలు ఇచ్చారు. వీటిలో ఉండే లిగ్నన్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించడమే కాకుండి, రక్తనాళాల్లో కొవ్వు పేరుకోకుండా కాపాడాయి. అంతేకాదు రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయని తేలింది. టైఫ్-2 డయాబెటిస్ మెరుగుపడింది.

◆ ప్రసవానంతరం లేదా నెలసరి ఆగిన మహిళల్లో అరికాళ్లూ, చేతులూ మంట పెడుతుంటాయి. పరిశోధనలో భాగంగా కొంతమంది మహిళలకు రోజూ రెండు చెంచాల అవిసెలు, తృణధాన్యాలను పెరుగు, సలాడ్లు, జ్యూస్‌ల్లో కలిపి ఇచ్చారట. వారం రోజుల్లోనే 57 శాతానికి అరికాళ్ల మంటలు తగ్గినట్లు వారు గమనించారు.

# బరువు తగ్గించే మూంగ్‌దాల్ చీలా !


అధిక బరువును తగ్గించుకోవడం కోసం అమ్మాయిలు పడేపాట్లు అన్నీ ఇన్నీ కావు కదా! అయితే, ఈసారి మీ బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ మూంగ్‌దాల్ చీలానూ చేర్చుకుని చూడండి. బరువు ఇట్టే తగ్గుతారు. ఇదేంటో కొత్తరకం వంటకం అనుకుంటున్నారా? అదేనండీ సింపుల్‌గా



చెప్పాలంటే పెసరట్టు. అందు కోసం పెసర పప్పును నానబెట్టి అందులో మిరప కాయ, జీలకర్ర, రుచికి తగినంత ఉప్పు, పసుపు, కొత్తిమీర, అన్నింటినీ వేసి మిక్సీ పట్టండి. దాన్లో కొంచెం నీళ్లను కలిపి అట్టులా వేసు కుంటే సరి ఇందులోని ప్రొటీన్ మెటబాలిజాన్ని మెరుగుపరచడమే కాకుండా ఆకలినీ అదుపులో ఉంచు తుంది. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ కావడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయులూ అదుపులో ఉంటాయి. పెసర్లలోని ఫైబర్ పొట్టనిండిన భావనను కలిగించి ఎక్కువ ఆహారం తీసుకోకుండానూ సాయపడుతుంది. తద్వారా బరువు వేగంగా తగ్గుతాం! మరి మీకూ కావాలా? ఈ మూంగ్‌దాల్ చీలా!

# మచ్చలు, ముడతలు పోవలంటే..


మహిళలు ముఖ సౌందర్యాన్ని తగ్గించే సమస్యల్లో ముడతలు, పిగ్మెంటేషన్ ప్రధానమైనవి. ముడతలతో వయసు పైబడిన వారిలా కనిపిస్తే.. పిగ్మెంటేషన్ మచ్చలతో ముఖమంతా అంద విహీనంగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో బాదం పప్పును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఈ సమస్యలను అధిగమించవచ్చని చెబుతున్నారు నిపుణులు.



**చర్మ సమస్యలకు చెక్!....** క్యాలరీలు తక్కువగా ఉండే బాదం పప్పును చాలామంది బరువు తగ్గించుకోవడానికి స్నాక్స్‌గా వినియోగిస్తారు. ఇందులోని విటమిన్-ఇతో పాటు మోనో అన్‌శ్యాచురేటెడ్ కొవ్వుల కారణంగా వీటిని నిత్య తీసుకునే మహిళల్లో గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తక్కువని అధ్యయనాల్లో తేలింది. ఇలా ఎన్నో ప్రయోజనాలున్న బాదం పప్పుతో మహిళల్లో ముఖం పైన ముడతలు, పిగ్మెంటేషన్ మచ్చలు కూడా మాయమవుతాయని చెబుతున్నారు నిపుణులు.

**ఈ.. అదే కారణం...** బాదంలో విటమిన్6ఇ, అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులతో పాటు పలు పోషక పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి మెనోపాజ్ దశలో మహిళల ముఖంపైన ఏర్పడే ముడతలు, పిగెనమంటేషన్ సమస్యల తీవ్రతను తగ్గించచేస్తాయి అంటున్నారు చర్మసౌందర్య నిపుణులు.

**అందుకే ఇవి డైట్‌లో ఉండాల్సిందే !..** ప్రతిరోజూ బాదం పప్పులు తినడం వల్ల మహిళల ముఖంపై ముడతలు తగ్గడమే కాకుండా చర్మంపు రంగులో కూడా మార్పులొస్తాయి. బాదం పప్పుల్లో విటమిన్6ఇ అధికంగా ఉంటుంది. వీటితో పాటు అత్యవసర ప్యాటీ ఆమ్లాలు, పాలీఫినాల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. మహిలలు తమ చర్మం ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు ఈ పోషకాలు ఎంతగానో సహకరిస్తాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని మహిళలు, ముఖ్యంగా మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు తమ రోజువారీ డైట్‌లో బాదం పప్పులను చేర్చుకోవడం ఎంతో ముఖ్యం అని వారు సూచిస్తున్నారు.



# రుచికరమైన పండ్ల పిండ్లు



నెలవారీ పచారీ సరకులు రాసేటప్పుడు సాధారణంగా మన జాబితాలో బియ్యప్పిండి, గోధుమపిండి, సెనగపిండి.. ఇవి ఉంటాయి కదా! ఇక నుంచి వీటితోపాటు.. అనాసపిండి, స్ట్రాబెర్రీపిండి, పనసపిండి వంటి పండ్ల పిండ్లు కూడా తోడుకావొచ్చు. పండ్లతో పిండి ఏంటా అని ఆలోచిస్తున్నారా? ఇది నిజమే. బేకింగ్ చేయాలన్నా, కొన్ని రకాల పిండి వంటలు చేయాలన్నా.. మనకి మైదా ఠక్కున గుర్తొస్తుంది. కానీ ఈ మైదాలో పీచు ఉండదు. పైగా కార్బొహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. దాంతో ఆరోగ్యానికి ఎంత మాత్రం మంచిది కాదని తేలిపోయింది. దాని మోతాదుని తగ్గించుకొనేందుకు, ప్రత్యామ్నాయంగా మార్కెట్లో మనకి పండ్లతో తయారుచేసిన పనసపిండి, అరటిపిండి వంటి పండ్ల, పొడులు దొరుకుతున్నాయి. వీటిని గోధుమపిండివంటి వాటితో కలిపి వాడటం వల్ల అదనపు పోషకాలూ అందుతాయి. రుచీ పెరుగుతుంది.



**పనసపిండి: ..** దీనిని చపాతీ పిండిలోకి, కూరల్లోకి, సూపుల్లోకి వేసుకోవచ్చు. పీచుతో పాటు ప్రొటీన్‌ని సమృద్ధిగా అందిస్తుంది రుచి కూడా పెరుగుతుంది.

**నేరేడు పిండి :** సీజన్‌లో తప్ప మళ్లీ కనిపించని ఈ పండు పిండి రూపంలో రావడం మన అదృష్టమే. ఆంటీ ఆక్సిడెంట్లు నిండుగా ఉండే ఈ పిండి స్మూథీల్లో వాడుకోవచ్చు. దీనికుండే చక్కని రంగు కావాలనుకుంటే స్వీట్లలో కూడా వాడుకోవచ్చు.



**ఖర్జూరం :** వంటల్లో పంచదార వాడకుండా ప్రత్యామ్నాయంగా ఈ పిండిని వాడుకోవచ్చు. స్వీట్ల తయారీలో, బేకింగ్‌లో వడతారు.



**అనాసపిండి :** కేకులు, పుడ్డింగులు, మిఠాయిల తయారీలో ఈ పిండిని వాడుకోవచ్చు. అద్భుతమైన రుచి.. మనసు దోచే పరిమళం రెండూ వంటకాలకి తోడవుతాయి.

**దానిమ్మ:** కూరలకి పుల్లటి రుచి కావాలనుకున్నప్పుడు, చాట్‌మసాలాకి ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు.

బేకింగ్, సూపులకు మంచి రుచి ఇవ్వడానికి ఇది ఉపయోగపడుతుంది. **ఆరెంజ్, స్ట్రాబెర్రీ**





**మామిడి** పొడులను కూడా బేకింగ్‌లో రుచి కోసం వాడుతుంటారు.

# ఆషాఢమాసం ప్రాముఖ్యత



ఆషాడం దక్షిణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్యుడు దక్షిణ దిశగా సంచరిస్తూ కర్కాటక రాశిలోకి ప్రవేశిస్తాడు. దీనిని కర్కాటక సంక్రాంతి అని పిలుస్తారు. ఇది ఉత్తరాయణం తర్వాత సరిగ్గా ఆరు నెలల తర్వాత జరుగుతుంది.

దక్షిణాయన సమయంలో భక్తులు సప్తమాతృక శక్తి దేవిని, భైరవ స్వామిని, నరసింహ స్వామిని మహిషాసురుడిని పూజిస్తారు. చాతుర్మాస్య నాలుగు నెలల పవిత్రకాలం, ఆషాడ మాసంలో శయన ఏకాదశినాడు ప్రారంభమవుతుంది. శయనీ ఏకాదశి, మొదటి ఏకాదశి అని పిలుస్తారు. ఆషాడ మాసంలోని శుక్ల పక్షంలోని పదకొండవ చంద్రరోజునాడు జరుపుకుంటారు వర్షాకాలం ప్రారంభం కావడంతో ప్రకృతికి కొత్త జీవం పోసి రైతులు వరి, ధాన్యం పండిస్తారు. ఇది ఆషాఢ మాసం యొక్క ప్రధాన విశిష్టత. నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో రైతులు మట్టి పండుగలో పాల్గొని ఒకరిపై ఒకరు బురద చల్లుకుంటూ రుతుపవనాలకు స్వాగతం పలికారు. ప్రజలు ఒకరికొకరు దహీ చియురా (పెరుగుతో కొట్టిన అన్నం) పంచుకోవడంతో పండుగ ముగుస్తుంది. ఇది అశుభకరమైన మాసం అని నమ్ముతారు. వివాహాలు, గృహప్రవేశం వంటి పవిత్రమైన సందర్భాలు నిర్వహించ బడవు. కొత్తగా పెళ్లయిన జంటలు కలిసి ఉండేందుకు వీలులేదు. ఆషాఢమాసంలో గర్భందాల్చితే ఎండాకాలంలోనే ఆడపిల్ల పుడుతుందని దీని వెనుక శాస్త్రీయ కారణం ఉంది. కాబట్టి వేడి కారణంగా బిడ్డ మరియు తల్లి ఆరోగ్య సమస్యలకు గురవుతారు. ఆషాడ మాసం తర్వాత వచ్చే శ్రావణ మాసంలో దంపతులు మళ్లీ ఒక్కటవుతారు. బాలికలు మరియు మహిళలు తమ అరచేతులు మరియు పాదాలకు మెహందీని పూస్తారు. దీని వెనుక ఉన్న సిద్ధాంతం ఏమిటంటే, వాతావరణ మార్పు చర్మంపై ప్రభావం చూపుతుంది మరియు చర్మ

ఆధ్యాత్మికం

# కారులో చిన్నారులకు హాయిగా..



కారులో దూర ప్రయాణం చేయాల్సి ఉంటుంది. కొంతసేపు సరదాగా గడిపినా.. ఆ తర్వాత అలసిపోయి పిల్లలు నెమ్మదిగా నిద్రలోకి జారుకుంటారు. కనుకు వేసేలోపే మెడనొప్పి అంటూ పెద్దవాళ్ల బడి వెతుక్కుంటారు. ఇలా ఎంతో దూరం ప్రయాణించలేరు. సరదాగా సాగాల్సిన టూర్ అనారోగ్యాలతో పూర్తవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఈ దిండ్లు ఉండాల్సిందే. సీట్‌బెల్ట్‌లా.. కారు సీటు బెల్ట్‌కు ఈ దిండును తొడిగే వీలుంటుంది. లేదా స్ట్రాప్‌తో అటాచ్ చేయుచ్చు. పిల్లలు కూర్చున్న వెంటనే దిండు తొడిగిన బెల్ట్ వేస్తే చాలు. కదలకుండా ఉంచడమే కాదు. మెత్తగానూ అనిపించే ఈ దిండు తల్లి వద్ద ఉన్న అనుభూతిని అందిస్తుంది. ఎటువంటి అసౌకర్యం లేకుండా చిన్నారులు హాయిగా నిద్రలోకి జారుకుంటారు. వీటిలో కొన్ని చిన్నారులకు భుజం నుంచి పొట్ట చుట్టూతా వచ్చేలా పొడవుగా ఉండే రకాలున్నాయి. రకరకాల జంతువుల బొమ్మల ఆకారాల్లోనూ, ఆకర్షణీయమైన రంగుల్లోనూ ఇవి లభ్యమవుతున్నాయి. అలాగే మరికొన్ని మెడ వరకు మాత్రమే వచ్చేలా అర్ధచంద్రాకారంలో తలకు మాత్రం సపోర్ట్ ఇస్తాయి.






## టి 20 వరల్డ్ కప్‌లో హిట్ మ్యాన్ రికార్డులు

### అంతర్జాతీయ క్రికెట్‌లో ఏకైక ప్లేయర్‌గా రోహిత్

**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్‌లో భాగంగా ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ పలు రికార్డులు బద్దలు కొట్టాడు. 600 సిక్సులు కొట్టిన మొనగాడిగా, టీ 20 ప్రపంచ కప్ ప్రారంభం నుండి అన్ని ఎడిషన్లలో ఆడిన ఏకైక ఆటగాడిగా, కెప్టెన్‌గా జట్టుకు అత్యధిక విజయాలు అందించిన నాయకుడిగా పలు రికార్డులు కొల్లగొట్టాడు. ఐర్లాండ్‌పై రోహిత్ 140.54 స్ట్రైక్ రేట్‌తో 37 బంతుల్లో 52 పరుగులు చేశాడు. అందులో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు ఉన్నాయి. ఈ మూడు సిక్సర్లతో 600 క్లబ్‌లో చేరాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 600 సిక్సర్లు బాదిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో క్రిస్ గేల్ 553 సిక్స్‌లు, షాహిద్ అఫ్రిది 553 సిక్స్‌లు, బ్రెండన్ మెకల్లమ్ 478 సిక్స్‌లు, మార్టిన్ గఫ్టిల్ 398 సిక్స్‌లతో తర్వాత స్థానాల్లో వరుసగా ఉన్నారు. ఇక 2007లో ప్రారంభమైన టీ 20 వరల్డ్ కప్ తొలి ఎడిషన్ మొదలు ఇప్పటి వరకూ జరిగిన, ప్రస్తుతం జరగుతున్న 9వ ఎడిషన్ వరకూ అన్నింటిలో ఆడిన ఏకైక ఆటగాడిగా రోహిత్ చరిత్రకెక్కాడు. ధోని సారథ్యంలో 2007లో ప్రపంచ కప్ నెగ్గిన భారత్ జట్టులో ఈ హిట్ మ్యాన్ సభ్యుడు. ఇక ఐర్లాండ్‌పై విజయంతో టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ మరో రికార్డు సాధించాడు. ధోనీని వెనక్కి నెట్టి టీ20ల్లో భారత్ జట్టుకు అత్యధిక విజయాలు అందించిన నాయకునిగా తన పేరు లిఖించుకున్నాడు. మొత్తం 55 మ్యాచ్‌ల్లో 43 మ్యాచ్‌ల్లో విజయాలు సాధించాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబార్ ఆజమ్ 81 మ్యాచ్‌లకు 46 మ్యాచ్‌లతో తొలి స్థానంలో, ఉగాండా కెప్టెన్ బ్రయన్ మాజాబా 57 మ్యాచ్‌ల్లో 44 మ్యాచ్‌లతో రెండో స్థానంలో, ఇంగ్లండ్ కెప్టెన్ ఇయాన్ మెర్గాన్ 71 మ్యాచ్‌ల్లో 44 మ్యాచ్‌లతో మూడో స్థానంలో ఉండగా, రోహిత్ శర్మ నాల్గవ స్థానంలో నిలిచాడు.

# టి 20 ఫస్ట్ మ్యాచ్‌ల్లో భారత్ హవా

### మొత్తం 9 ఎడిషన్లలో 7 సార్లూ విజేతే

### ఒక్కసారి మాత్రమే విశ్వ విజేతగా భారత్

### ఈ సారి ఛాంపియన్ పట్టుదలతో రోహిత్ టీమ్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌కు 17 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకూ 8 ఎడిషన్లు పూర్తయ్యాయి. ప్రస్తుతం 9వ ఎడిషన్ కొనసాగుతోంది. పూర్తయిన 8 ఎడిషన్లలో భారత్ ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. రెండోసారి వరల్డ్ కప్‌ను మళ్లీ సాధించుకో లేకపోయింది. అయితే ప్రస్తుత టీ 20లో భారత్‌ను విశ్వ విజేతగా నిలపాలని రోహిత్ నాయకత్వంలోని భారత్ టీమ్ గట్టి పట్టుదలతో ఉంది. ఇక ఇప్పటి వరకూ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలు ప్రారంభమైనప్పటి నుండీ 8 ఎడిషన్లలో టీమిండియా తన మొదటి మ్యాచ్‌ల్లో ఓటమి కంటే అత్యధిక పర్యాయాలు విజయాలతోనే ప్రారంభమయ్యాయి. టీ 20 వరల్డ్ కప్ టోర్నీ 2007లో మొదటి ఎడిషన్‌తో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌లు దక్షిణాఫ్రికాలో జరిగాయి. మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో ఆడిన టీమిండియా తొలి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌ను ఎదుర్కోనాల్సి ఉన్నా, వర్షం కారణంగా ఇది జరగ లేదు. ఇక టీ 20 ప్రపంచ కప్ 2వ ఎడిషన్ ఇంగ్లాండ్‌లో జరిగింది. ఇందులో భారత్ తన తొలి మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో ఆడింది. ఈ మ్యాచ్‌లో భారత్ 25 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రస్తుత టీమిండియా జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రమే రెండో ఎడిషన్ పస్ట్ మ్యాచ్‌లో ఆడాడు. దీన్ని ప్రారంభించిన రోహిత్ 23 బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఇక 2010లో జరిగిన 3వ ఎడిషన్‌కు వెస్టిండీస్ ఆతిథ్యం ఇచ్చింది. అప్పుడు గ్రూప్ సిలో ఉన్న భారత్ ఆఫ్ఘనిస్థాన్‌తో ఫస్ట్ మ్యాచ్ ఆడింది. బ్యాటిగ్ చేసిన ఆఫ్ఘాన్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 115 పరుగులు చేసింది. 116 పరుగుల ఛేదన లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ మరో 31 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. 2012లో శ్రీలంక వేదికగా జరిగిన 4వ వరల్డ్ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్ ఆఫ్ఘనిస్థాన్‌తో తలపడింది. విరాట్ కోహ్లీ హాఫ్ సెంచరీతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ పట్టిన ఆఫ్ఘాన్ 136 పరుగులు మాత్రమే చేయడంతో అప్పుడు కూడా భారత్ 23 పరుగుల తేడాతో గెలుపొందింది. 39 బంతుల్లో 50 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. 2014లో జరిగిన 5వ ఎడిషన్‌లో భారత్ మొదటి మ్యాచ్ పాకిస్థాన్‌తో తలపడింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 20 ఓవర్లలో 130 పరుగులు చేసింది. లక్ష్యాన్ని ఛేదనలో భారత్ 9 బంతులు మిగిలి ఉండగానే7 వికెట్ల తేడాతో గెలుపొందింది. కోహ్లీ 32 బంతుల్లో 36 పరుగులు, ఓపెనర్ రోహిత్ శర్మ 21 బంతుల్లోన 24 పరుగులు చేశాడు. ఇక 2016లో 6వ ఎడిషన్‌లో నాగపూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 47 పరుగుల తేడాతో భారత్ ఘోరంగా ఓడింది. తొలుత న్యూజిలాండ్ 20 ఓవర్లలో 126పరుగులు చేసిగా, భారత్ 79 పరుగులకు మించి స్కోర్ చేయలేక పోయింది. ఓపెనర్ రోహిత్ కేవలం5 పరుగులు, కోహ్లీ23 పరుగులతో ఔట్‌తో ఇద్దరూ విఫలమయ్యారు. 2021లో 7వ ఎడిషన్ తొలి మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్ మళ్లీ తలపడ్డాయి. అయితే ఈ సారి పాకిస్థాన్ చేతిలో ఓటమిపా లైంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. ఓపెనింగ్ జోడీ బాబర్ ఆజం. మహ్మద్ రిజ్వాన్‌ల 152 పరుగుల భాగస్వామ్యంతో పాక్ 10 వికెట్ల తేడాతో గెలిచింది. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా జరిగిన 2022 వరల్డ్‌కప్ 8వ ఎడిషన్‌లో కూడా దాయాది పాకిస్థాన్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడింది. పాక్ నిర్దేశించిన 160 పరుగుల లక్ష్యానినకోహ్లీ 82 పరుగుల ఇన్నింగ్స్‌తో భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ప్రస్తుత 9వ ఎడిషన్‌లో న్యూయార్క్ వేదికగా ఐర్లాండ్‌పై జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. ఐర్లాండ్ నిర్దేశించిన స్వల్ప 97 పరుగుల లక్ష్యాన్ని భారత్ 2 వికెట్లు కోల్పోయి 12.2 ఓవర్లలో సునాయాసంగా ఛేదించింది. రోహిత్ 52 పరుగులు, రిషబ్ పంత్ 36 పరుగులు చేశారు.

## పసికూన ఉగాండా తొలి విజయం

### 77 రన్స్‌కే కుప్పకూలిన పపువా న్యూ గినియా



**ఢిల్లీ:** క్రికెట్‌లో పసికూన, దక్షిణాఫ్రికా దేశానికి చెందిన ఉగాండ ప్రపంచ కప్ టోర్నీ, 9వ ఎడిషన్‌లో తమ తొలి విజయాన్ని నమోదు చేసింది. టీ 20 వరల్డ్ కప్-2024లో భాగంగా గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలో పపువా న్యూ గినియాతో గురువారం జరిగిన మ్యాచ్‌లో ఉగాండ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న ఉగాండ 19.1 ఓవర్లలో పపువా న్యూ గినియాని 77 పరుగులకే కుప్పకూల్చింది. ఉగాండ బౌలర్లు మూకుమ్మడిగా దాడి చేసి పపువా న్యూ గినియా జట్టు ప్లేయర్ల బ్యాటింగ్ లైనప్‌ను మడత పెట్టారు. ఈ నేపథ్యంలో 43 ఏళ్ల స్పిన్నర్ ఫ్రాంక్‌న్సుబుగా పపువా న్యూ గినియా టీమ్ పాలిట సింహ స్వప్నమయ్యాడు. ఫ్రాంక్ 4 ఓవర్లలో కేవలం 4 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. ఫ్రాంక్ స్పెల్‌లో 2 మెయిడిన్ ఓవర్లు ఉండటం విశేషం. ఫ్రాంక్‌తో పాటు, అల్పేశ్ (4-1-17-2), జుమా మియాగి (4-0-10-2), కోస్మాస్ క్యేవుటా (3.1-0-17-2), కెప్టెన్ మసాబా (4-0-17-1) కూడా అద్భుతంగా బౌలింగ్ చేశారు. పపువా న్యూ గినియా ఇన్నింగ్స్‌లో కేవలం ముగ్గురు మాత్రమే రెండంకెల స్కోర్ చేయగలిగారు. వీరిలో హిరి హిరి 15 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఉగాండ 26 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి దారుణ పరాజయాన్ని మూటగట్టుకునేలా కనిపించింది అయితే రియాజత్ అలీ షా 33 పరుగులు, జుమా మియాగి 13 పరుగులతో బాధ్యతాయుతంగా బ్యాటింగ్ చేసి ఉగాండను గెలిపించారు. వీరిద్దరూ ఓ మోస్తరుగా రాణించడంతో ఉగాండ 18.2 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. రియాజత్, మియాగి మినహా ఉగాండ ఇన్నింగ్స్‌లో ఎవరూ రెండంకెల స్కోర్ చేయ లేదు. పపువా న్యూ గినియా బౌలర్లలో అలెయ్ నావ్ (4-0-16-2), నార్మన్ పనువా (4-0-19-2), చాడ్ సోపర్ (4-0-13-1), అస్సద్ వలా (2-0-10-1) పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, వికెట్లు తీసి ఉగాండను ఇబ్బంది పెట్టారు. కాగా మ్యాచ్ అనంతరం ఉగాండ ఆటగాళ్ల సంబురాలు అంబరాన్ని అంటాయి. ఉగాండ ఆటగాళ్లు, అభిమానులు తమ తొలి విజయాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. అభిమానుల కేరింతలు, డ్యాన్స్‌లతో ప్రావిడెన్స్ స్టేడియం హోరెత్తిపోయింది.



## ఇండోనేసియా ఓపెన్‌లో పివి సింధు ఓటమి

**ఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్‌లో భారత్ స్టార్ షట్లర్ పీవీ సింధు నిరాశ పరిచింది. జకర్తాలో జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌ఓనే సింధు 15-21; 21-15, 14-21తో చైనీస్ తైపీకి చెందిన సు వెన్ చి చేతిలో పరాజయం పాలైంది. సు వెన్ చేతిలో సింధు ఓటమి చెందడం ఇదే తొలిసారి. కాగా మరో మ్యాచ్‌లో ఆకర్షి కశ్యప్ 18-21, 6-21తో థాయ్‌లాండ్‌కు చెందిన ఇంటనోన్ రచనోక్ చేతిలో పోటమి చెందింది. విమెన్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-అశ్వని పొన్నప్ప 21-15. 21-15తో కెనడాకు చెందిన జాకీ డెంట్-క్రిస్టల్ లాయ్‌పై విజయం సాధించగా, రుతుపర్ణ-శ్వేతపర్ణ 12-21, 9-21తో కొరియాకు చెందిన కిమ్ సో యెంగ్-కాంగ్ హి చేతిలో ఓడారు.

## టి 20లో ఒమన్‌పై ఆసిస్ విక్టరీ

### 39 పరుగుల తేడాతో బోణీ



**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా తన తొలి మ్యాచ్‌లో బోణీ కొట్టింది. గ్రూప్ బిలో పసికూన ఒమన్‌పై 39 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మార్కస్ స్టోయినిస్ ఆల్ రౌండ్ షోతో (67 నాటౌట్, 3/19) విజృంభించి ఆసిస్‌ను గెలిపించాడు. స్టోయినిస్ దెబ్బకు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పుడిప్పుడే ఓనమాలు దిద్దుకుంటున్న ఒమన్ విలవిల్లాడిపోయింది. బార్బడోస్ వేదికగా గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఒమన్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 5 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. తొలుత 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడగా, బ్యాటర్ మార్కస్ స్టోయినిస్ 36 బంతుల్లో 67 నాటౌట్‌గా 2 ఫోర్లు, 6 సిక్సర్లు చేసి హాఫ్ సెంచరీతో చెలరేగాడు. అతడితో పాటు, డేవిడ్ వార్నర్ 51 బంతుల్లో 56 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్ చేసి ఆదుకున్నారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో హెచ్ 12 పరుగులు, మిచెల్ మార్ష్ 14 పరుగులు, మ్యాక్స్‌వెల్ ఒక్క పరుగు కూడా చేయకుండా నిరాశపరిచారు. ఈ మ్యాచ్‌లో ఒమన్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో ఆసిస్ భారీ స్కోర్ చేయ లేకపోయింది. మెహ్రాన్ ఖాన్ 2, బిలాల్ ఖాన్, కలీముల్లా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం ఒక మోస్తరు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఒమన్, ఆస్ట్రేలియా బౌలర్లు మూకుమ్మడిగా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 125 పరుగులకే పరిమితమైంది. మొదట బ్యాట్‌తో చెలరేగిన స్టోయినిస్ బంతోనూ (3-0-19-3) రాణించాడు. ఆడమ్ జంపా (4-0-24-2), ఇల్లిస్ (4-0-28-2), స్టార్క్ (3-0-20-2) కూడా సత్తా చాటారు. ఒమన్ ఇన్నింగ్స్‌లో 36 పరుగులు చేసిన అయాన్ ఖాన్ టాప్ స్కోరర్‌గా నిలువగా, మరో ముగ్గురు రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఈ విక్టరీతో గ్రూప్ బిలో ఆస్ట్రేలియా 2 పాయింట్లు, నెట్ రన్ రేట్‌తో టాప్‌లో ఉంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జూన్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా లాభాల్లోనే ముగిసాయి. మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు రంగం సిద్ధమవుతుండడం ఇందుకు కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారిన తెదెపా, జెడీయూ ఎన్డీయేకు భేషరతుగా మద్దతు తెలపడంతో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు లాంఛనం కానుంది. ఈ నేపథ్యంలో పుంజుకున్న సూచీలు లాభాలతో కళకళలాడాయి. సెన్సెక్స్ ఉదయం 75,078.70 పాయింట్ల వద్ద ప్రారంభమై, రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,297.73 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరి చివరికి 692.27 పాయింట్లు పెరిగి 75,074.51 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 201.05 పాయింట్లు పెరిగి 22,821.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.49గా ఉంది. టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగి సాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్‌పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.70 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు ధర 2,379 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ షేర్లు రాణించాయి. బుధవారం 20శాతం లాభంతో అప్పర్ సర్క్యూట్‌కి చేరిన షేరు, గురువారం మరో 10శాతం మేర పెరిగి రూ.601.15 వద్ద ముగి సింది. అమరరాజాఎనర్జీ అండ్ మొబి లిటీ లిమిటెడ్ షేరు 5.39 శాతం 1,283 వద్ద ముగిసింది.


## ఆర్బీఐ రెపోరేట్లపైనే రేటింగ్ సంస్థల ఆసక్తి!



**ముంబై, జూన్ 6:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడి ప్రధానిమోడీ మూడోసారి పగ్గాలు చేపడుతున్న వేళ భారతీయ రిజర్వుబ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ సమీక్ష నిర్ణయాలు వెల్లడికానున్నాయి. ఆర్థికవృద్ధి మందగిస్తుందని, మోడీ పోటా పోటీ మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నారంటూ వార్తలు వెలువడటంతో ఇన్వెస్టర్లు, ట్రేడర్లు కొంత జంకి పెట్టు బడుల్లో అప్రమత్తం అయ్యారు. ఫలితాలు వెలువడి ప్రధాని మోడీ హాట్రిక్ సాధించగలిగారన్న వార్తల తో ఈక్విటీ,డెట్, కరెన్సీ మార్కెట్లు పుంజుకున్నాయి. విదేశీ స్టాక్ మార్కెట్లుసైతం భారత్ దోరణులను నిశితంగా గమనించాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం వెల్లడవుతున్న ఆర్బీఐ ఎంపిసి సమీక్షలో రెపోరేట్లను స్థిరంగానే కొనసాగించవచ్చున్న అంచనాలున్నాయి. మూడీస్ ఇన్వెస్టర్ సర్వీస్ ఆర్థికపునరేకీకరణ పరంగా పటి ష్టంగానే ఉన్నప్పటికీ రుణభారం తగ్గించాల్సిన అవసరం ఎంతో ఉందని అంచనాలున్నాయి. మూడురోజుల సమావేశం శుక్ర వారంతో ముగుస్తోంది. అందువల్ల ఆర్బీఐ రెపోరేట్ల నిర్ణయం పైనే రేటింగ్ ఏజెన్సీలు ఆసక్తితో ఉన్నాయి. ఆర్బీఐ 2025 ఆర్థికసంవత్సరంలో మూడోత్రైమాసికంలో రెపోరేట్లు సవరిం చవచ్చని ఎస్‌బిఐ రీసెర్చి అనాలిసిస్ వింగ్ చెపుతోంది. అయితే ఇది స్వల్పమొత్తంగా మాత్రమే ఉంటుందని, నగదు లభ్యత ఆధారంగా ఈ రేట్ల సవరణ ఉండవచ్చని తెలిపింది. ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలల్లో ఆర్బీఐ అంచనా వేసినట్లు విని యోగ ధరల ఆధారిత సూచి ద్రవ్యోల్బణం మేనెల వరకూ ఐదుశాతంగా ఉంటుందని, ఆ తర్వాత మూడుశాతంగా జులైనాటికి తగ్గుతుందని అంచనా వేసింది. అక్టోబరునాటికి ఐదుశాతానికిస్థిరపడతుందని రేటింగ్ ఏజెన్సీ లు అంచనా వేస్తున్నాయి. 4.5 శాతం నుంచి 5.4శాతం మధ్యలోనే కొనసాగవచ్చని ఎస్బీఐ రీసెర్చి వెల్లడించింది. ఇక్రా సంస్థ మాత్రం రెపోరేట్లను యధాతథంగానే కొనసాగిస్తుందని అంచనావేసింది. పూర్తికాలపు ఆర్థికవృద్ధిపరంగా చూస్తే ఎని మిది శాతంగా ఉందన్న ఇక్రా రెపోరేట్లను యధాతథంగానే కొనసాగిస్తుందని చెపుతోంది. యూనియన్ మ్యూచువల్‌ఫండ్ సంస్థ పాలసీ రేట్‌ను 6.5శాతంగా ఉంచుతుందని వెల్లడించింది. అలాగే అమెరికా ఫెడ్‌రిజర్వు కమిటీ నిర్ణయాలపై కూడా కొంత ఆధారపడు తుందని తెలుస్తోంది.ఎస్‌అండ్‌పి ఇండియా సావరిన్ రేటింగ్ చూస్తే సానుకూలంగానే ఉంది. నువామా వెల్త్‌మేనేజ్‌మెంట్ అయితే తటస్థవైఖరితోనే ఆర్బీఐ ఉంటుందని విశ్లేషించింది. ఆర్థికలోటు జిడిపిలో 5.63శాతం గా ఉంది. రానురాను కేంద్ర బడ్జెట్‌లో చూపించినట్లు 5.8 శాతానికిచేరవచ్చని తెలుస్తోంది. ఆర్థికలోటు కరెన్సీలో చూస్తే 16.53 లక్షలకోట్లుగాఉంది. మార్చి నెలాఖరునాటికి ఆర్థిక వృద్ధి 7.8శాతంగా ఉంది. ప్రభుత్వ అంచనాలను చూస్తే 2024 ఆర్థికసంవత్సంలో 8.2శాతంగా ఉంటుందని తెలు స్తోంది. ఇక ద్రవ్యోల్బణం 4.83శాతంగా ఉంది. గ్రామీణ, పట్టణాల్లో ద్రవ్యోల్బణం 5.43శాతం, 4.11 శాతంగా ఉన్నాయి. వీటిని పరిగణనలోనికి తీసుకునే ఆర్బీఐ ప్రస్తుతం రేట్లసవరణ జోలికి వెళ్లక పోవచ్చని అంచనా.

## ఆపిల్‌ను దాటేసిన ఎన్విడియా..

**వాషింగ్టన్, జూన్ 6:** ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా ఎన్విడియా అవతరించింది. దాని మార్కెట్ విలువ బుధవారం ట్రేడింగ్‌లో 5శాతం పెరిగింది. దీంతో ఒక్కో షేరు ధర 1,224 డాలర్లకు చేరింది. దీంతో కంపెనీ విలువ 3 లక్షల కోట్ల డాలర్లకు పెరిగింది. ఇప్పటి వరకు ప్రపంచంలో రెండో అత్యంత విలువైన కంపెనీగా నిలిచిన ఆపిల్, ఇప్పుడు తృతీయ స్థానంలోకి చేరింది. ఎన్విడియా కంపెనీ జూన్ 7వ తేదీన షేర్లను విభజించేందుకు సిద్ధమైంది. దీంతో మార్కెట్లో కంపెనీ షేర్ల విలువ గణనీయంగా పెరిగింది. 2007లో ఐఫోన్ విక్రయాలు మొదలైన నాటి నుంచి అమెరికా మార్కెట్లలో ఆపిలన ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. తాజాగా ఎన్విడియా దాని స్థానాన్ని ఆక్రమించింది. 2024లో కంపెనీ షేరు విలువ 147 శాతం పెరిగింది. అత్యాధునిక ప్రాసెసర్లకు డిమాండ్ గణనీయంగా వృద్ధి చెందడమే దీనికి కారణం. మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్, ఆల్ఫాబెట్ వేగంగా ఏఐను విస్తరిస్తుండడమే దీనికి కారణం. మే 22 నుంచి దీని స్టాక్ విలువ దాదాపు 30శాతం పెరిగింది. బుధవారం ట్రేడింగ్ ముగిసే సరికి ఎన్విడియా విలువ 3.004 లక్షల కోట్ల డాలర్లుగా ఉండగా, ఆపిల్‌విలువ 3.000 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. ప్రస్తుతం ప్రపంచంలోనే అతి విలువైన కంపెనీగా మైక్రోసాఫ్ట్ కొనసాగుతోంది. 1993లో ఎన్విడియాను ప్రారంభించారు. ఈ సంస్థ చిప్స్‌ను కంప్యూటర్లలో ఒక రకమైన గ్రాఫిక్స్‌ను ప్రాసెస్ చేసేందుకు వినియోగిస్తారు. వీటిని కంప్యూటర్ గేమ్స్ కోసం కూడా వినియోగిస్తారు. ఏఐ విప్లవానికి చాలా ముందుగానే ఈ కంపెనీ మెషిన్ లెర్నింగ్‌కు సహకరించేలా చిప్స్‌లో మార్పులు చేయడం మొదలు పెట్టింది. ఈ యేడాది ఏప్రిల్ త్రైమాసికంలో కంపెనీ 26 బిలియన్ డాలర్లు విక్రయాలు జరిపింది. గతేడాదితో పోలిస్తే ఇవి మూడు రెట్లు అయ్యాయి. గత మూడు నెలల్లోనే ఇవి 18శాతం పెరిగాయంటే వృద్ధి వేగాన్ని అర్థం చేసుకోవచ్చు.




## మెజెంటా లైఫ్‌కేర్ లిస్టింగ్ భేష్..

**ముంబై, జూన్ 6:** మెజెంటా లైఫ్‌కేర్ కంపెనీ ఐపిఒకి దేశీయ ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దీంతో కంపెనీ ఐపిఒ ప్రారంభమైన తొలి రోజునే 100శాతానికిపైగా సబ్‌స్క్రైబ్ చేయ బడింది. గ్రే మార్కెట్లో కంపెనీకి ఎక్స్‌పోజర్ కూడా ఉంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒ జూన్ 5న ప్రారంభించబడి జూన్ 7న ముగియనుంది. ఈ క్రమంలో ఐపిఒలో షేర్ల కోసం దర ఖాస్తు చేసిన ఇన్వెస్టర్లకు కేటాయింపు జూన్ 10న ఉంటుందని తెలుస్తోంది. అలాగే బిఎస్‌ఇ ఎస్‌ఎంఇలో కంపెనీ లిస్టింగ్ జూన్12, 2024న జరగనుంది. ఇన్వెస్టర్ల నుంచి భారీగా స్పందన పొందు తున్న ఐపిఒకి కంపెనీ ఒక్కో షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.35గా నిర్ణయించింది. ఈ క్రమంలోనే లాట్ పరి మాణాన్ని 4వేల షేర్లుగా నిర్ణయించింది. దీని కారణంగా రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1,40,000 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ప్రస్తుత ఐపిఒ ద్వారా మార్కెట్ల నుంచి రూ.7కోట్లను సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం 20 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయిస్తోంది. ఇక గ్రేమార్కెట్ ప్రీమియం విషయానికి వస్తే ఈ రోజు ఒక్కో షేరుకు రూ.28గా ఉంది. ఇదే ట్రెండ్ కొనసాగితే లిస్టింగ్ రోజున కంపెనీ పెట్టుబడి దారులకు 80శాతం రాబడిని ఇవ్వ గలదు.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.